ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

28-6-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 147 పేజీలు: 10+4 వెల: 6.50


సరిహద్దు ఉద్రిక్తతల కట్టడికి కొత్త ఫార్ములా

జగన్నాథ రథయాత్రలో భక్తులపైకి గజరాజులు 5లో



శుక్రవారం పూరీలో లక్షలాది భక్తుల మధ్య సాగుతున్న జగన్నాథ రథయాత్ర

## అంగరంగ వైభవంగా పూరీ జగన్నాథ రథయాత్ర

**దేశ, విదేశాలనుంచి తొలిరోజునే 12 లక్షల మంది పైగా భక్తుల రాక**

**10 వేల మంది భద్రతా సిబ్బందితో భారీ ఏర్పాట్లు**

**పూరి,జూన్ 27:** ఒడిశాలోని ప్రసిద్ధ పూరీ జగన్నాథ రథయాత్ర శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. మొదటి రెండురోజుల్లోనే 15లక్షలమంది వస్తారన్న అంచనాలున్నాయి. ఇసుకవేస్తే రాలనంతగా తొలిరోజు భక్తులు రథయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. కన్నుల పండుగగా జరిగే ఈ యాత్రను చూడడానికి దేశ, విదేశాలనుంచి లక్షలాది మంది భక్తులు మరింతగా తరలి వస్తున్నారు. ఈ రథయాత్రలో భక్తులు జగన్నాథుడు, ఆయన సోదరసోదరీమణులు బల భద్రుడు, సుభద్రలకు చెందిన రథాలను లాగుతారు. ఈ ముగ్గురు దేవతలు ముందుగా గుండిచా ఆలయానికి వెళ్లి అక్కడ కొంతకాలం గడుపుతారు. తరువాత అక్కడ నుంచి జగన్నాథ ఆల >>2

## పర్యాటక పరిశ్రమలో 2 లక్షల కోట్ల పెట్టుబడులు

**సాంకేతికతవల్ల ఎవరికీ ఉద్యోగాలు పోవు**

**కొత్త పర్యాటక పాలసీ పెట్టుబడులను పెంచుతుంది**

**పర్యాటకశాఖ సలహాదారుగా రామ్‌దేవ్ బాబా: ముఖ్యమంత్రి చంద్రబాబు**




శుక్రవారం విజయవాడలో బాబా రాందేవ్‌తో కలిసి పర్యటక క్యారవాన్లను ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** పరిపాలనా రంగంలో సాంకేతికతను ఉపయోగించడం వల్ల ఎవ్వరి ఉద్యోగాలు పోవన్నారు ఈ విషయంలో ఎవ్వరు భయపడవద్దు. టెక్నాలజీని వినియోగిస్తూ స్మార్ట్(సరళం)గా పని చేసుకోవాలని తానంటున్నారు.మనం మానవ వనరులు పెరగాలంటున్నామంటే, అభివృద్ధి రంగంలో ఆ వనరుల అవశ్యకత అధికంగా ఉందన్నారు.అందరూ హెల్తీ, వెల్తీ, హ్యాపీగా ఉండాలనేది తన లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గేమ్ ఛేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా ఇచ్చామని స్పష్టం చేశారు. శుక్రవారం విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్‌లో జరిగిన గ్లోబల్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స ఫర్మేషన్ (జీఎప్‌ఎస్టీ) టూరిజం కాన్‌క్లేవ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అన్ని ఇజంల కంటే టూరిజమే మిన్న అని దశాబ్దాల కిందటే తాను చెప్పిన మాట నిజమవుతోందని >>2

**రూ.500 కోట్లతో పతంజలి ప్రాజెక్టు** 2లో

## దిక్కుతోచని తోతాపురి రైతు

**రోజు రోజుకు ధర పతనం**

**కేజీ రూ.12 నిర్ణయిస్తే రూ.6.50 దక్కని వైనం**

**మామిడి సరఫరా చేసిన రైతుకు పైసా ఇవ్వని ఫ్యాక్టరీలు, ప్రభుత్వం**



**చిత్తూరు, జూన్ 27 ప్రభాతవార్త:** ఈ సీజన్‌లో తోతాపురి మామిడి ధర రోజు రోజుకు పతనం అవుతుండటంతో రైతు దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ సీజన్‌లో తోతాపురి మామిడి ఒక కేజీ రూ.12 గిట్టుబాటు ధరను ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ ప్రస్తుతం ఫ్యాక్టరీలు, ర్యాంపులు, మండీల్లో రైతుకు కేజీ తోతాపురి మామిడిపై రూ.6.50 కంటే మించి ఇవ్వడం లేదు. మామిడి సరఫరా చేసిన రైతుకు ఈ డబ్బులను సైతం ఫ్యాక్టరీలు ఇప్పటికిప్పుడు చెల్లించడం లేదు. రైతు మామిడి సాగు కోసం ఇప్పటికే లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టివుండటం, ప్రస్తుతం కోత సమయంలో కూలీలు, మామిడి రవాణాకు వినియోగించే ట్రాక్టర్లకు సైతం ప్రభుత్వం, పల్ప్ ఫ్యాక్టరీలు డబ్బులు ఇవ్వడం లేదు. రైతు సొంత ఖర్చులు పెట్టుకుని మామిడి కోతలు కోసి, ట్రాక్టర్ బాడుగ చెల్లించి పల్ప్ ఫ్యాక్టరీలు, మండీలు, ర్యాంపుల వద్దకు వెళ్ళి తన మామిడి కాయలను ఇచ్చి ఒట్టి చేతులతో తిరుగుముఖం పడుతున్నాడు. అష్టకష్టాలుపడి తోట నుండి మామిడిని ఫ్యాక్టరీలకు వద్దకు తీసుకువస్తున్న రైతుకు తన కాయలను ఫ్యాక్టరీలో అన్‌లోడ్ చేయడానికి కనీసం 48 గంటలకు పైగా సమయం పడుతుంది. ఈ రెండు రోజుల పాటు ఫ్యాక్టరీల వద్ద పడిగాపులు పడుతున్న రైతులకు భోజనానికి సైతం దిక్కులేని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ సీజన్‌లో తోతాపురి మామిడి పుష్కలంగా కాపు కాయడంతో మామిడి రైతుధరపై ఆశలు పెట్టుకొని ఆశల్లో విహరించాడు. అయితే పల్ప్ ఫ్యాక్టరీల వద్ద గత ఏడాది తయారు చేసిన పల్ప్ అలాగే నిల్వ వుండటం, అంతర్జాతీయ మార్కెట్ నుండి పల్ప్ ఫ్యాక్టరీలకు ఆశించిన ఆర్డర్లు రాకపోవడంతో తోతాపురి మామిడి రైతులో గుబులు ఏర్పడింది. ఒక దశలో తోతాపురి మామిడిని అడిగేవారు లేకపోవడంతో ప్రభుత్వం పల్ప్ ఫ్యాక్టరీల యాజమానులు, మామిడి రైతులతో చర్చించి కేజీ తోతాపురి మామిడికి రూ.12 చెల్లించేలా నిర్ణయం తీసుకుంది. ఇందులో ప్రభుత్వం రైతుకు సబ్సిడీ రూపంలో కేజీకి రూ.4చెల్లిస్తే పల్ప్ ఫ్యాక్టరీలు కేజీ తోతాపురి మామిడిపై రైతుకు రూ.8 చెల్లించాల్సివుంది. అయితే పల్ప్ ఫ్యాక్టరీ యాజమానులు సైతం కేజీపై రూ.8 చెల్లించడం సాధ్యం కాదని తేల్చిచెప్పింది. అయితే ప్రభుత్వం పట్టుబట్టడంతో కొన్ని రోజుల పాటు ఫ్యాక్టరీలు రైతుల నుండి తోతాపురి మామిడిని తీసుకోలేదు. మామిడి రైతులు ఎలాగైనా తన తోతాపురి మామిడిని అమ్ముకోవాలని భావించి ఫ్యాక్టరీలకు మామిడి సరఫరా ప్రారంభించారు. అయితే ఫ్యాక్టరీలు కేజీకి ఎంత చెల్లిస్తామనే విషయంను మామిడి రైతులకు ముందు చెల్లించలేదు. ఈ మేరకు ప్రారంభంలో కేజీ తోతాపురి మామిడికి రూ.7 వరకు చెల్లించిన ఫ్యాక్టరీలు, ఆపై కేజీపై రూ.6,ఆపై రూ.5 వరకు చెల్లించడం ప్రారంభించాయి. అయితే ఈ డబ్బులను ఫ్యాక్టరీ యాజమానులు అప్పటికప్పుడు రైతులకు ఇవ్వడానికి సాధ్యం కాదని తేల్చిచెప్పడంతో రైతులు సైతం ఎప్పుడో ఒకప్పుడు వస్తుందిలే! అని ఫ్యాక్టరీలకు మామిడి సరఫరాను ప్రారంభించాయి. అలాగే ర్యాంపులు, మండీల్లో తోతాపురి మామిడిని అడిగేవారు లేకపోయారు. మండీలు, ర్యాంపుల్లో తోతాపురి మామిడి ప్రస్తుతం కేజీ రూ.2.50 పలుకుతుంది. ఈ డబ్బులను సైతం మామిడి రైతులకు ర్యాంపుల యాజమానులు అప్పటికప్పుడు ఇవ్వడం లేదు. మరోవైపు ప్రభుత్వం మామిడి రైతులకు సబ్సిడీ రూపంలో కేజీపై రూ.4 చెల్లిస్తుందని చెప్పినప్పటికీ ఆ మొత్తం ఎప్పుడు రైతు బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందనే విషయంను స్పష్టం చేయలేదు. ఈ పరిస్థితిలో రైతులు అప్పులు చేసి మామిడి కోత చేపట్టి ట్రాక్టర్ అద్దె చెల్లించి ఉచితంగా ఫ్యాక్టరీలు, మండీల వరకు మామిడి తీసుకెళ్ళి >>2



## ఈ యేడాదిలోనే నిరుద్యోగ భృతి

**సంబంధితశాఖలతో చర్చలు జరిపిన మంత్రి లోకేష్**

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** ఈ ఏడాదిలోపే నిరుద్యోగ భృతిని అమలు చేసేందుకు ఏపీ ప్రభుత్వం సన్నద్ధమవుతోంది.ఆ దిశలో సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర మానవ వనరులశాఖా మంత్రి నారా లోకేష్ అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆయన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థికశాఖాధికారులతో పలు పర్యాయాలు సంప్రదించినట్లు సమాచారం అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన హామీలలో నిరుద్యోగ భృతి ఒకటి. ఈ పథకంలో భాగంగా రాష్ట్రంలోని అర్హులైన నిరుద్యోగులకు ప్రతీనెల రూ.3000 వారి అకౌంట్లో ప్రభుత్వం జమ చేయనుంది. ఈ పథకంపై ఇటీవలే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సైతం స్పందించినట్లు తెలు >>2

## టెక్నాలజీతో నేరాల కట్టడి

**శాంతి భద్రతలు ఉంటేనే పెట్టుబడులు, అభివృద్ధి**

**ఎఐ ఫర్ ఎపి పోలీస్ హ్యాకథాన్‌లో సిఎం చంద్రబాబు**

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 27:** టెక్నాలజీ సాయంతో ఆంధ్రప్రదేశ్ ని నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీసులకు పిలుపినిచ్చారు. టెక్నాలజీతో దర్యాప్తు ఎలా చేయాలో వివేకా హత్య కేసే ఉదాహరణ అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏఐ ఫర్ ఏపీ పోలీస్‌హ్యాకథాన్2025 కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. నేరాల కట్టడికి వేగవంతమైన దర్యాప్తునకు పోలీస్ విభాగం టెక్నాలజీని వినియోగించుకునే అంశంపై హ్యాకథాన్ నిర్విహించింది. ఏపీ పోలీస్ విభాగం, అమెరికాకు చెందిన 4సైట్ ఏఐ సంస్థలు ఈ హ్యాకథాన్ నిర్వహించాయి. ఈ హ్యాకథానులో 160కు పైగా టీములు పాల్గొన్నాయి. ఈ టీములతో సీఎం చంద్రబాబు నాయుడు కొద్ది సేపు ముచ్చటించారు. పోలీస్ విభాగంలో టెక్నాలజీని వినియోగించడం ద్వారా ఎలాంటి సేవలు అందించవచ్చు. పనితీరును ఏ విధంగా మెరుగు పరుచుకోవచ్చనే అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు.

**వివేకా హత్య కేసు... గూగుల్ టేకౌవుట్:** హ్యాకథాన్ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంది. శాంతి భద్రతలు కంట్రోల్లో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు కూడా శాంతి భద్రతలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చానని స్పష్టం చేశారు. దీనికి పోలీస్ శాఖ సమర్ధవంతంగా పని చేయాలి. గతంలో మాదిరి కాకుండా పోలీసుల పనితీరు మారాలి. సహజంగా పోలీసులు పాత పద్ధతులను అవలంభిస్తారు. కానీ ఏపీ పోలీసులు టెక్నాలజీ అవసరాన్ని గుర్తించి ఈ రకమైన హ్యాకథాన్ ఏర్పాటు చేయడం సంతోషం. పోలీసులు తమ దర్యాప్తులో టెక్నాలజీని విరివిగా వినియోగించాలి. వివేకా హత్య కేసులో నాపై ఆరోపణలు చేశారు. నారాసుర రక్తచరిత్ర అంటూ విమర్శించారు. కానీ సీబీఐ తన దర్యాప్తులో గూగుల్ టేకవుట్ వంటి సాంకేతిక విధానాలను వినియోగించడం ద్వారా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికీ వాళ్లు మారలేదు. మాజీ సీఎం అయ్యుండి తెనాలిలో రౌడీ షీటర్లకు సంఘీభావం తెలిపారు. ఇటీవల పల్నాడు జిల్లాలో పర్యటనలో ఏం జరిగిందో >>2

## జన్మతః పౌరసత్వ హక్కుపై ట్రంప్‌కు ఊరట

**దిగువ కోర్టులు ఇచ్చిన తీర్పును కట్టడి చేసిన 'సుప్రీం'**



**న్యూయార్క్,జూన్ 27:** జన్మతఃపౌరసత్వం హక్కును రద్దుచేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ జారీచేసిన ఉత్తర్వులను జిల్లాకోర్టులు రద్దుచేయడాన్ని అమెరికా సర్వోన్నత న్యాయస్థానం వ్యతిరేకించింది. జాతీయ స్థాయిలో జరిగిన ఈ కేసుల విచారణలోట్రంప్‌కు పెద్ద ఉపశమనం లభించినట్లయింది. జిల్లాకోర్టుల ఈ జన్మతహ పౌరసత్వ హక్కును రద్దు చేయడం అంటే రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను ఉల్లంఘించడమేనని ఆనాడు ఉత్తర్వులను కొట్టివేసాయి. అయితే వీటిపై అప్పీలు చేసిన ట్రంప్ యంత్రాంగం జిల్లాకోర్టు న్యాయమూర్తుల >>2


## దక్షిణ మధ్య రైల్వే జిఎంగా సందీప్ మాధూర్

**అదనపు బాధ్యత అప్పగిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు**

**గుంతకల్లు రైల్వే, జూన్ 27,ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా దక్షిణ కోస్తా రైల్వే జోన్ జిఎం సందీప్ మాధూర్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం జిఎం అరుణ్ కుమార్ జైన్ ఈ నెల 30న పదవీ విరమణ చేస్తున్నారు. దీంతో ఆయన స్థానంలో ప్రస్తుతం దక్షిణ >>2



సందీప్ మాథుర్



శుక్రవారం చంద్రబాబుకు హరిద్వార్ నుంచి తీసుకుని వచ్చిన గంగా జలం అందిస్తున్న బాబా రాందేవ్

# 2లక్షల కోట్ల పెట్టుబడులు

>> ముఖ్యమంత్రి అన్నారు. భవిష్యత్ అంతా పర్యాటక రంగానిదేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. పర్యాటక రంగం ద్వారానే పెద్ద ఎత్తున ఉద్యోగ అవ కాశాలు కల్పించేందుకు ఆస్కారం ఉందని స్పష్టం చేశారు. వెల్‌నెస్, హ్యాపీనెస్ ఫ్యూచర్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దుతామని ముఖ్య మంత్రి స్పష్టంచేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం పెట్టుబడులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ అనే నినాదంతో ముందుకెళ్తున్నాం. ఐటీ, ఉత్పత్తి పరిశ్ర మలు, వ్యవసాయం కంటే ఎక్కువ మందికి పర్యాటక రంగం ఉద్యోగాలు కల్పిస్తుంది. పర్యాటక రంగం 20 శాతం వృద్ధి నమోదు చేస్తుంది. ఏపీలో భక్తుల్ని, పర్యాటకుల్ని ఆకట్టుకునేలా కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం ఉంది. శ్రీశైలంతో పాటు మరో 10 ప్రముఖ దేవాలయాలు పర్యాటక సర్క్యూట్‌లో ఉన్నాయి. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, అద్భుతమైన బీచ్‌లు, పురాతత్వ ఆనవాళ్లు కలిగిన ప్రదేశాలు, వెయ్యి కిలోమీటర్ల బీచ్ లైన్, కోనసీమ, హార్సిలీ హిల్స్ ఇలా వేర్వేరు అంశాలు ఏపీకి ఆకర్షణలు. ప్రస్తుతం అఖండ గోదావరి ప్రాజెక్టు చేపడుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయని యువత భయపడుతున్నారని కానీ నైపుణ్యం పెంచుకుని స్మార్ట్ వర్క్ చేస్తే ఉద్యోగాలు ఎక్కడికీ పోవని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధి చెందేందుకు అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. భవిష్యత్తు అంతా పర్యాటకరంగానిదే అని తాను ఎప్పుడో చెప్పానన్నారు. దశాబ్దాల క్రితమే భారత్‌లో ఐటీ అభివృద్ధి గురించి బిల్‌గేట్స్‌తో చర్చించానని గుర్తు చేశారు. తర్వాత బిల్‌గేట్స్ హైదరాబాద్‌లో ఐటీ కేంద్రం ఏర్పాటు చేశారని చెప్పారు. పర్యాటకశాఖకు సలహాదారుగా బాబా రామ్‌దేవ్ ఇటీవల యోగా డేను ఘనంగా జరుపుకున్నామన్న చంద్రబాబు, ఒక్క పిలుపుతో 3 లక్షల మందికి పైగా వచ్చారన్నారు. యోగా డేను ఘనంగా నిర్వహించడాన్ని ప్రధాని కూడా ప్రశంసించినట్లు చెప్పుకొచ్చారు. ఆధ్యాత్మికవేత్తగా ఉన్నా బాబా రామ్‌దేవ్ సమాజానికి సేవ చేస్తున్నారని, పర్యాటకశాఖకు సలహాదారుగా ఉండాలని ఆయనను కోరుతు న్నానన్నారు. పర్యాటకరంగంలో అనేక ఉద్యోగాలు వస్తాయని, రాష్ట్రంలో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని బాబా రామ్‌దేవ్‌ను కోరారు. యోగా, మెడిటేషన్ గేమ్ ఛేంజర్ కానున్నాయన్న సీఎం, అన్ని రాష్ట్రాల కంటే ఏపీలోనే సేంద్రియసాగు ఎక్కువ చేస్తున్నామని గుర్తు చేశారు. మన రాష్ట్రంలో అనేకచోట్ల అందమైన అటవీ ప్రాంతం ఉందని, పాపికొండలు, కోనసీమ, హార్సిలీహిల్స్‌ను మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. మదనపల్లె దేశంలోనే గొప్ప వెల్‌నెస్ సెంటర్‌గా మారాలని కోరుకుం టున్నానని చెప్పారు. ప్రతి రంగంలో సంపద సృష్టించాలనేదే తన లక్ష్యమన్న సీఎం, పర్యాటకరంగానికి పారిశ్రామిక హోదా కల్పించిన ప్రభుత్వం తమదని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రా మికవేత్త రావాలని, విదేశాల్లో ఉన్న భారతీయుల్లో 35 శాతం తెలుగువాళ్లే అని పేర్కొన్నారు. విదేశాల్లో ఎక్కువ ఆదాయం పొందుతున్నదీ తెలుగువాళ్లేనన్నారు. బకింగ్‌హామ్ కాలువ ద్వారా కాకినాడ–చెన్నై మధ్య వాణిజ్యం జరిగేదని గుర్తు చేశారు. బాబా రామ్‌దేవ్ స్పష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తారని కొనియాడారు. దేశంలో 1991 తర్వాత పీవీ ఆర్థిక సంస్కరణలు తెచ్చారని, తర్వాత మనదేశంలో ఐటీ బాగా అభివృద్ధి చెందిందని అన్నారు. దేశీయంగా తయారైన ప్రతి ఉత్పత్తిలో అంతర్జాతీయస్థాయి నాణ్యత ఉండాలన్న చంద్రబాబు, సరైన సమయానికి సరైన వ్యక్తి మనకు ప్రధానిగా ఉన్నారని తెలిపారు. మన దేశంలో బిలియనీర్లు బాగా పెరుగుతున్నారని, పేదవాళ్లను పైకి తెచ్చేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పర్యాటకరంగం అభివృద్ధిపై ఏటా సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం టూరిజం బ్రోచర్ సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. అదే విధంగా వివిధ సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ టూరిజం కాంక్లేవ్‌లో సీఎం చంద్రబాబు, బాబా రామ్‌దేవ్, మంత్రి దుర్గేష్, ఎంపీ కేశినేని చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం అమలు చేస్తున్నాం

## టూరిజంశాఖ మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పర్యాటకాభివృద్ధి కోసం గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం అమలు చేస్తున్న టూరిజం శాఖా మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఏపీటీడీసీ సంయుక్తంగా నిర్వహిస్తున్న టూరిజం కాన్ క్లేవ్ టెక్ ఏఐ 2.0 కార్యక్రమంలో మంత్రి కందుల దురేష్ ప్రసంగించారుజ..రాష్ట్ర పర్యాటక విధానాలు, నిర్దేశిత లక్ష్యాలవివరణ..టూరిజం ప్రాజెక్టుల వేగవంతం వంటి అంశాలపై ఆయన మాట్లాడారు.టూరిజం ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటకులకు ప్రపంచస్థాయి అనుభవాల కల్పన, స్థానిక భాగస్వామ్యాలకు ప్రయోజనం చేకూర్చేందుకు ఇన్వెస్టర్ల సహకారం అవసరమని కాన్ క్లేవ్‌లో మంత్రి స్పష్టం చేశారు. తొలిరోజు పర్యాటక రంగ అభివృద్ధికి దోహదపడే అంశాలపై చర్చ జరిగింది.. 2047 నాటికి రాష్ట్రాన్ని ప్రపం చస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేసారు అంత ర్జాతీయ పర్యాటకుల గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దుతామిని మంత్రిపేర్కొన్నారు. ఏపీలో పర్యా టకరంగానికి సీఎం చంద్రబాబునాయుడు పారిశ్రామిక హోదా కల్పించడ జరిగిందన్నారు. అందువలనే ఈ రంగం అభివృద్ధికి ఊతం వచ్చింది.పర్యాటకులకు మరింత చేరువయ్యేందుకు, ప్రాంతాల సందర్శన ద్వారా ప్రజలతో కనెక్ట్ అవ్వడం అనుభూతి చెందడం జరుగుతుందన్నారు. జీవితకాల జ్ఞాపకాలను కల్పించాలన్నది మా ఉద్దేశమన్నారు. టూరిజంలో ఆకాశమే హద్దు.. అవకాశాలను వదలవద్దు అన్న సీఎం మాటలు ఇన్వెస్టర్లకు గుర్తుచేస్తున్నాను. గతంలో టూరిజం రంగం నిరాదరణకు గురైందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాబోయే కాలంలో ఏపీ పర్యాటకాభివృద్ధి చెందుతుందని, ఇప్పటికే స్వదేశీ దర్శన్ 2.0, ప్రసాద్, శాస్కి, సీబీడీడీ స్కీమ్ ల ద్వారా వందలాది కోట్ల నిధులు కేంద్రం మంజూరు చేసిందన్నారు. ఏపీలో వెల్ నెస్ సెంటర్లను వృద్ధి చేస్తే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తామని యూరోపియన్లు వెల్లడించారు. జూన్ 26న రూ.94.44 కోట్లతో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకి శంకుస్థాపన చేశామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఏపీ పర్యాటకం పెట్టుబడులకు అనుకూలం..ప్రభుత్వంతో కలిసి ఆలోచనలు పంచుకోండి..పెట్టుబడులతో వస్తే భరోసా కల్పించే బాధ్యత మాదని మంత్రి దుర్గేష్ అన్నారు.

# పౌరసత్వ హక్కుపై ట్రంప్‌కు ఊరట

>> అధికారాలను నియంత్రిస్తూ ఆదేశాలు జారీచేసింది. 6ః3 నిష్పత్తిలో వెలువడిన ఈ తీర్పులో జిల్లాకోర్టు న్యాయమూర్తులు కాంగ్రెస్ ఫెడరల్‌కోర్టులకు కేటాయించిన సమానత్వ అధికారాలను ఉల్లంఘించినట్లయిందని అభిప్రాయపడ్డారు. అయితే ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వు రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు వెనువెంటనే స్పందించలేదు. అయితే ట్రంప్ జారీచేస్తున్న వివాదాస్పద ఉత్తర్వులపై దేశవ్యాప్తంగా వెలువడుతున్న నిరసనలు వ్యక్తం అవుతున్నా దిగువ కోర్టులు తీర్పులు ఇస్తున్నా సర్వోన్నత న్యాయస్థానంలో ఈ ఒక్క ఉత్తర్వుతో సడలింపులు ఇవ్వడం ట్రంప్‌తోపాటు శ్వేతసౌధం అధికారాలకు మరింత పదును పెట్టినట్లయింది. కార్యనిర్వాహక వ్యవస్థపై ఫెడరల్‌కోర్టులు మితిమీరి వెళ్లకూడదని కాంగ్రెస్‌చట్టసభ కేటాయించిన సమానత్వ హక్కులకు లోబడి వారు విచారణలు, తీర్పులు ఉండాలని జస్టిస్ అమి కానీ బారెట్ అన్నారు. కార్యనిర్వాహక వ్యవస్థను ఉల్లంఘించినట్లు కోర్టు ముగింపునకు వచ్చినంతమాత్రాన ఆకోర్టు రాజ్యాంగాన్ని ఉల్లంఘించి వ్యవహరించిందనికూడా భావించలేమని బారెట్ అన్నారు. ఈ తీర్పుపై ముగ్గురు లిబరల్ న్యాయమూర్తులు మాత్రం తమ అసమ్మతిని తెలిపారు. ఏకన్యాయమూర్తులున్న జిల్లాకోర్టుల్లోని జడ్జిలు ఇచ్చే తీర్పులు ఇకపై ప్రతినిధులచట్టసభ కల్పించిన అధికారాలకు, రాజ్యాంగపరిమితులకు లోబడి ఉండాలని న్యాయమూర్తులు పేర్కొన్నారు. మేరిలాండ్, మసాచుసెట్స్, వాషింగ్టన్‌స్టేట్ కోర్టులుట్రంప్ జారీచేసిన జన్మతహపౌరసత్వ హక్కు చట్టాన్ని రద్దుచేస్తూ జారీచేసిన కార్యనిర్వాహక ఉత్తర్వులు చెల్లనేరవని ప్రకటించాయి. దీనితో అహం దెబ్బతిన్న ట్రంప్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దేశవ్యాప్తంగా జారీచేస్తున్న ఇంజక్షన్ ఉత్తర్వులనురద్దుచేయాలని తన పిటిషన్‌లోకోరారు. ఓటర్ల అభిమతానికి వ్యతిరేకంగా ట్రంప్ ఆయన పార్టీ రిపబ్లికన్లు వెళుతున్నారన్న నిరసనలు కూడా వ్యక్తం అవుతున్న తరుణంలోసుప్రీం తీర్పు ట్రంప్‌కు భారీ ఊరటకల్పించింది.

# దక్షిణ మధ్య రైల్వే జిఎంగా సందీప్ మాథూర్

>> కోస్తా రైల్వే జోన్ జిఎంగా పనిచేస్తున్న సందీప్ మాథూర్‌ను నియమిస్తూ రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. దక్షిణ మధ్య రైల్వే రెగ్యులర్ జిఎంను నియమించే వరకు సందీప్ మాథూర్ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని ఆయన ఆదేశాల్లో పేర్కొన్నారు.

# రూ.500 కోట్లతో పతంజలి ప్రాజెక్టు

## ఎపి పర్యాటక ప్రాంతాల గురించి ఉత్తరాది వారికి తెలియజేస్తా: బాబా రాందేవ్

**విజయవాడ, జూన్27, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రూ.500 కోట్లతో పతంజలి ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామని యోగా గురువు రామ్ దేవ్ బాబా తెలిపారు.విజయవాడలో జరిగిన జీఎఫ్ఎస్‌టీ టూరిజం కాంక్లేవ్‌లో బాబా మాట్లాడుతూ, ఏపీ పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఉత్తర భారత్ వాసులకు ఏపీలో ఉన్న పర్యాటక ప్రాంతాలు చాలా తెలియవని, వాటి గురించి పరిచయం చేయాలని తాను భావిస్తున్నట్లు వెల్లడించారు. యోగా ఆయుర్వేద, నేచురోపతి లాంటి అంశాలను పర్యాటక ప్రాంతాల్లో అవసరమని గుర్తు చేశారు. హార్సిలీ హిల్స్, అరకు, విశాఖ, రాజమహేంద్రమరం, పిచ్చుక లంక, సూర్యలంక లాంటి మంచి ప్రాంతాలు ఉన్నాయని వివరించారు. పారిస్, స్విట్జర్లాండ్, టర్కీ ఇలాంటి దేశాలకు పర్యాటకం కోసం వెళ్తున్నాం కానీ మనదేశంలో మరిన్ని అందాలున్నాయని తెలిపారు. ఏపీలో ఉన్న పర్యాటక విధానం ఎంతో ఆకర్షణీయమన్నారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని రాంబేవ్ ప్రశంసించారు. సీఎం చంద్రబాబు దార్శనికత తెలుగురాష్ట్రాల అభివృద్ధికి ఓ గొప్ప వరమని రామ్ దేవ్ బాబా కొనియడారు. సృజన, ప్రొడక్టివిటీ, ప్రొఫెషనలిజం, సమర్ధత, నిబద్ధత వంటి అంశాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు అని తెలిపారు. ఈ వయస్సులోనూ ఎంతో చలాకీగా నిర్ణయాలు తీసుకుంటూ, పాలన చేస్తున్నారని పొగడ్తలతో ముంచెత్తారు. ఏపీలో వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటు చేయాలని పతంజలి సంస్థ భావిస్తోంది. హార్సిలీహిల్స్‌ను ప్రపంచ ఐకానిక్ వెల్‌నెస్ సెంటర్‌గా మారుస్తాం. బాబా రాందేవ్ ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ లో అంతకంటే సుందరమైన ప్రాంతాలు ఉన్నాయని చెప్పారు. వీటిని అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్న రామ్ దేవ్ బాబా, నదీ తీరం, సముద్ర తీరాలు, సుందరమైన ప్రకృతి వనరులు ఏపీ సొంతమన్నారు. దిండి లాంటి ప్రాంతాల్లో వెడ్డింగ్ క్రూయిజ్ లేదా బోట్ లాంటి ప్రాజెక్టు చేపట్టవచ్చునని అభిప్రాయపడ్డారు. వెడ్డింగ్ డెస్టినేషన్‌గా ఈ ప్రాంతాన్ని మార్చాలని ఆసక్తి చూపిస్తున్నట్లు తెలిపారు. భారతీయ సంప్రదాయం పరంగా వివాహాలు జరిపించేలా డెస్టినేషన్ వెడ్డింగ్ ప్రాజెక్టు ఉంటుందని వివరించారు. అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలంలో పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వెల్‌నెస్ కేంద్రాన్ని నిర్మిం చనున్నట్లు ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబా తెలిపారు.

## విజయవాడ నుంచి అమరావతి వరకు

# రోప్‌వే సదుపాయం కల్పించండి

## పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధికి సహకరించాలి

### కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ వినతి

**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరించాలని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండిస్ట్రీస్ ఫెడరేషన్ కోరింది. శుక్రవారం మంత్రిని కలిసిన ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి భాస్కరరావు, బి రాజశేఖర్ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి ఉన్న అవకాశాలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను మంత్రికి అందించారు. సుదీర్ఘ తీరప్రాంతం, సాంస్క ృతిక వారసత్వం, ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రాలు ఎపిని దేశంలో ఒక ముఖ్యమైన కేంద్రంగా తీర్చిదిద్దుతాయని తెలిపారు. ఇంద్రకీలాద్రి బెర్మ్పార్క్ భవానీఐలాండ్“ను అమరావతిరాజధానిప్రాంతంతో అనుసంధానిస్తూ ఆధ్యాత్మిక, వెల్నెస్, సాహస, పాకశాస్త్ర, రోప్వే, బోటింగ్మరియు వాటర్ఫ్రంట్ అంశాలతో ఒక రివర్ఫ్రంట్మెగా టూరిజంహబ్‌గా అభివృద్ధిచేయాలని సూచించింది. సూర్యలంక, ఓడరేవు మధ్య కోస్టల్ బీచ్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. 10 కిలోమీటర్ల తీర ప్రాంతంలో ఇప్పటికే 50 వరకూ రిసార్టులు ఉన్నాయని, బీచ్‌రోడ్డు వేస్తే మరోగోవాలా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. విశాఖపట్నాన్ని గేట్‌వే ఆఫ్ ఎపిగా తీర్చిదిద్దాలని, ఎయిర్‌పోర్టుకు ఓపెన్ స్కైపాలసీ రూపొందిస్తే పర్యాటకుల రాక పెరుగుతుందని వివరించారు. గోవా కోవలం బీచ్‌తోపాటు విశాఖపట్నం బీచ్‌కు బీచ్ డెస్టినేషన్ హోదా కల్పించాలని కోరారు. బీచ్ ఫ్రంట్ టైరిజం డెస్టినేషన్‌గా మచిలీపట్నం బీచ్‌ను తీర్చిదిద్దాలన్నారు. విజయవాడలో ఇంద్ర కీలాద్రి బెరంపార్కు, అమరావతి ప్రాం తంతో అనుసంధానిస్తూ రివర్‌ఫ్రంట్ మెగా టూరిజం హబ్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. భీమిలి, భోగాపురం, కోనమసీ అగ్రిటూరం ఏర్పాటు చేయాలని కోరారు.

# టెక్నాలజీతో నేరాల కట్టడి

>> అందరూ చూశారు. తప్పులు చేసి బుకాయిస్తున్నారు. ఇలాంటి బుకాయింపులను తిప్పికొట్టాలంటే టెక్నాలజీని ఉపయోగించక తప్పదు.” అని సీఎం స్పష్టం చేశారు.

**ప్రభుత్వం, పోలీసులే కాదు..యువత కూడా టెక్నాలజీ బాట పట్టాలి:**ప్రభుత్వంలో టెక్నాలజీని వినియోగిస్తున్నామని.. పోలీస్ విభాగం కూడా సాంకేతిక అందిపుచ్చుకుంటోందని.. దానికి ఈ హ్యాక్ థాన్ నిర్వహణే నిదర్శనమన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తు న్నామన్నారు. టెక్నాలజీ ద్వారా సేవలు అందించడమే కాదు. పాలనలో జవాబుదారీతనం పెరుగు తుందని, డ్రోన్లను, సీసీ టీవీ కెమెరాలు అన్ని చోట్లా పెడుతున్నామని తెలిపారు. రౌడీలు గొడవ చేస్తే.. ఆధారాలతో వారి చొక్కా పట్టుకునే పరిస్థితి తెస్తాం. ఇష్టానుసారంగా గంజాయి అమ్ముతాం, సేవిస్తాం, పండిస్తాం అంటే కుదరదు.. తాటతీస్తాం. ఆడబిడ్డలను గొడవ చేస్తాం.. అత్యాచారాలను చేస్తాం అంటే కుదరదు అని అన్నారు. ఏఐ లేనప్పుడు కంట్రోల్ చేశాం. ఇప్పుడు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిం ది, ఆధారాలు చాలా సులువుగా లభిస్తాయి. తప్పు చేస్తే ప్రభుత్వం ఏం చేయాలో అది చేసి చూపిస్తాం. యువత టెక్నాలజీతో లబ్ది పొందాలి. గతంలో ఐటీని ప్రమోట్ చేశాం. ఇప్పుడు క్వాంటం వ్యాలీ ద్వారా తెలుగు సత్తాను చాటబోతున్నాం. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఇక్కడ క్వాంటం వ్యాలీ. వర్క్ లోకల్లీ థింక్ గ్లోబల్లీ యాక్ట్ గ్లోబల్లీ అనే విధంగా ప్రస్తుతం ప్రపంచం రూపాంతరం చెందుతోంది.” అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

# పిఎస్సార్‌కు ముందస్తు బెయిలు నిరాకరణ

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్త ప్రతినిధి:**శాసనసభ ఉప సభాపతి రఘురామకృష్ణరాజుపై హత్యా యత్నం జరిగినట్లు నమోదైన కేసులో వైకాపా ప్రభుత్వంలో నిఘా విభాగాధిపతిగా పనిచేసిన పీఎ స్సార్ ఆంజనేయులుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరిస్తూ గుంటూరు రెండో అద నపు జిల్లా కోర్టు న్యాయమూర్తి వై.నాగరాజు తీర్పు చెప్పారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. రెండో నిందితుడిగా ఉన్న పీఎస్సార్ ఆంజనేయులు తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును ఆశ్రయించారు. కేసులో ఆయన పాత్ర కీలకంగా ఉందని, దర్యాప్తు ప్రాథమిక దశలో ఉన్నందున ముందసు బెయిల్ మంజూరు చేయలేమని న్యాయమూర్తి నాగరాజు తీర్పు చెప్పారు.

# జగన్ క్వాష్ పిటీషన్ విచారణ మంగళవారానికి వాయిదా

## ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు ఆదేశం

### జగన్ రెడ్డి వాహనాన్ని తనిఖీ చేసిన రవాణా శాఖ అధికారులు

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** రెంటపాళ్ళ తర పర్యటన సందర్భంగా ఒక వాహనం కింద పడి సింగయ్య మృతి ఘటనలో తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ జగన్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు శుక్రవారం విచారణ జరిపింది.తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది.అంత వరకు జగన్‌పై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. జగన్ సత్తెనపల్లి పర్యటనలో సింగయ్య అనే వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్త కారు కిందపడి దుర్మరణం చెందారు.ఈ మృతిపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించారు.ఇక జగన్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసులు ఉంచారు.,ఏపీ 40 డిహెచ్ 2349 వాహనం ఫిట్‌నెస్ తనిఖీ చేసిన రవాణా శాఖ అధికారులు+ఎంవీఐ గంగాధర ప్రసాద్ అధ్వర్యంలో వాహన తనిఖీలు చేసారు.జగన్ క్వాష్ పిటీషన్ విచారణ వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది.

# జగన్నాథ రథయాత్ర

>> యానికి తిరిగి వస్తారు. అంటే 27న మొదలైన ఈ రథయాత్ర జులై 8న ముగ్గురు దేవతలు తమ ప్రధాన మందిరానికి తిరిగి రావడంతో ముగుస్తుంది. 12వ శతాబ్దం నుంచి నేటి వరకు ఏటా ఇలానే పూరీ జగన్నాథుని రథయాత్ర అంగరంగ వైభవంగా అప్రతిహతంగా జరుగుతూనే ఉంది. పూరీ జగన్నాథుని రథయాత్రకు దేశ, విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. అందుకే అధికారులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసేందుకు 10,000 మంది భద్రతా సిబ్బందిని నియమించారు. వీరిలో ఒడిశా పోలీసులు సహా సెంట్రల్ ఆర్మ్‌డ్‌ఫోర్స్ (సీఏపీఎఫ్)కు చెందిన 8 కంపెనీలు ఉన్నాయి. నిఘా కోసం పోలీసులు పూరీ పట్టణంలో 250కి పైగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఎనేబుల్డ్ కెమెరాలు అమర్చారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు మారణహోమం సృష్టించిన దృష్ట్యా, పూరీలో అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఒడిశా డీజీపీ వైబీ ఖురానియా తెలిపారు. పూరీలో మొదటిసారి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం. ఉత్తరా చెక్‌పూరి పట్టణాల మధ్య, పూరికోణార్క్ మార్గాల్లో దాదాపు 250కి పైగా ఏఐఎనేబుల్డ్ సీసీటీవీ కెమెరాలను అమర్చాం. వీటి ద్వారా ట్రాఫిక్ కదలికను నిత్యం పర్యవేక్షిస్తాం. అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం. రథయాత్ర భద్రత కోసం ప్రత్యేకంగా భవనాలపై ఎన్ఎస్‌జీ స్నిపర్ కమాండోలను మోహరించాం. యాంటీడ్రోన్ టెక్నాలజీని వాడుతున్నాం. పోలీసులు నిరంతర పర్యవేక్షణ కోసం డ్రోన్‌లను కూడా మోహరిస్తున్నారు. యాంటీ సాబోటేజ్ బృందాలు, బాంబ్‌స్క్వాడ్‌లు, డాగ్ స్క్వాడ్‌లను కూడా రంగంలోకి దింపామని ఒడిశా డీజీపీ వైబీ ఖురానియా తెలిపారు. రథయాత్ర దృష్ట్యా ఒడిశాలోని సముద్రతీరంలోనూ భద్రత పెంచారు.



శుక్రవారం నైనిటాల్‌లోని షేర్‌వుడ్ కాలేజీ 156వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# ఈ యేడాదిలోనే నిరుద్యోగ భృతి

>> స్తోంది. ఈ నిరుద్యోగ భృతి పథకాన్ని ఈ ఏడాదిలోనే ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పథకం అమలుకు సంబంధించి అనుసంధానమైన శాఖలతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఏ హామీని వదిలిపెట్టేది లేదు అని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చి తీరుతామని మంత్రి నారా లోకేశ్ ప్రకటించిన సంగతి తెలిసిదే. దీంతో ఈ ఏడాదిలోనే అంటే మరికొన్ని నెలల వ్యవధిలోనే నిరుద్యోగ భృతి పథకం అమలుకు నోచుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నిరుద్యోగ భృతి పథకానికి అర్హులు ఖచ్చితంగా ఏపీ నివాసి అయి ఉండాలి.

18 నుంచి గరిష్టంగా 35 ఏళ్ల వయసు మధ్యలో ఉండాలి. అభ్యర్థి తప్పనిసరిగా పదో తరగతి /ఇంటర్మీడియట్ /డిప్లమా/ ఐటిఐ లేదా డిగ్రీ పాసై ఉండాలి. దరఖాస్తు చేసుకునే అభ్యర్థి ప్రభుత్వ లేదా ప్రైవేటు ఉద్యోగం చేయకూడదు ఏపీకి సంబంధించిన ప్రభుత్వ పథకాలు నుండి రాయితీ పొందుతూ ఉండకూడదు. దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు: దరఖాస్తు దారుడి ఆధార్ కార్డ్, పదో తరగతి మార్క్స్ లిస్ట్ ఆధారంగా డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, విద్యార్హతల సర్టిఫికెట్లు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫీసులో నిరుద్యోగి రిజిస్ట్రేషన్ ఐడి, రెసిడెన్సీ సర్టిఫికెట్ లేదా రేషన్ కార్డు. **దరఖాస్తు చేసుకునే విధానం:**ఈ పథకానికి సంబంధించి దరఖాస్తు ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదు. ఈ ఏడాదిలోనే ప్రారంభం కానుంది. ప్రారంభం అయినప్పుడు ఏపీఎస్ఎస్ డీజీ/ మీసేవ అధికారిక వెబ్ సైట్‌ను సందర్శించి పథకానికి సంబంధించిన డిటైల్స్ పూర్తి చేసుకోవాలి.

# దిక్కుతోచని తోతాపురి రైతు

>> అన్‌లోడ్ చేసి వస్తున్నారు. ఇప్పటికే మామిడిపంట సాగు కోసం లక్షలాది రూపా యలు పెట్టుబడి పెట్టిన మామిడి రైతుకు ప్రస్తుతం పంట కోత దశకు వచ్చినప్పటికీ మళ్లీ అప్పులు చేసి పంటను కోసి ఉచితంగా తీసుకెళ్ళి ఫ్యాక్టరీలు, ర్యాంపుల వద్ద ఇచ్చి వస్తుండటంతో మామిడి రైతు పరిస్థితి మరింత దిగజారింది. ఒక టన్ను మామిడి సరఫరా చేసిన రైతుకు కోత, రవాణా ఖర్చులు పోను కేవలం రూ.500 మాత్రమే మిగిలే పరిస్థితి నెలకొంది. ఈ రూ.500 సైతం ఇప్పటికిప్పుడు ఇచ్చే పరిస్థి తుల్లో పల్ప్ ఫ్యాక్టరీలు, ర్యాంపుల యాజమా నులు లేకపోవడంతో కోత, ట్రాక్టర్ల అద్దెలు రైతు చెల్లించే సమయానికి ఆ మొత్తంకు వడ్డీ చెల్లిస్తే రైతుకు ఒక టన్నుపై మిగిలిన రూ.500 సైతం ఖర్చు అయ్యే పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థి తుల్లో మామిడి రైతు ఎదుర్కొంటున్న కష్టాలు వర్ణనాతీతంగా మారాయి.

# అమరావతిలో రూ.145 కోట్లతో ఫోర్ స్టార్ లగ్జరీ హోటల్

**విజయవాడ జూన్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో రూ.145 కోట్ల పెట్టు బడితో ఫోర్‌స్టార్ లగ్జరీ హోటల్ ఏర్పాటుకు మంగళూరు కేంద్రంగా ఉన్న గ్రీన్‌పార్క్ హోటల్, రిసార్ట్స్, ముందుకొచ్చింది. దీనికి పర్యాటక విధానం–2024–29 కింద ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు మంజూరుచేసింది. ఈ మేరకు రాష్ట్ర పర్యాటకశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 19న నిర్వహించిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో ఈ సంస్థ ప్రతిపా దనలను ఆమోదించి, పర్యాటక విధానంలో ఎస్‌జీఎస్టీ స్టాంపుడ్యూటీ స్థిర మూలధన పెట్టుబడి విద్యుత్తు ఛార్జీలు విద్యుత్తు సుంకం, ఆస్తి పన్ను,నీటి, యూజీడీ ఛార్జీల్లో రాయితీలు అందించాలని నిర్ణయిం చారు. తాజాగా తదుపరి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పర్యాటక సంస్థ సీఈవోను ప్రభుత్వం ఆదేశించింది. ఈ హోటల్ ఏర్పాటు ద్వారా 250మందికి ఉపాధి లభించనుంది.

# సాహస పర్యాటకంలో ముందడుగు

## మార్గదర్శకాలు జారీ

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యాటక రంగంలో మరో కీలక ముందడుగు పడింది. సాహస పర్యాటకం(అడ్వెంచర్ టూరిజం) కార్యకలాపాలకు సంబంధించి రాష్ట్ర పర్యాటక శాఖ గురువారం మార్గదర్శకాలు జారీ చేసింది. సాహస పర్యాటకం అభివృద్ధికి పలు నిర్ణయాలు తీసుకుంది. ఇందుకు సంబంధించిన ఆపరేటర్ల వివరాల నమోదు,లైసెన్స్,పర్మిట్ జారీ, సురక్షిత ప్రమాణాలు,భద్రత తనిఖీ విధానం,పర్యావరణ పరిరక్షణ,స్థానిక యువతకు ఉపాధి ప్రధానాంశాలుగా మార్గదర్శకాలు ఇచ్చింది.

సాహస పర్యాటకాన్ని మూడు విభాగాలుగా విభజించింది. భూమి ఆధారిత ట్రెక్కింగ్, జంపింగ్, నీటి ఆధారిత నెట్ స్కీయింగ్, స్కూబా డ్రైవింగ్,గగన ఆధారిత పారా గైడింగ్,హాట్ ఎయిర్ బెలూనింగ్,స్కై డైవింగ్‌గా విభజించారు. ప్రతి దానికీ ప్రమాద అంచనా,ప్రాథమిక చికిత్సపై శిక్షణ కల్గిన గైడ్లు తప్పనిసరని ప్రభుత్వం పేర్కొంది. 18 ఏళ్ళ లోపు పిల్లలకు ప్రమాద అవకాశం ఉన్న కార్యక లాపాల్లో పాల్గొనడంపై నిషేధం విధించింది.

# ముస్లిం సోదరులకు సిఎం మొహర్రం శుభాకాంక్షలు

**విజయవాడ,జూలై 27,ప్రభాతవార్తప్రతినిధి:** మొహర్రం సందర్భంగా ముస్లిం సోదరులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సందేశం ఇచ్చారు. చారిత్రాత్మక పోరాటానికి గుర్తు మొహర్రం అని.. మహమ్మద్ ప్రవక్త మనుమడు బలైన రోజు అని అన్నారు. ఈరోజుతో ఇస్లామ్ సంవత్సరం ప్రారంభమవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మానవ హక్కుల కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటానికి గుర్తు మొహర్రం. మహమ్మద్ ప్రవక్త మనుమడైన ఇమామ్ హుస్సేన్‌ను శత్రువులు బలిగొన్న రోజు ఇదే. మొహర్రం మాసం ఆరంభం రోజున ఇస్లామ్ నూతన సంవత్సరం ప్రారంభమవు తుంది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సాంప్రదాయాలకు అనుగుణంగా మొహర్రం జరుపుకోవాలని కోరుకుంటున్నాను అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## మంత్రి లోకేష్ శుభాకాంక్షలు

ముస్లిం సోదరులకు మొహారం పండుగ సంద ర్భంగా మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.ఇస్లామిక్ క్యాలెండర్‌లోని మొదటి నెలైన మొహర్రం, ముస్లింలకు పవిత్రమైనది. ప్రవక్త మహమ్మద్ మనవడు ఇమామ్ హుస్సేన్ బలిదానాన్ని గౌరవించే సంతాప కాలంలో త్యాగం, భక్తి, విశ్వాసం ప్రకటించడమే మొహర్రం అంటూ మంత్రి లోకేష్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా

# సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు

**విజయవాడ జూన్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీఆర్డీఏ కమిషనర్ కూనపరెడ్డి కన్నబాబు నియమితుల య్యారు.గవర్నర్‌కు ప్రస్తుత కార్యదర్శి హర జవహర్ లాల్ ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు.ఈ క్రమంలో సిఆర్డీఏ కమి షనర్‌గా పనిచేస్తున్న కన్నబాబు గవర్నర్ కార్యదర్శిగా నియమించారు.

## వారం - వర్జ్యం

తేది : 28-06-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
తదియ ఉ.9.58
పుష్యమి ఉ.6.36
వర్జ్యం రా.7.23-8.59
దు.తె.5.38-ఉ.7.18
శుభసమయం :ఉ.10.45-11.15, సా.7.15-8.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

- **మేషం :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. సంఘంలో కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి.
- **వృషభం :**మిత్రులనుండి విలువైన సమాచారం అందుకొంటారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.
- **మిథునం:** ఆర్థిక వ్యవహారాలలో ఆచితూచి ముందుకు సాగండి. రుణాలు కొంతవరకు తీరుతాయి.
- **కర్కాటకం :**భూముల క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ప్రముఖుల కలయిక.
- **సింహం:** వృత్తి వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో ముందుకుసాగుతారు.
- **కన్య :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. వివాదాలకు దూరంగా వుండండి.
- **తుల :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరటచెందుతారు. ముఖ్యమైన పనుల సకాలంలో పూర్తిచేస్తారు.
- **వృశ్చికం:** జీవితభాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకొంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.
- **ధనుస్సు:** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపందాలుస్తాయి. వృత్తి–వ్యాపారాలలో లాభాలుపొందుతారు.
- **మకరం:** రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారికి విదేశీపర్యటనలు వుంటాయి. ధనలాభం.
- **కుంభం:** ఎదురుచూస్తున్న విధంగా ఒక మంచి అవకాశం లభిస్తుంది. దాని సద్వినియోగం చేసుకోండి.
- **మీనం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆశ్చర్యంకలిగిస్తుంది. ముఖ్య కార్యక్రమాలు సకాలంలో పూర్తి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రతి జిల్లాలో క్రికెట్ స్టేడియంలు



మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో శాప్ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

## యువజన క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ, జూన్ 27:** రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి నిర్మాణాత్మకచర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా జరిగింది. కార్యక్రమానికిగారు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతనంగా నియమితులైన డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతిభా వంతమైన ఆటగాళ్ళను, క్రీడాకారులు గుర్తించి ప్రోత్సహిస్తామన్నారు. ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ, "రాష్ట్రంలో క్రీడా అభివృద్ధి, యువత లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం జరిగిందన్నారు. శారీరకంగా దృఢమైన సమాజ నిర్మాణం మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని" అని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో క్రికెట్ స్టేడియంలు నిర్మించేందుకు కృషి జరుగుతోందని, విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే క్రీడా మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యమని మంత్రి రాంప్రసాద్ తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి విజన్‌లో భాగంగా 2014-2019 మధ్య ఖరారు చేసిన ప్రణాళికల ద్వారా ఆంధ్రప్రదేశ్ క్రీడారంగానికి పునాదులు పడ్డాయన్నారు. అదే మార్గంలో నేటి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రానికి అవసరమైన గేమ్ ప్రాజెక్టులకు కేంద్రాన్ని అభ్యర్థించిన విషయాన్ని గుర్తు చేస్తూ,

శాప్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కలసి గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు మాట్లాడుతూ, "క్రీడల్లో రాజకీయాలకు స్థానం లేదు. అభివృద్ధే లక్ష్యం.

# పోస్టల్ ఎంప్లాయిస్ కళాకారుల సంఘం అధ్యక్షుడు సూర్యారావుకు ప్రతిష్టాత్మక ఎన్టీఆర్అవార్డు

**విజయవాడ జూన్ 27 ప్రభాతవార్త ప్రతినిధు** పోస్టల్ పెన్షనర్స్ పోస్టల్ ఎంప్లాయిస్ కళాకారుల, సంఘం అధ్యక్షులు తురగా సూర్యారావుకు ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. డాక్టర్ ఎన్టీఆర్ విద్యాభూషణ్ విశిష్ట ప్రతిభారత్న లభించింది.:ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ స్థాపక అధ్యక్షులు డాక్టర్ ఈఎస్ నారాయణమాస్టారు ప్రధాన కార్యదర్శి ఈ సూర్య తేజ శుభ్రం మాస్టర్‌ల ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ స్వరోవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియం లో సేవా స్వర్ణం నుండి డాక్టర్ ఎన్టీఆర్ కళారత్నం డాక్టర్ ఎన్టీఆర్ విద్యాభూషణ్ విశిష్ట ప్రతిభారత్న పురస్కారాల మహోత్సవం జరిగినది. సభాధ్యక్షులుగా మందటి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా దైవజశర్మ పాల్గొన్న సభలో కాకినాడకు చెందిన రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ నటుడు సామాజిక వేత్తగా తురగా సూర్యారావు కి టర్బన్ పెట్టి దుశ్శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసారు. సూర్యారావుకు సత్కారం చేసి మెమెంటో అందచేసి విశిష్ట ప్రతిభారత్న అవార్డు 2025 అందజేసినారు కృతజ్ఞాతపరంగా ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ స్థాపకఅధ్యక్షులు సూర్యారావు కృతజ్ఞతలు తెలిపారు అనేకమంది కళాకారులు వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి అవార్డులు ఇవ్వడం సాహసోతమైన నిర్ణయమన్నారు. ఒక ఎన్టీఆర్ అవార్డుపొందిన తురగా సూర్యారావును పోస్టల్ పెన్షనర్స్ పోస్టల్ ఎంప్లాయిస్ కళాకారులు, విజయవాడ సాహితీ మిత్రులు శుక్రవారం ఒక కార్యక్రమంలో అభినందనలు తెలిపారు.

# రూ.7,976 కోట్లతో 281 అమృత్ ప్రాజెక్ట్‌లకు టెండర్లు!

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 117 పట్టణ స్థానిక సంస్థల్లో అమృత్ 2.0 పథకంలో రూ.7,976 కోట్లతో 281 తాగునీటి సరఫరాల, మురుగునీటి పారుదల, నీటివనరుల పునరుద్ధరణ ప్రాజెక్టుల పనులకు టెండర్లు పిలిచామని, త్వరలోనే మొదలవుతాయని రాష్ట్ర పట్టణ, ఆర్థిక, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఏపీయూఎఫ్ఐడీసీ) కోట్లతో 134 నీటి సరఫరా, మరో రూ. 2037.43 కోట్లతో 30 మురుగునీటి పారుదల, ఇంకో రూ.371.77 కోట్లతో 117 నీటి వనరుల పునరుద్ధరణ ప్రాజెక్టుల పనులు 98 అసెంబ్లీ నియోజక వర్గాల్లో చేపడుతున్నామని ఆయన వివరించారు.

# బొలెరో వాహనం లారీని ఢీ కొట్టిన ప్రమాదంలో ఇద్దరు మృతి

## మహిళకు తీవ్ర గాయాలు

**కసింకోట, జూన్ 27, ప్రభాత వార్త:** బొలెరో వాహనం లారీని ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. కి దుర్ఘటన మండలంలోని జమాదులపాలెం జంక్షన్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున1.45 నిమిషాలకు చోటు చేసుకుంది. కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు తెలిపిన వివరాలు ప్రకారం, టీఎస్ 07యు జి 3405 నెంబర్ గల లారీ, ఏపీ 39యు ఎం 9180 నెంబర్ గల బొలెరో వాహనం ఎలమంచిలి నుండి అనకాపల్లి వైపు జాతీయ రహదారిపై ప్రయాణిస్తుండగా జంక్షన్ వద్దకు వచ్చేసరికి ముందున్న లారీ అకస్మాత్తుగా ఆగడంతో వెనుక ఉండి వస్తున్న బొలోరో వాహనం లారీని ఢీకొట్టడంతో బొలెరో వాహనంలో ఉన్న కసింకోట మండలం తీడ గ్రామానికి చెందిన పువ్వుల వ్యాపారి కన్నూరు లక్ష్మి (40), కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామానికి చెందిన బొలెరో వాహనం డ్రైవర్ పి.సత్యనారాయణ(25) అక్కడికక్కడే మృతి చెందారు. బొలెరో వాహనం లో ఉన్న అనకాపల్లి మండలం కోడూరు గ్రామానికి పువ్వుల వ్యాపారి చెందిన ఎన్. వరలక్ష్మి తీవ్ర గాయాల పాలయ్యారు. సమాచారం తెలుసుకున్న కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సైలు కే లక్ష్మణరావు ఎం .మనోజ్ కుమార్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన మహిళ ఎన్. వరలక్ష్మిని చికిత్స నిమిత్తం విశాఖపట్నం. మృతురాలు లక్ష్మి భర్త కన్నూరు వరహాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కసింకోట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రమాద స్థలం వద్ద ట్రాఫిక్ నియంత్రించారు. ఎస్సై కే లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని సీఐ అల్లు స్వామినాయుడు

# కేరళలో మూడేళ్ల చిన్నారి విక్రయం

## - సోషల్ మీడియాలో వైరల్ కావడంతో - హుటాహుటిన కేరళకు పోలీసులు - కేరళలో చిన్నారి స్వాధీనం



**కదిరి, జూన్ 27 ప్రభాతవార్త** డబ్బుల కోసం కన్న కూతురుని విక్రయించిన ఘటన శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో చోటు చేసుకోవడం కలవరమైంది. కదిరి రూరల్ మండలం మరవతాండకు చెందిన శ్రీవాణి, రవీంద్రనాయక్ ఉపాధి నిమిత్తం కేరళకు వలస వెళ్లారు. అక్కడే కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. వారికి మూడో సంతానమైన మూడేళ్ల చిన్నారి జశ్వితబాయిని, కేరళ రాష్ట్రంలో కొతాయం అనే ప్రాంతానికి చెందిన రాజేష్ అనే వ్యక్తికి విక్రయించి గుట్టు చప్పుడు కాకుండా స్వస్థలానికి చేరుకున్నారు. చిన్నారిని రెండు నెలల క్రితమే విక్రయించినప్పటికీ బయటకు పడకుండా శ్రీవాణజ, రవీంద్రనాయక్ దంపతులు జాగ్రత్తలు పడ్డారు. అయితే అదే గ్రామానికి చెందిన రామచంద్రనాయక్, వారి బంధువులు కేరళ రాష్ట్రానికి ఉపాధికోసం వెళ్లారు. కొతాయం ప్రాంతంలో కూలీపనులు చేసుకుంటున్న వీరికి ఆ చిన్నారి కంఠ పడింది. మా పాప మీ దగ్గర ఎందుకుందని రాజేష్ అనే వ్యక్తిని వారు నిలదీయగా, అయితే ఆ ప్రాంతంలో పలుకుపబడి ఉన్న రాజేష్, రామచంద్రనాయక్ ఉండే అద్దె ఉన్న ఇంటి యజమానిని బెదిరించి ఖాళీ చేయించారు. మరువతాండాకు చేరుకున్న రామచంద్రనాయక్ వారి బంధువులను పిలిపించి జరిగిన విషయాన్ని తెలిపారు. మూకుమ్మడిగా అందరూ కలిసి దంపతులను నిలదీయడంతో అసలు విషయం బయట పడింది. ఈ దశలో ఇరువురు ఘర్షణ పడి గాయాలు కావడంతో ఆసుపత్రికి చేరారు. పూర్తి స్థాయిలో చిన్నారి విక్రయ ఘటన బయట పడటంతో ఈ వ్యవహారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి, పోలీస్‌స్టేషన్‌కు పంచాయితీ చేరింది. డిఎస్పీ శివనారాయణస్వామి అప్‌గ్రేడ్ స్టేషన్‌కు చేరుకుని ఘటనపై సిఐ నిరంజన్‌రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులను విచారించి చిన్నారి విక్రయ ఘటనను నివేదికను అందజేయాలని డిఎస్పీ ఆదేశించడంతో సిఐ నిరంజన్‌రెడ్డి చిన్నారి తల్లిదండ్రులు శ్రీవాణి, రవీంద్రనాయక్‌లను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించారు. తల్లిదండ్రులు జరిగిన విషయాన్ని ఒప్పుకోవడంతో ఎన్‌పికుంట ఎస్ఐ వలీబాషా ఆధ్వర్యంలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి కేరళకు పంపించారు. శుక్రవారం కేరళ రాష్ట్రంలోని కొతాయం ప్రాంతానికి చేరుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. రాజేష్ అనే వ్యక్తి ఇంటిలో ఉన్న మూడేళ్ల చిన్నారి జశ్విత బాయిని స్వాధీనం చేసుకుని కదిరికి తీసుకొస్తున్నారు. సకాలంలో పోలీసులు చాక చక్యంగా స్పందించి ప్రత్యేక టీంను కేరళకు పంపి చిన్నారిని స్వాధీనం చేసుకోవడం పట్ల ప్రజలు, నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జుత్తాడ హత్యల కేసులో నిందితునికి మరణశిక్ష

## నాల్గవ అదనపు జిల్లా జడ్జి సంచలన తీర్పు



**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)** సంచలనం సృష్టించిన జుత్తాడ హత్యల కేసుల్లో నిందితునికి మరణశిక్ష విధిస్తూ నగరంలోని నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం .నాగేశ్వరరావు తీర్పునిచ్చారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖజానారావు అందించిన వివరాలిలా ఉన్నాయి. నిందితుడు బత్తిని అప్పలరాజు (47) విశాఖ జిల్లా పెందుర్తి మండలం వి జుత్తాడ గ్రామపంచాయతీ ఎగువ యాతపేటకు చెందినవాడు. మృతులు కుటుంబానికి చెందిన ఒక వ్యక్తితో జరిగిన కారణం వల్ల 2021 ఏప్రిల్ 15వ తేదీన ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో ఆరుగురిని అతి కిరాతకంగా హత్య చేశాడు. హత్య చేయడంతోపాటు తానే హత్య చేశానని 100 నెంబర్ కు 108కు పోలీసులకి కూడా సమాచారం ఇచ్చి అదే రోజు రాత్రి పోలీసులు లింగా పోయాడు. పెదవాల్తేరు సమీపంలోని శివాజీ పాలెం చెందిన అల్లు రమాదేవి (55) నెక్కల అరుణ (57) బమ్మిడి రమణ (63) బమ్మిడ ఉషారాణి (35) బమ్మిడి ఉదయ నందన్ (2) బమ్మిడి లిఖిత్ (ఆరు నెలలు) లను కమ్మ కత్తితో అతి కిరాతకంగా నరికి చంపాడు. పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి నిందితునిపై భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 302,449,450,451,506(2) ల కింద కేసు నమోదు చేసి నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. పోలీస్ ఇన్స్పెక్టర్ కె.వి సతీష్ కుమార్ ప్రాసెక్యూషన్కు సహకరించారు. ప్రాసెక్యూషన్ 91 మంది సాక్షులను విచారించారు. ఈ కేసులో మరి కొంతమంది నిందితులో ఉన్న వారిపై కేసును రుజువు కాలేదు. ఆరు హత్యలు.. డయల్ 100 కి కాల్ జుత్తాడ గ్రామంలో ఆరు హత్యలు చేసిన తర్వాత నిందితుడు అప్పలరాజు 100 కు కాల్ చేసి తానే హత్యలు చేసినట్లు పెందుర్తి పోలీసులకు లొంగిపోయాడు..నిందితుడు అప్పలరాజు కుమార్తెను రమణ కుమారుడైన విజయ్ గతంలో ప్రేమించాడు. ఈ విషయంపై రెండు కుటుంబాల మధ్య గొడవలు కూడా జరిగాయి. ఆ విషయంలోనే 2018లో పెందుర్తి స్టేషన్‌లో విజయ్ కుటుంబ సభ్యులు అప్పలరాజుపై కేసు పెట్టారు. అప్పటి నుంచి విజయ్ కుటుంబంపై అప్పలరాజు కక్ష పెంచుకున్నాడు. ఆ తర్వాత చిన్న చిన్న గొడవలు జరిగేవి. అయితే కొన్నాళ్లకి విజయ్ ఉపాధి కోసం విజయవాడ వెళ్లిపోయారు. అక్కడే ఉష అనే అమ్మాయిని వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు పిల్లలు పుట్టారు. విజయ్ తండ్రి రమణ మాత్రం జుత్తాడలోనే ఉన్నారు. అయితే ఓ పెళ్లి షాపింగ్ నిమిత్తం విజయ్ భార్య, ఇద్దరు పిల్లలు విశాఖకు వచ్చారు. ఆ ఉదయాన్నే షాపింగ్‌కు వెళ్లేందుకు ప్లాన్ చేసుకున్నారు. వేకువజామున ఇంటి ముందు రమణ భార్య ముగ్గులు వేస్తున్నారు. ఈ విషయాన్ని ఎదురుగా గేదెలను కడుతున్న అప్పలరాజు చూశారు. వెంటనే అక్కడే ఉన్న గడ్డి కోసే కత్తి తీసుకుని రమణ భార్యను నరికేశాడు. తర్వాత ఇంట్లో రమణ కోడలు, ఇద్దరు పిల్లలు, మరో ఇద్దరు మహిళలను దారుణంగా హత్య చేశాడు. ఈ విషయాన్ని అప్పలరాజే ఊరిలో కత్తి పట్టుకుని తిరుగుతూ అరుస్తూ చెప్పినట్టు గ్రామస్తులు అప్పట్లో పోలీసులకు చెప్పారు.. హత్యలకు కారణం ఇదే.. "నిందితుడు అప్పలరాజు కుమార్తెను విజయ్ ప్రేమించి మోసం చేశాడని, అత్యాచారం చేశాడని పోలీస్ స్టేషన్లో అప్పలరాజు కుటుంబీకులు అప్పట్లో ఫిర్యాదు చేశారు. అలాగే, అప్పలరాజు కుటుంబంతో తమకు ప్రాణభయం ఉందంటూ విజయ్ కుటుంబం కూడా ఫిర్యాదు చేసింది. ఈ రెండు ఫిర్యాదులపై పెందుర్తి స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. తన కుమార్తె జీవితం నాశనం అవ్వడానికి కారణమైన విజయ్ కుటుంబంపై అప్పలరాజు పగ పెంచుకున్నాడు. సమయం కోసం వేచి చూశాడు. ఆరుగురిని హత్య చేశాడు.

# పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు ఎన్‌బిఎ అనుమతి

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరుపతిలోని పద్మావతి మహిళ పాలిటెక్నిక్ కళాశాలకు విద్యాబోధన, ల్యాబ్స్, తరగతి గతుల నిర్వహణకు న్యూఢిల్లీ ఎన్‌బిఎ (నేషనల్ బోర్డు అక్రిడిటేషన్)లభించింది. మూడేళ్ళపాటు ఈ అనుమతి ఉంటుంది. టిటిడి ఆధ్వర్యంలో పద్మావతి మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్‌బిఎ నిపుణులు కళాశాలలో ప్రయోగశాలలు, అధ్యాపకుల బోధన, సిబ్బంది వివరాలు, రికార్డులు, మౌళిక సదుపాయాలు, ల్యాబ్స్, లైబ్రరీ నిర్వహణ తదితర అంశాలపై విద్యార్థులనుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు.

# తిరుమల సమాచారం

## నిబంధనల మేరకు వ్యాపారాలు చేసుకోవాలి

### - అతిక్రమిస్తే చర్యలు .. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తుల సౌలభ్యంకోసం పలుచోట్ల లైసెన్స్ కలిగి దుకాణాలు నడుపుకుంటున్న వ్యాపారులు నిబంధనల మేరకు వ్యాపారాలు చేసుకోవాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. హాకర్‌లైసెన్స్‌లు, దుకాణాల లైసెన్స్‌లను శుక్రవారం సాయంత్రం ఆయన రెవెన్యూ, విజిలెన్స్ విభాగాలతో కలసి తిరుమలలోని షాపింగ్ కాంప్లెక్స్ పడమరవైపు తనిఖీలు చేశారు. లైసెన్స్‌లో సూచించిన మేరకు ఆయా వ్యాపారాలు నిబంధనల మేరకు చేసుకోవాలన్నారు. నిబంధనలు పాటించకుంటే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామన్నారు. పలు దుకాణాల లైసెన్స్‌లను, ధరల పట్టికను గమనించారు.

## దివ్వెల మాధురికి టిటిడి నోటీసులు

### - కొండపై అతిథిగృహం వద్ద రీల్స్ దుమారం

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలపుణ్యక్షేత్రంపవిత్రతను మరోసారి మంటగలుపుతూ వైసిపి ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ బార్య దివ్వెలమాధురి బసచేసిన విభవ అతిథిగృహం వద్ద రీల్స్‌చేయడం ఇప్పుడు దుమారం రేపుతోంది. ఇద్దరూ కలసి బుధవారం ఉదయం తిరుమలకు శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం దివ్వెల మాధురి బసచేసిన అతిథిగృహం వద్ద మరోసారి రీల్స్ చేస్తూ వివాదాస్పదంగా మారారు. గతంలోనూ వీళ్ళు ఆలయం ముందు పరిసరాల్లో చేసిన రీల్స్ వీడియోలుపెద్ద దుమారాన్ని రేపిన విషయం విదితమే. తాజాగా బుధవారం రోజు తిరుమలకు వచ్చిన ఈమె కొండపై రీల్ చిత్రీకరించి భక్తులను మనోభావాలు దెబ్బతీశారని భక్తులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో టిటిడి విజిలెన్స్ అధికారులు ఆమెకు నోటీసులు జారీచేశారు. మరీ దీనిపై ఆమె ఎలా స్పందిస్తారనేది చూడాల్సిందే. అతిథిగృహం వద్ద రీల్స్‌చేయడం వరకే పరిమితంతో విచారణ చేస్తారా లేక కేసు నమోదు చేస్తారా అనేది తెలియడంలేదు. తిరుమలకొండపై ఆధ్యాత్మికత, భక్తిభావం ,గోవిందనామం తప్ప మరొకటి ఉండరాదని టిటిడి విజ్ఞప్తి. మరీ ఈ రీల్స్ వివాదం ఎక్కడకు దారితీస్తుందో ముందుముందు తెలియనుంది.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఆనందం

### చీఫ్ సమాచార కమిషనర్ హీరాలాల్



**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మనసు ఆనందంగా ఉందని చీఫ్ సమాచార కమిషనర్ హీరాలాల్ సమారియా తెలిపారు. శుక్రవారం ఉదయం హీరాలాల్ దంపతులు తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి : టిజి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి



**తిరుమల,జూన్27ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాలు అన్ని విధాలా ప్రజలకు మంచిచేస్తున్నా యని, ప్రజలు సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు టిజి ఎంఎల్ఎ కౌశిక్‌రెడ్డి తెలిపారు. శ్రీవారి దయతో సకాలంలో వర్షాలు కురిసి అన్ని వర్గాల ప్రజలు సంక్షేమంతో ఆనందంగా ఉన్నారన్నారు. శుక్రవారం ఉదయం కుటుంబంతో కలసిఆయన తిరుమలకుచేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భగవంతుని ఆశీస్సులు అందరిపై కలగాలి

### - దేవాదాయశాఖ కార్యదర్శి వినయ్‌చంద్



**తిరుమల,జూన్ 27ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు దేవాదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, టిటిడి బోర్డు ఎక్స్‌ఎఫిషియో సభ్యుడు వాడరేవు వినయ్‌చంద్ తెలిపారు. తిరుమలలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. వేదాశీర్వచనం, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### శ్రీవారి ఆశీస్సులతో శుభాలు: ప్రముఖులు

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, అందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థలూథ్ర, కర్నాటకమంత్రి శివానంద్ ఎస్‌పాటిల్, ఆదాయపు పన్నుకమిషనర్ మిట్టల్ మధుస్మిత, రాజకీయవేత్త ఎంసి సుధాకర్ తదితరులు కుటుంబంతో కలసి తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అంగరంగ వైభవంగా ద్రౌపదీ సమేత ధర్మరాజుల తిరుణాళ్లు ప్రారంభం

**శ్రీకాళహస్తి, జూన్ 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయాలనికి అనుబంధంగా ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు శుక్రవారం అంకురార్పణ నిర్వహించారు. ఆలయ సాంప్రదాయాల మేరకు ధ్వజారోహణ కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. ఆలయాధికారులు, కూటమి నాయకులు సహచరులు హాజరుకాగా సంప్రదాయబద్ధంగా ధ్వజారోహణం నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి వారి సహచరులు పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, ధర్మరాజలస్వామి ఆలయ పూజారులు సహాయకులు వేదపండితులు అర్థగిరి హాజరు అయి పర్యవేక్షించారు. ఆలయం తరపున డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, హేమామాలిని ఉత్సవాల ఇన్‌చార్జి లక్ష్మయ్య హాజరయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలను ఈ ఏడాది అత్యంత వేడుకగా నిర్వహించుటకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి సూచనలతో ఇఓ డి.బాపిరెడ్డి వారం రోజులుగా పర్యవేక్షించారు. భక్తులకు కల్పించాల్సిన సదుపాయాల గురించి వివరించారు. శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి



ఉత్సవర్లను ఊరేగింపుగా తెచ్చారు. సాయంత్రం ధ్వజారోహణ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ధర్మరాజుల స్వామి ఆలయంలో వార్షికోత్సవాలు బ్రహ్మోత్సవాలుగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో 12 రోజులు ఉత్సవాలకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఆలయాధికారులు, రాజకీయ నాయకులు హాజరు కాగా ఏర్పాట్లును చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య పర్యవేక్షణలో ఉత్సవాలు ధ్వజారోహణంతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.

# రాష్ట్రంలో మరో మూడు పరిశ్రమలు ఏర్పాటు

## - అనుమతులు మంజూరు చేసిన ప్రభుత్వం

**విజయవాడ,జూన్27.ప్రభాతవార్తప్రతినధి:** రాష్ట్రంలో మరో మూడు పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం వాటికి అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులిచ్చింది. అనంతపురం జిల్లా గిన్‌ఫ్రా ప్రెసిషన్స్ సంస్థ తిమ్మసముద్రంలో పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ఇందులో భాగంగా రూ.1150 కోట్లతో 155ఎంఎం ఆర్టిలరీ గన్‌ల కోసం బైమాడ్యులర్ ఛార్జ్ సిస్టమ్స్ తయారీ యూనిట్‌ను నెలకొల్పనుంది. కంపెనీ ఏర్పాటు కోసం ఎకరం రూ.8.30 లక్షల చొప్పున 121.53 ఎకరాలు కేటాయిస్తూ సర్కార్ ఆదేశాలిచ్చింది. భూమి స్వాధీనం చేసుకున్న 14 నెలల్లో ఉత్పత్తి చేపట్టాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. పరిశ్రమ ఏర్పాటుతో 299 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. అదేవిధంగా ట్రిపుల్ బేస్ ప్రొపెల్లెంట్ , సింగిల్ బేస్ ప్రొపెల్లెంట్ యూనిట్‌లను ఈ సంస్థ అదనంగా నెలకొల్పనుంది. నెల్లూరు జిల్లా నాయుడుపేటలో పరిశ్రమ ఏర్పాటుకు సంగం సంస్థకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ క్రమంలో నాయుడుపేట ఎంపీసెజ్‌లో రాయితీపై భూములు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇందుకోసం ఎకరం రూ.50 లక్షల చొప్పున 22.80 ఎకరాలు కేటాయించింది. రూ.112 కోట్లతో పాలు, ఉత్పత్తుల యూనిట్ ను ఆ సంస్థ నెలకొల్పనుంది.

## ప్రమాదవశాత్తు ఎలక్ట్రిక్ వాహనం పేలి మహిళ మృతి

**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 27, ప్రభాతవార్త:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో ఎలక్ట్రిక్ స్కూటీ పేలి వృద్ధమహిళ మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఛార్జింగ్ పెట్టడంతో తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో అకస్మాత్తుగా వాహనం పేలడంతో పక్కనే నిద్రిస్తున్న వెంకటలక్ష్మి(62) అక్కడికక్కడే మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

ఈ ఘటనలో ఛార్జింగ్ ఉపయోగించిన ప్లగ్‌పాయింట్ వాహనంలో ఏదైనా లోపం ఉందా, అనే కోణంలో అధికారులు పరిశీలిస్తున్నారు.

CORTEVA agriscience గమనిక

కోర్టేవా అగ్రిసైన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ క్రింద పేర్కొన్న బ్రాండ్ పేర్లలో దిగుమతి చేసుకున్న 100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువుల గ్రేడ్ లను మీకు అందిస్తుంది. దిగుమతి చేసుకున్న 100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువుల యొక్క అన్నీ పేర్కొన్న గ్రేడ్ లు వ్యవసాయం మరియు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, న్యూ ఢిల్లీ జారీ చేసిన FCO నోటిఫికేషన్ నంబర్ S.O 2900E ప్రకారం ఉన్నాయి.

గ్రేడ్ లు:
1. హార్వెస్ట్ మోర్ NPK -10:44:10
2. హార్వెస్ట్ మోర్ NPK -11:05:41
3. హార్వెస్ట్ మోర్ NPK -10:55:10
4. హార్వెస్ట్ మోర్ NPK -05:05:45
5. హార్వెస్ట్ మోర్ NPK -19:19:19

పై గ్రేడ్ ల ముఖ్య లక్షణాలు:
1. దిగుమతి చేసుకున్న 100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువులు.
2. దిగుమతి మరియు నాణ్యతను మెరుగుపరుస్తుంది.
3. బిందు సేద్యం పద్ధతి & పంట పై పిచికారి ద్వారా ఉపయోగించడానికి అనుకూలం.

అందుబాటులో ఉన్న ప్యాకింగ్ లు:
1.1 కిలో, 5 కిలోలు, 10 కిలోలు & 25 కిలోలు

గమనిక:
పైన పేర్కొన్న దిగుమతి చేసుకున్న 100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువుల సరఫరా మరియు అమ్మకాల ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజుల తర్వాత ప్రారంభమవుతాయి

వార్త

మాటలకే పరిమితమయ్యే మిత్రుడెవ్వడూ నీ మిత్రుడిగా ఉండలేడు. మానవ సంక్షేమానికి అసలు మూలం పనే.

-లియో టాల్‌స్టాయ్

# 'మత్తు' ముప్పు నుంచి కాపాడలేమా?

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం, ఎలా చేయడమో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తిచేయడం సామర్థ్యం.మానవ జాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్టవేయాలనేది పాలకులతోసహా అందరికి తెలిసిందే.మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారితీస్తుందని,దాన్ని సమిష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతో కాలంగా పాలకులు పదే పదే చెబుతున్నారు. దీన్ని ఎలా నిరోధించాలో కూడా స్పష్టంగా తెలుసు. కానీ ఆ రక్కసిని దేశం నుంచి పారద్రోలలేకపోతున్నారు. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి మాదకద్రవ్యాలపై యుద్ధమే ప్రకటించారు. రాబోయే రోజుల్లో కళాశాలల్లో పాఠశాల ప్రాంగణాల్లో మాదకద్రవ్యాలు పట్టుబడితే యాజమాన్యాల మీద కూడా కేసులు పెట్టాలని ఆదేశించారు. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ సందర్భంగా హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో తెలంగాణ యాంటీనార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఫీజులు వసూలు చేయడం తప్పపిల్లల బాధ్యత తమది కాదని, విద్యాసంస్థలు భావిస్తే ఇక కుదరదు అని హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలో కిరాణా దుకాణాల్లో గంజాయి చాక్లెట్ విక్రయించే సంస్కృతి కన్పిస్తోందని, అలాంటి సమాచారం వెంటనే పోలీసులకు అందివ్వాలని సూచించారు. తల్లిదండ్రులు ఉద్యోగాల్లో తలమునకలై విద్యాసంస్థలపై నమ్మకంతో లక్షల రూపాయలు చెల్లించి పిల్లలను చేర్పిస్తున్నారని, ఎక్కువ సమయం విద్యాసంస్థల్లోనే పిల్లలు గడుపుతున్నారని, అందుకే చదువు చెప్పడంతోనే యాజమాన్యం బాధ్యత అయిపోదని పిల్లల్లో వచ్చే మార్పులు, ఎలాంటి వ్యసనాలకు గురవుతున్నారో పర్యవేక్షించాల్సిన సామాజిక బాధ్యత విద్యాసంస్థలపై ఉన్నదని స్పష్టంచేశారు. విద్యార్థుల్లో వచ్చే మార్పులను గమనించడానికి మానసిక నిపుణులను కూడా నియమించుకోవాలని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు.వాస్తవంగా కూడా ఈ మాదకద్రవ్యాలు తమ సంస్థల్లోకి ప్రవేశించినా కొన్ని యాజమాన్యాలు నిస్సహాయక స్థితిలో చూస్తూ ఉండిపోతున్నాయి. ఎన్నోసార్లు విద్యాసంస్థల చుట్టుపక్కలనే ఉన్న కిరాణాదుకాణాల్లో మాదకద్రవ్యాలతో తయారు చేసిన చాక్లెట్లను అమ్ముతూ పట్టుబడ్డాయి. పోలీసులు అరెస్టు చేసి కేసులుపెట్టారు. అయినా మళ్లీ అదేవ్యాపారం ఆ షాపుల్లోనే జరుగుతుండడం దురదృష్టకరం. రానురాను ఏడు,ఎనిమిది తరగతులు చదువుతున్న విద్యార్థులను లక్ష్యంగా ఎన్నుకొని వారికి అలవాటు చేస్తున్నట్లు ఎన్నో సందర్భాల్లో వెలుగు చూసింది. ఇది రానురాను విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావి భారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది.అధునాతనమైన శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసిపోరులో చతికిలపడిపోతున్నాడు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈమత్తు సామ్రాజ్యం విస్తరించిపోతున్నది. ఈరోజు, ఆరోజు అనికాదు. ప్రతిరోజూ వేలాదికోట్ల రూపాయల విలువైనమాదకద్రవ్యాలు స్వాధీనం చేసుకుంటూనే ఉన్నారు. ఈమత్తువ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. ఏనాటినుంచో కొనసాగుతున్నది. అంతర్జాతీయంగా హెరాయిన్ వాడకం దాదాపు రెండువేల టన్నులకు మించిందంటే పరిస్థితి ఏస్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. మారుతున్న జీవనవిధానం,అధిక మొత్తాల్లో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంలోకి నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు,మరికొన్ని పబ్‌లు,రెస్టారెంట్లు మొదలు విద్యాలయాలు, ప్రయాణప్రాంగణాలు, నగరాల శివార్లలోని పారిశ్రామికవాడల దాకావ్యాపించిన ఈ దుష్టసంస్కృతి జాతి భవితను ప్రశ్నార్థకం చేస్తున్నది. దీన్ని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతంకావడం లేదు. వాస్తవంగా సరఫరా,వినియోగమవుతున్న మత్తు మందుల్లో వందోవంతు కూడా పట్టుబడడం లేదు. పట్టు బడిన కేసుల్లోకూడా తొంభైశాతానికిపైగా న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. అందుకే పట్టు బడి జైళ్లకు వచ్చినవారు సైతం మళ్లీ అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు.పోలీసులన్నా, నార్కోటిక్ విభాగం అధికారులన్నా ఈమత్తుమందు వ్యాపారుల్లో భయభక్తులులేవు. తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందు నేరం రుజువుచేసి నిందితులకు శిక్ష వేయించడంలో అధికారగణం విఫలమవుతున్నది. యువతను నిర్వీర్యంచేసి జాతి ప్రయోజనాలను దెబ్బతీసే ఈ మత్తుమందులను నిర్మూలించేందుకు ఎన్నోదేశాలు పకడ్బందీవ్యూహాలతో పదునైన చట్టాలతో అడుగులుముందుకు వేస్తున్నాయి. చైనా, వియత్నాం, ఇరాన్,థాయిలాండ్, సౌదీ అరేబియా, కాంబోడియా, ఇండోనేషియా ఉత్తర కొరియా, కొలంబియా తదితర దేశాలు మత్తుమందుల నేరాల్లో మరణశిక్ష విధిస్తున్నాయి. ఫిలిప్పీన్స్‌లోనైతే పాలకులు మరోఅడుగుముందుకు వేసి ఈ మత్తుమందుల వ్యాపారంలోభాగస్వాములైన వారిని కాల్చిచంపింది. అమెరికా లాంటిదేశాలు మత్తుమందుల నియంత్రణ,నిరోధం విషయంలో యేటావేలాదికోట్లు ఖర్చుపెడుతున్నాయి. ఇలా ఎన్నోదేశాలు రకరకాలవ్యూహాలతో ఈ మత్తుపై యుద్ధాన్ని ప్రకటి స్తుంటే మనదేశంలో ఏదో నామమాత్రపు కేసులతో కాలం వెల్లబుచ్చుతున్నారు. ఫలితంగా అంతకంతకు పెరిగిపోతున్నది. యువత భవిష్యత్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది.

మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.



గురునానక్

శారీరక సామర్థ్యం ద్వారా మనకు బలం రాదు. అణచిపెట్టలేనంతటి ఆత్మబలం ద్వారానే అది లభిస్తుంది.



మహాత్మాగాంధీ

# మృత్యుపాశాలుగా మూఢనమ్మకాలు!

**కొందరు స్వార్థపరులు స్వామిజీల అవతారం ఎత్తి భూతవైద్యమనో, మరో పేరుతోనో మోసం చేయడమేకాక చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. అందరూ స్వామిజీలు అలా చేస్తున్నారని చెప్పడం లేదు. త్రికరణ శుద్ధిగా దైవాన్ని నమ్ముతూ ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసే స్వామిజీలు ఎందరో ఉన్నారు. కానీ ఈ నకిలీ స్వాముల సంఖ్య రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఇది కూడా వ్యాపారంగా మారిపోయింది. దీనికి ఎలాంటి పెట్టుబడి అక్కరలేదు. కావల్సిందల్లా ప్రజలను నమ్మించడం, వారి విశ్వాసం, బలహీనతలే పెట్టుబడులు. ప్రజలనాడీని పట్టుకొని విశ్వాసం కలిగించగలిగితే కనకవర్షం కురిసినట్లే. దీనికి కనీసం అర్హతలు అంటూ ఏమీ లేవు. వయసుతో నిమిత్తం లేదు. రాత్రికిరాత్రే కషాయవస్త్రాలు ధరించి స్వామిజీలుగా, బాబాలుగా భూతవైద్యులుగా అవతారం ఎత్తవచ్చు. అందుకే ఎక్కడపడితే అక్కడ బాబాలు, స్వామీజీలు వెలుస్తున్నారు.**

దామెర్ల సాయిబాబ

అన్ని తెలిసిన వారు అమావాస్యరోజు చనిపోతే ఏమీ తెలియనివారు ఏకాదశిరోజు చనిపోయినట్లుగా ఉంది. ఒకపక్క సాంకేతిక పరిజ్ఞానంతో అంచనాలకు అందని అభివృద్ధితో పరుగులిడుతుంటే, మరొకపక్క సైన్స్, విజ్ఞానం రోజురోజుకు పురోభివృద్ధివైపు అడుగులిడుతుంటే ఇంకొకపక్క మూఢనమ్మకాలు సమాజాన్ని అతలాకుతలం చేస్తుండడం అత్యంత దురదృష్టకరం. అందులోనూ ఏమీ తెలియని అమాయకులు ఈ మూఢనమ్మకాలలో మునిగిపోతున్నారంటే కొంత అర్థం చేసుకోవచ్చు. కానీ అంతోఇంతో చదువుకున్న వారు లోకజ్ఞానం ఉన్నవారు నగరాలకు, పట్టణాలకు చేరువలో నివాసాలు ఉంటున్నవారు సైతం ఈ మూఢనమ్మకాలతో బజారుపాలవుతున్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు,వందల్లో కాదు దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు ఈ మూఢనమ్మకాలకు బలైపోతున్నాయి. ఎన్నో ఏళ్లుగా కూడబెట్టుకున్న బంగారం, డబ్బులే కాదు చివరకు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. ఎంతో మంది తమ కుటుంబ సభ్యులను తమ కళ్లముందే వైద్యం పేరుతో భూతవైద్యుడు మంత్రాల ప్రయోగాలతో పెట్టే చిత్రహింసలను చూస్తూ మనసు చంపుకొని ఏదో ఆశతో ఎదురుచూసి చివరకు తమ కళ్లముందే ప్రాణాలు వదిలిన తర్వాత కానీ అసలు విషయం వారికి బోధపడడం లేదు. కానీ అప్పటికే జరగాల్సింది జరిగిపోతున్నది. గతంలో నెల్లూరు జిల్లాలో ఒక భూతవైద్యుడు చేసిన ఘాతుకానికి చేతికి అందివచ్చిన ఇరవైఐదేళ్ల కన్నబిడ్డను కాటికి పంపారు. ఆ యువకుడు మానసికంగా కొన్ని ఇబ్బందులకు గురౌతుండటంతో దెయ్యం పట్టిందని ప్రచారం జరిగింది. దానికి ఎవరు సలహా ఇచ్చారోఏమోకానీ సమీపంలో ఉన్న భూతవైద్యుడి దగ్గరకు తీసుకువెళ్లారు. దెయ్యం పట్టిన మాట వాస్తమేనని, దాన్ని వదిలిస్తానని తల్లిదండ్రులను నమ్మించాడు. ఆయన సూచన మేరకు ఇంట్లో పసుపు, కుంకుమ అన్ని చల్లి చుట్టుపక్కల వారిని పిలిచి అందరూ చూస్తుండగా ఆ యువకుని నోట్లో గుడ్డలు కుక్కి సైకిల్ చైన్‌తో గట్టిగా బిగించారు. పెనుగులాడుతున్న ఆ యువకుడిని కదలకుండా పట్టుకున్నారు. ఇరుగుపొరుగు యువకులను పిలిచి ఆ యువకుని శరీరంపై ఎక్కమని లేకపోతే దెయ్యం ఆయన శరీరం నుంచి బయటపడి గ్రామంపై పడుతుందని బలవంతం పెట్టారు. ఎంత బతిమిలాడినా ఆ యువకుడిని వదలలేదు. ఈ తతంగంతో ఆ యువకునిలో చలనం లేకుండాపోయింది. దెయ్యం వెళ్లిపోయిందంటూ ఆనందోత్సాహం వ్యక్తం చేశారు. ఈ అరుపులు విని గ్రామస్థులు వచ్చి ఆ యువకుడు చనిపోయాడని చెప్తే కానీవారికి తెలియలేదు. ఇరవైఐదేళ్లపాటు పెంచి పెద్ద చేసి చేతికి అందాల్సిన సమయంలో చేతులారా కళ్లముందే చంపుకున్న వాస్తవాన్ని ఇప్పటికీ వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇలా ఎన్నో జరుగుతున్నాయి. ఇక ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామంటూ కొందరు బాబాలనండి, స్వామిజీలుఅనండి రకరకాల ప్రశ్నలకు జవాబులు అందిస్తుంటారు. ఇవికూడా ఎందరి ప్రాణాలకో ముప్పు తెస్తున్నాయి. మొన్న నెల్లూరు జిల్లాలోనే ఒకరి ఇంట్లో సెల్‌ఫోన్ పోయింది. ఆ సెల్‌ఫోన్ ఎవరు దొంగతనం చేశారన్న ప్రశ్నకు సమీపంలో ఉన్న మైనర్ గిరిజన బాలిక చేసిందని సమాధానం వచ్చింది. దాంతో ఆ బాలికను అత్యంత కిరాతకంగా కొట్టడమేకాక ముఖంమీద వీపులపై వాతలుపెట్టి చిత్రహింసలకు గురిచేశారు. ఆర్తనాదాలు విని ఇరుగుపొరుగు వారు పోలీసులకు

## ఒక్క మాట

సమాచారం అందించారు.పోలీసులు హుటాహుటిన సమీప ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కొవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చావుబతుకుల మధ్యఉన్న ఆ బాలికను మెరుగైన వైద్యం కోసం నెల్లూరు అపోలో ఆస్పత్రికి తరలించి చికిత్స అందించే ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఆమె స్వయంగా ఆస్పత్రికి వెళ్లి బాలికను పరామర్శించి చికిత్స పూర్తి అయిన తర్వాత విపిఆర్ ఫౌండేషన్ ద్వారా పాఠశాలలో చేర్పించి బాగోగులన్నీ చూస్తామని హామీ ఇచ్చారు. ఆ మధ్య తిరుపతిలో ఒక ప్రొఫెసర్ తన కూమార్తెలను దేవుడు పిలుస్తున్నాడని బలవంతంగా బలి పీఠంపై ఎక్కించారు. ఇప్పటికీ వారు తిరిగి వస్తారని ఆయన నమ్ముతున్నాడు. రాయలసీమలోని ఒక జిల్లాలో నరబలులు ఇచ్చిన సంఘటనలు కూడా వెలుగు చూస్తున్నాయి. తమ వ్యతిరేకులను మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పెట్టేందుకు కొందరు చేతబడి, బాణామతి, చిల్లంగి వంటి అనేక పేర్లతో క్షుద్రపూజలు చేయిస్తున్నారు. గ్రామాల్లో విష జ్వరాలు వ్యాపించినప్పుడు కూడా ఇలాంటి క్షుద్రపూజలు, జంతుబలులు, చివరకు నరబలులు కూడా ఇస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. కొన్నిసార్లు కొందరు చేత బడులు చేయడం వల్లనే తమ కుటుంబాలకు, గ్రామాలకు నష్టం జరుగుతుందనే అపోహతో దాడులు చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇలాంటి ఆరోపణల్లో జగిత్యాల్లోని ఒక కుటుంబమే బలైపోయింది. కొందరు బంగారం భూమి లో ఉందంటూ క్షుద్రపూజలు చేసి నరబలులు ఇస్తే నిధులు దక్కించుకోవచ్చన్న భ్రమతో అన్నెం పున్నెం ఎరుగని చిన్న పిల్లలను బలి ఇచ్చిన సంఘటనలు కూడా అక్కడక్కడ జరు గుతున్నాయి. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఈ మూఢనమ్మకాలు మృత్యు పాశాలు అవుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని బద్రాస్‌లో జరిగిన అత్యంత మానవీయ ఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ముక్కుపచ్చలారని బాలిక శరీర అవయవాలను ఆహారంగా భుజిస్తే సంతాన యోగం కలుగు తుందన్న ఒకే ఒక నమ్మకం ఓ ఏడేళ్ల బాలికపై సామూహిక అత్యాచారం, ఆపై పాశవికంగా హత్యచేసి, ఆమె శరీరంలోని గుండె,కాలేయం తదితర ముఖ్యమైన అవయవాలను వెలికితీసి వండు కొని భోంచేసిన సంఘటన చోటు చేసుకున్నది. పోలీసులకు సమాచారం అందడంతో దొంకలాగడంతో మొత్తంకథఅంతా బయటకు వచ్చింది. నిందితులను అరెస్టుచేశారు. ఇక మహారాష్ట్ర విదర్భ ప్రాంతంలో పదకొండు మంది చిన్నారులను బలిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందనే భూతవైద్యుడి సలహా మేరకు ఆ జంట అత్యంత కిరాతకంగా మారి అభంశుభం తెలియని ఐదుగురు పసికందులను పొట్టన పెట్టుకున్నారు. ఆ తర్వాత పోలీసు దృష్టికి వెళ్లడం,వారికి సంకెళ్లువేయడంలో అది అక్కడికే ఆగిపోయింది. దేశవ్యాప్తంగా వెలుగు చూడని, పోలీసుల దృష్టికి వెళ్లని కేసులు ఎన్నోఉన్నాయి. జరగాల్సిన నష్టం జరిగింది. పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబులు చెప్పలేక,న్యాయస్థానాల చుట్టూ తిరగలేక, కొత్త ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్న భయంతో పోలీసు స్టేషన్ మెట్లెక్కడానికి భయపడుతున్నారు. కొందరు స్వార్థపరులు స్వామిజీల అవతారం ఎత్తి భూతవైద్యమనో, మరో పేరుతోనో మోసం చేయడమేకాక చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు.అందరూ స్వామిజీలు అలా చేస్తున్నారని చెప్పడం లేదు. త్రికరణ శుద్ధిగా దైవాన్ని నమ్ముతూ ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసే స్వామిజీలు ఎందరో ఉన్నారు. కానీ ఈ నకిలీ స్వాముల సంఖ్య రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఇది కూడా వ్యాపారంగా మారిపోయింది. దీనికి ఎలాంటి పెట్టుబడి అక్కరలేదు. కావాల్సిందల్లా ప్రజలను నమ్మించడం, వారివిశ్వాసం, బలహీనతలే పెట్టుబడులు. ప్రజల నాడీని పట్టుకొని విశ్వాసం కలిగించగలిగితే కనకవర్షం కురిసినట్లే.దీనికి కనీసం అర్హతలు అంటూ ఏమీలేవు. వయసుతో నిమిత్తం లేదు. రాత్రికిరాత్రే కాషాయ వస్త్రాలు ధరించి స్వామిజీలుగా,బాబాలుగాభూత వైద్యులుగా అవతారం ఎత్తవచ్చు. అందుకే ఎక్కడపడితే అక్కడ బాబాలు, స్వామీజీలు వెలుస్తున్నారు. అలాంటివారు వికృత చేష్టలు అమాయకుల ప్రాణాలమీదకు తెస్తున్నాయి. ఇలాంటి నకిలీస్వాములు చేసే కార్యక్రమాలుముందు గానే పసిగట్టి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. అవసరమైతే పటిష్టమైన చట్టాన్నికూడా తీసుకురావాల్సిన అవసరంఉంది.బాధ్యతంతా ప్రభుత్వం మీదనే పెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, ప్రజాసంఘాలు, వీటిని నిరోధించే యజ్ఞంలో పాలుపంచుకోవాలి.

# ఇంతకు ఐక్యరాజ్య సమితి ఏం చేస్తున్నట్లు?

కనుమ ఎల్లారెడ్డి

శాంతికి కృషి చేయాల్సిన ఐక్యరాజ్య సమితి దేశాలు ఈ విధంగా పెట్రేగిపోతుంటే ఏమి చేస్తుందో అర్థం కావడం లేదు. పశ్చిమ ఆసియాలో ఇప్పుడు పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తతతో ఉన్నాయి. అమెరికా ప్రవేశించటంతో యుద్ధం వేడెక్కింది. ఇరాన్ ఏమాత్రం వెనుకంజ వేయడం లేదు. పైగా అమెరికాను బెదిరించే ధోరణి కనిపిస్తూ ఉంది. ఇరాన్ సుప్రీం నాయకుడు అయతుల్లా అలీ ఖమేని ఘాటుగా అమెరికాను హెచ్చరించడం తెలిసిందే. ఇరాన్ ప్రజల కోసం మేము వెరవం అని చెప్పడం చూస్తే మాతృ భూమి పట్ల అతనికి గల నిబద్ధత ఇరాన్‌కు ధైర్యాన్ని ఇచ్చే విధంగా ఉంది. మరోవైపు రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో ఉక్రెయిన్ అస్తవ్యస్తం అవుతోంది. ఇజ్రాయెల్‌ను దెబ్బ తీయాలన్న అక్కడ రష్యా భాష మాట్లాడే వాళ్లు మిక్కుటం అని పుతిన్ చెప్పడం, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరా ఘిచిని నివ్వెర పరచింది. అతను రష్యా నేత పుతిన్‌తో భేటీ కావడం, ఇరాన్,ఇజ్రాయెల్ యుద్ధం జరగడం, అమెరికా దాడులు చేయడం పుతిన్‌కు చెప్పడంతో, పుతిన్ స్పందించి మేము ఇరాన్ వెంటే అని సంకేతాలు ఇచ్చారు. ఇంత జరుగుతున్నా నాయకులు ఒకరిని ఒకరు కలుస్తున్నా, దేశాలు కలవరపడుతున్నా శాంతిని కాంక్షించే ఐక్యరాజ్య సమితి ఏమి పట్టనట్లుగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఇజ్రాయెల్ పై ఇరాన్ ప్రతీకారదాడులు చేయడం ప్రారంభించింది. ఒకప్రక్క ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా దాడి, మరోవైపు ఇజ్రాయెల్ దాడితో ఇరాన్ రాజధాని టెహరాన్‌లో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. ఈ విధంగా దాడులు, ప్రతిదాడులతో ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికాలు ఉన్నాయి. ఇంత నష్టం జరుగుతున్న ఐక్యరాజ్య సమితి ఎందుకు మిన్న కుందో, అది ఏర్పడింది శాంతి కోసమే. దేశాలను, నాయకులను కట్టడి చేయకపోతే దాని లక్ష్యం నెరవేరదు. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రధాని మోదీయే ఇది యుద్ధాలా యుగంకాదు అని అంటున్నారు.మిగతా యే దేశం,యే నాయకుడు కూడా ఇటువంటి శాంతిమాటలు అనడం లేదు. యుద్ధంకే ప్రాముఖ్యత ఇస్తున్నాయి. వాటికి శాంతి అనే మాటలు వినిపించడం లేదు. ఈదిశలోట్రంప్‌కు నోబుల్ బహుమతి ఇవ్వాలని పాక్‌చెప్పడం విడ్డురం.నోబుల్ బహుమతి అంటే శాంతికి కృషి చేయడం, అటువంటి కృషి




ట్రంప్ యే కోశానా చేయడం లేదు. పాలస్తీనా, లెబనాన్, సిరియా, ఇరాన్‌లపై ఇజ్రాయెల్ దాడులు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మద్దతు ఇవ్వడం శాంతికి కాక అశాంతిని ప్రోదిచేసినట్లు అవుతుంది. పాక్ వెంటనే ట్రంప్‌కునోబుల్ బహుమతి ఇవ్వడం అనే మాట వదులుకోవాలి. ఇదే విషయాన్ని ఐక్యరాజ్య సమితి కూడా చెప్పాలి. దేశాలు శాంతిగా ఉండాలంటే ఆయా దేశాల మధ్య ఏవైనా సమస్యలుంటే చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలి.అందుకు సమితికృషి చేయాలి. నాయకులు సంయమనం పాటించాలి. ఇప్పుడున్న దేశ నాయకులు,ఒక్క భారత్ తప్పా అందరూ యుద్ధాన్ని కాంక్షిస్తూ ఉన్నారు. అందుకేనేమో పహెల్గాం దాడితో భారత్ పాక్‌ను తీవ్రంగా దెబ్బతీస్తే పాక్ ప్రాధేయపడటంతో భారత్ కరుణించి పాక్‌పై దాడులుఆపింది. లేకుంటే పాక్ తీవ్రనష్టం చవి చూడవలసి వచ్చేది. ఇంత జరిగినా కూడా బిలవల్ భుట్టో వైఖరిలో మార్పు రాలేదు. సింధు జలాలు ఆపితే రక్తం పారుతుంది అనే మాటలు మేకపోతు గాంభీర్యాన్ని సూచిస్తున్నాయి. ఇరాన్ సుప్రీం కమాండర్ కూడా బీరాలు పోతున్నట్లుగా అతని మాటలు ఉంటున్నాయి. అమెరికాకు శిక్ష విధిస్తాం, యుద్ధాన్ని మేముముగిస్తాం అనే మాటలు వాళ్ల ధోరణి తెలియపరుస్తోంది. నాయకులు కాని, దేశాలు కాని ఆచితూచి నడచుకోవాలి. యే దేశభద్రతదానికి ఉంటుంది.అయితే యుద్ధంలో అమెరికా దిగటం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. అది ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య ముందు శాంతి కోసం ప్రయత్నం చేసిఉంటే బాగుండేది. అమెరికా చెప్పుచేతలలో ఉన్న ఐక్యరాజ్య సమితి అమెరికా, ఇజ్రాయెల్‌కు వంత పాడటంతోమౌనంగా ఉంది. ఐక్యరాజ్య సమితి ఎందుకు ఏర్పడిందో, దాని ఆశయం అది పూర్తిగా మరచిపోయినట్లు ఉంది.ఎప్పుడో పాతవిజయాలు విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ప్రస్తుతం ఐక్యరాజ్య సమితి పని తీరు ఏమాత్రం సమంజసంగా లేదు.అదిఉండి ఏమి ప్రయోజనం? అంత మంది సిబ్బంది, దానికొక ప్రధాన కార్యదర్శి ఏమిచేస్తున్నారో అంతు బట్టడం లేదు. దేశాలు, నాయకులు హద్దుమీరి ప్రవర్తిస్తే వాటిని కట్టడిచేసేశక్తి ఐక్యరాజ్యసమితికి ఉండాలి. అంటే ఐక్య రాజ్య సమితి బలోపేతం కావాలి. సొంత నిధులుఉండాలి. ఏదేశ పెత్తనం ఐక్యరాజ్య సమితిపై ఉండరాదు. అదిఎప్పుడైతే సొంత నిర్ణయాలు తీసుకుంటుందో అప్పుడు యుద్ధాలే ఉండవు. నాయకులు కూడా చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుంటారు.ఐక్యరాజ్య సమితి కూడా పరిపుష్టం అవుతుంది. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలు ప్రతిదేశం గౌరవించాలి. అప్పుడే విశ్వం శాంతితోఉంటుంది. దేశపౌరులు కూడా ఐక్యరాజ్యసమితిని కొనియాడతారు.

# ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయండి!

భాస్కర్ యలకంటి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చివరగా 2011లో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ల పోస్టులను భర్తీ చేశారు. వారంతా ప్రస్తుతం ప్రమోషన్లు పొంది ఉన్నత హోదాలో ఉన్నారు. వీరంతా అప్పటి నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగంలోకి వచ్చినవారే కావడం గమనార్హం. అప్పటి నుండి ఇప్పటివరకు ఆ పోస్టులు మళ్లీ భర్తీకి నోచుకోలేదు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లందరూ ఇన్చార్జిలే కావడం గమనార్హం. అట్లే 612 మండలాలలో 90నుంచి 95 శాతం వరకు ఆయా మండలాలలోని సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులుగా ఇన్చార్జిలుగా విధులు నిర్వహిస్తున్నారు. వారంతా ఒకపక్క పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తూ అదనంగా మండల విద్యాశాఖ అధికారులుగా కొనసాగుతున్నారు. వీరే కాకుండా 33 జిల్లాలకుగాను 26 జిల్లాలకు జిల్లా విద్యాశాఖ అధికారులు కూడా ఇన్చార్జిలే ఉండడం వల్ల విద్యాశాఖలో పర్యవేక్షణ పడకేసిందని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. ఒక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయునికి మండల విద్యాధికారిగా ఇన్చార్జ్ బాధ్యతలను ఇవ్వడం వల్ల తన బడికి హెడ్మాస్టర్‌గానే కాకుండా తరగతి బోధకుడిగా, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడిగా, మండల విద్యాధికారిగా, పిఎం శ్రీ నోడల్ అధికారిగా ఇలా బహుళ పాత్రలను పోషించాల్సిన పరిస్థితి రావడంతో సొంత పాఠశాల పర్యవేక్షణ గాల్లో దీపంగా మారిపోయింది. పైపెచ్చు పెరిగిన పని ఒత్తిడి వల్ల బోధన చేయడం సాధ్యం కాకుండా పోతుంది. ఫలితంగా ఉపాధ్యాయుల పనితీరు, బోధన, హాజరు, మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు తదితర అంశాలను పర్యవేక్షించే తీరికే లేకుండా పోతుంది. అలాగే ఒక జిల్లా విద్యాధికారి రెండు, మూడేసి జిల్లాలకు జిల్లా విద్యాధికారిగా కొనసాగుతుండడం పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయలేకపోతున్నామని, అలాగే తన మాతృ సంస్థలకు కూడా సరియైన న్యాయాన్ని చేకూర్చలేకపోతున్నామని చాలామంది ఇన్చార్జిలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే జిల్లా విద్యాధికారుల కింద ఉన్న డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు కూడా ఇన్చార్జిలే కావడం గమనార్హం. ఇలా పర్యవేక్షణ అధికారులందరూ ఇన్చార్జిలుగా కొనసాగుతుండటం వల్ల వికేంద్రీకరణకు బదులుగా కేంద్రీ



కరణ ఎక్కువగా జరుగుతున్నదని, విద్యా వ్యవస్థకు మేలు కన్నా కీడే ఎక్కువ అని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. గత విద్యాసంవత్సరం సుమారు 11 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కావడంతో పాటు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పదోన్నతులను కూడా చేపట్టడంతో కొంత మేర విద్యాబోధన గాడిలో పడి నట్లయింది. బోధనా నైపుణ్యాల పెంపు కోసం ఎస్జీటీ ఉపాధ్యాయులకు వేసవి సెలవులలోనే వృత్యంతర శిక్షణను సైతం అందించింది. అయితే కేవలం బోధనా నైపుణ్యాలను పెంచడం ద్వారా మాత్రమే సత్ఫలితాలను ఆశించలేమని నిరంతరం పటిష్ట పర్యవేక్షణ కూడా అవసరమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. కానీ ఇన్చార్జి పర్యవేక్షణాధికారుల ద్వారా అనుకున్న ఫలితాలు రాబట్టలేమని వారు బాహాటంగానే విమర్శిస్తున్నారు. కొత్త నోటిఫికేషన్ ద్వారా ఖాళీగా ఉన్న డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయడం ద్వారా సత్ఫలితాలను సాధించవచ్చునని వారు అభిప్రాయపడుతున్నారు. ఆ భర్తీ ప్రక్రియలో ఇప్పటికే క్షేత్రస్థాయి పరిస్థితులపై అవగాహన ఉండి, బోధన అనుభవం ఉన్న ఉపాధ్యాయులకు కొంత వెయిటేజ్ ఇవ్వడం బాగుంటుందని వారు అభిప్రాయపడుతున్నారు. అలాగే ఖాళీగా ఉన్న మండల విద్యాధికారుల పోస్టులను కూడా భర్తీ చేయడం ద్వారా విద్యావ్యవస్థ పూర్తిస్థాయిలో ప్రక్షాళనకు నోచుకునే అవకాశం ఉందని పలువురు విమర్శకులు సైతం అభిప్రాయపడుతున్నారు. ఖాళీగా ఉన్న డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయడం ద్వారా పూర్తిస్థాయిలో పర్యవేక్షణపై దృష్టి కేంద్రీకరించడానికి అవకాశం ఏర్పడుతుంది. మండల స్థాయిలో ఎంఈఓ పాత్ర పోషిస్తున్న సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల స్థానంలో రెగ్యులర్ ఎంఈఓల నియామకం ద్వారా మరింత పర్యవేక్షణను పెంచవచ్చునని, తద్వారా ఇప్పుడున్న ఇన్చార్జిల మీద పని భారం తగ్గుతుందని మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్రభుత్వం కూడా చొరవ తీసుకుని విద్యాశాఖకు బడ్జెట్‌లో ఎక్కువ నిధులను కేటాయింపు చేయడం ద్వారా మౌలిక వసతులను కూడా కల్పించడానికి అవకాశం ఏర్పడుతుంది. కొఠారి కమిషన్ సిఫార్సుల మేరకు 30 శాతం బడ్జెట్లో కేటాయింపులు చేయాలి. కనీసం 20 శాతం అయినా కేటాయింపులు చేయడం ద్వారా విద్యా కమిషన్ సూచనలకు సార్థకత లభిస్తుంది. ఇటు నిధుల కేటాయింపు ద్వారా విద్యా వ్యవస్థ పరిపుష్టికి దారి తీయగా అటు ఖాళీల భర్తీ ద్వారా పర్యవేక్షణ అధికారుల నియామకం వల్ల పర్యవేక్షణ పటిష్టంగా నిర్వహించబడుతుంది. తద్వారా విద్యా వ్యవస్థ తప్పక గాడిన పడుతుందని ఆశించవచ్చు.

# ప్రజావాక్కు



## హింసను ప్రేరేపించే భాష వద్దు

సినిమా భాష కొన్ని సందర్భాలలో సన్నివేశాన్ని బట్టి అసభ్యంగా ఉండవచ్చు. దాన్ని ప్రామాణికంగా తీసుకుని రాజకీయ నాయకులు, ఇతరులు ప్రజా వేదికల మీద మాట్లాడితే అది విమర్శలకు దారి తీస్తుంది. గత ఆంధ్ర రాష్ట్రాధినేత రప్పారప్పా ఏదో జాతరలోలాగ తలలు తెగ్గోడతాం అంటూచేసిన వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేవిగా ఉన్నాయే తప్ప మరల పదవిలోకి రావడానికి పునాదిలా మాత్రంలేవు. వేలకోట్ల రూపాయల అవినీతి, అనేక కోర్టు కేసులు సదరు పూర్వ ప్రజానాయకుని మీద ఉన్నా, ఆ కేసులు వేలసార్లు వాయిదాల మీద వాయిదాలు పడుతున్నా ఆ నాయకుడు ధైర్యంగా, నోటికొచ్చినట్లు మాధ్యమాల్లో మాట్లాడుతున్నా, ఏళ్లు గడుస్తున్నా కోర్టులు తీర్పు ఇవ్వడం లేదంటే ఆవ్యక్తికి ఏదో ఒక అతీతమైన శక్తి తెర వెనుక నుంచి కాపాడుతోందనే నిశ్చితాభిప్రాయం ప్రజలలో కలుగుతోంది. ఆ కారణంగా ప్రస్తుత ప్రభుత్వం ఆవ్యక్తి మీద ఏ చర్య తీసుకోలేకపోతోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ప్రభుత్వ బడులను మెరుగుపర్చాలి

గవర్నమెంట్ పాఠశాలలో సరైనసౌకర్యాలు కల్పిస్తూ పిల్లలు ఆహ్లాదకరమైనవాతావరణంలో చదువుకునే విధంగా మౌలిక వసతులు కల్పించిపేద,మధ్యతరగతి, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలు అందించాలి. పెరిగిన శాస్త్రసాంకేతికత అనుగుణంగా నూతన విద్యావిధానంతో పాటు కంప్యూటర్ విద్యకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి.ఎందుకంటే కార్పొరేట్ దీటుగా ప్రభుత్వబడులలో కూడా విద్యను అందించినప్పుడే సంపూర్ణ అక్షరాస్యత వస్తుంది.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## అంధకారంలోకి ప్రజాస్వామ్యం

భారతదేశంలో ప్రజాస్వామ్యం అంధకారంలోకి వెళుతుంది. ప్రజలపై రాజకీయ శక్తుల అఘాయిత్యాలు అధికమై ప్రజలు స్వేచ్ఛగా స్వతంత్రంగా నివసించలేక తీవ్ర వేదనలకు గుర వుతున్నారు. సామాన్యులపై రాజకీయశక్తుల ఆగడాలు అధికమై ప్రజాస్వామ్య రాజ్యంలో శాంతియుతంగా బతికే అవకాశం లేకుండాపోతుంది. దేశంలోని ప్రజలు శాంతియుతంగా, మతసామరస్యాలు లేకుండా స్వేచ్ఛగా బతికినాడే ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకోవచ్చు.

- డి. చాంద్ బాషా,కర్నూలు

## సామాన్య ప్రజలపై భారం తగ్గించాలి

జూలై 1, 2025 నుండి రైల్వే టికెట్ ధరలు పెంచనున్నట్టు రైల్వేశాఖ ప్రకటించినది. ప్రస్తుతం పెట్రోలు, డీజిల్, నిత్యావసర వస్తువులధరలు పెరిగిన దృష్ట్యా, రైల్వే టికెట్ ధరల పెంపు సామాన్య ప్రజలకు ఆర్థిక భారం కలిగించే అవకాశం ఉంది. రైల్వేలు ఆదాయాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ, సాధారణ ప్రయాణికులపై భారం తగ్గించే విధంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకించి జనరల్ టికెట్ల ధరలు గణనీయంగా పెరగకూడదు. తక్కువ ఆదాయ గల వర్గాలకు, వృద్ధులకు,విద్యార్థులకు, దివ్యాంగులకు కొనసాగుతున్న రాయితీలు యథావిధిగా ఉండాలి.పెరిగే ధరలకు తగ్గట్లుగా రైల్వే ప్రయాణదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉంది. రైల్వే స్టేషన్లలో శుభ్రత, కూర్చొనే స్థలాలు, తాగునీటి వసతి, లైటింగ్, సమాచార బోర్డులు వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## విద్యావ్యవస్థల పట్ల చిన్నచూపు

యువతకు ఉద్యోగ, ఉపాధులు కల్పన చేయలేకపోతున్న ప్రభుత్వాలు తమ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు విద్యావ్యవస్థ పట్ల చిన్నచూపు చూస్తున్నాయి. విశ్వవిద్యాలయాల్లో సైతం మౌలిక సదుపాయాలు కల్పించడంలోను, కొరతపడ్డ ఆచార్యులు నియామకాల్లోను పూర్తిగా నిర్లక్ష్య వైఖరినే ప్రదర్శిస్తున్నాయి. చాలా చింతించవలసిన విషయం ఇది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ప్రేమను కొత్తగా ఒక కోర్సుగా ప్రవేశపెట్టి యువతతో, వారి బలహీనతలతో ఆడుకోనారంభించాయి. ఏది మంచో, ఏది చెడో గ్రహించజాలని అమాయకమైన యువత ముందు కల్పనలు సృష్టించి వారిన ఊహాప్రపంచలో విహారింపచేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

## ఆధిపత్యధోరణి పనికిరాదు

ఉక్రెయిన్ యుద్ధం కావొచ్చు ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధం కావొచ్చు. బలమైన ఆర్థిక వ్యవస్థలు అని చెప్పుకున్న దేశాలు తోక ముడిచాయి ఎందుకని ఉక్రెయిన్‌తో వారికి నిత్యావసరాల అవసరం ఉంది.ఈయుద్ధాలు ఇలాగే కొనసాగితేఆర్థిక మాంద్యాలు, ధరల పెరుగుదలలు, సరఫరా వ్యవస్థలు దెబ్బతినడం అన్నింటికీ మించి మానవ హననం జరుగుతుంది. నేడు చిన్న దేశాలు పెద్ద దేశాలకు భయపడడంలేదు. ఇక ఎంత మాత్రం ఆధిపత్య ధోరణి పనికి రాదు.

-భారత అవినాష్, జనగామ

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సరిహద్దు ఉద్రిక్తతల కట్టడికి కొత్త ఫార్ములా

**4 అంశాలతో రూపొందించిన భారత్**

**రక్షణమంత్రి రాజ్‌నాథ్ చైనా రక్షణమంత్రితో భేటీ**



**బీజింగ్,జూన్ 27:** భారత్–చైనాల సరిహద్దు ఉద్రిక్తతల సమస్యలు పరిష్కారం కోసం ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నాలుగు అంశాల ఫార్ములాను ప్రతిపాదించారు. 2024లో కుదిరిన బలగాల ఉపసంహారణకు కట్టుబడి ఉండటం, ఉద్రిక్తతలను తగ్గించేందుకు నిరంతర ప్రయత్నాలు, సరిహద్దుల గుర్తింపు నిర్ధారణ లక్ష్యాలను సాధించేందుకు చర్యలు విభేదాలను తొలగించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతంచేసే దిశగాప్రత్యేక ప్రతినిధుల వ్యవస్థను కొనసాగించడం వంటి నాలుగు అంశాలతో రాజ్‌నాథ్ ఈప్రణాళికను సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా పాక్‌ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం అంశాన్ని కూడా రాజ్‌నాథ్ ప్రస్తావించారు. ఉగ్రవాదాన్ని అడ్డుకునేందుకే తాము ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టామని చైనా రక్షణమంత్రి మంత్రి డాంగ్‌జన్‌తో ఆయన చెప్పారు. తన భేటీకి సంబంధించిన చిత్రాలను ఆయన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. చైనా రక్షణమంత్రితో జరిగిన సమావేశం ఫలప్రదం అయిందన్నారు. ఆరేళ్ల తర్వాత కైలాస మానస సరోవర యాత్రనుచైనా పునఃప్రారంభించడంపై ఆయన ఆనందం వ్యక్తంచేసారు. ఈ సందర్భంగా బీహార్‌ప్రత్యేక మదుబని పెయింటింగ్‌ను చైనా మంత్రికి రాజ్‌నాథ్ కానుకగా అందించారు. షాంఘై సహకార సంస్థ సభ్యదేశాల రక్షణమంత్రుల సదస్సులో పాల్గొనేందుకు రాజ్‌నాథ్‌చైనాలోపర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సదస్సు అనంతరం ఆయన మాట్లాడుతూ జాయింట్ డాక్యుమెంట్‌లో పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం, పహల్గాం ముష్కరదాడులను మచ్చుకైనా ప్రస్తావించకపోవడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. ఉమ్మడిప్రకటనపై సంతకం చేసేందుకు నిరాకరించారు. దీనితో సంయుక్త ప్రకటన లేకుండానే చర్చలు ముగిసాయి.గత డిసెంబరులోనే భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్ బీజింగ్‌లో పర్యటించారు. అక్కడ ఉన్న భద్రతా సలహాదారు విదేశాంగమంత్రి ప్రత్యేకప్రతినిధి వాంగ్ యీతో చర్చలు జరిపి సరిహద్దు సమస్య లపైనే ఎక్కువ ఫోకస్ పెంచారు. ఆ తర్వాత చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని నరేంద్ర మోడీ 2023అక్టోబరులో కజాన్‌లో జరిగిన సదస్సులో కలిసి చర్చలు జరిపారు.

దేశ్‌పాంగ్, డెమ్‌చోక్‌ల నుంచి బలగాల ఉపసంహారణకు అంగీకరించిన రెండురోజుల తర్వాతనే వీరి భేటీ అప్పట్లో జరి గింది.ఇదిలా ఉండగా చైనాలోని క్వింగ్డావ్ నగ రంలో జరిగిన షాంఘైసహకారసంస్థ సభ్యదేశాల రక్షణ మంత్రుల సమావేశానికి హాజరయిన ఇతర దేశాలు ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్, తజకిస్తాన్, భారత్‌లతో వేరువేరుగా చైనా రక్షణమంత్రి డాంగ్‌జంగ్ అంతర్జాతీయ భౌగోళిక, ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపారు.




# పంజాబ్‌లో భారీ ఉగ్ర కుట్ర భగ్నం

## పోలీసుల ఆపరేషన్‌లో మైనర్ సహా ముగ్గురి అరెస్టు

### గ్రెనేడ్లు, మందుగుండు సామగ్రి స్వాధీనం

**చండీగఢ్, జూన్ 27:** పాకిస్థాన్ ఐఎస్ఐ సహకారంతో భారీ ఉగ్రకుట్రకు జరిగిన ప్లాన్‌ను పంజాబ్ పోలీసులు శుక్రవారం భగ్నం చేశారు. టెర్రల్ మాడ్యూల్ ఆట కట్టించారు. ఉగ్ర కుట్రకు పన్నాగం పన్నిన ఒక మైనర్‌సహా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. వీరిని బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్(బికెఐ)కు చెందిన వారిగా గుర్తించారు.భారీ ఉగ్రకుట్రను భగ్నం చేయడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడగలిగామని పంజాబ్ డిజిపి గౌరవ్‌యాదవ్ తెలిపారు. అమృతసర్‌లో లక్షిత హత్యలు, పోలీసుస్టేషన్ లపై దాడులకు ఈ టెర్రల్ మాడ్యూల్ ప్లాన్ చేసినట్లు చెప్పారు. 'ఇంటెలజెన్స్ సమాచా రంతో రాష్ట్ర ప్రత్యేక ఆపరేషన్ సెల్ ఆపరేషన్ నిర్వహించింది. పాక్ ఐఎస్ఐ సహకారం కలిగిన బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ టెర్రర్ మాడ్యూల్‌ను విజయవంతంగా పట్టుకున్నాం. యుకెకు చెందిన నిషాన్‌సింగ్, పాకిస్థాన్‌కు చెందిన టెర్రరిస్టు హర్విందర్ రిండాలు దీనిని ఆపరేట్ చేస్తున్నారు. బికెఐతో అసోసియేషన్ కలిగిన ఒక జువనైల్, మరో ఇద్దరిని అరెస్టు చేశాం' అన డిజిపి తెలిపారు.ఈ ఆపరేషన్‌లో రెండు హ్యాండ్ గ్రెనేడ్లు, ఒక పిస్తోలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని డిజిపి చెప్పారు. పట్టుబడిన ఇద్దరిని అమృతసర్ రూరల్‌కు చెందిన సెహజ్‌పాల్‌సింగ్, విక్రమ్‌జిత్ సింగ్‌గా గుర్తించామని, మరో జువైనల్ కూడా ఉన్నాడని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత, పేలుడు పదార్థాల చట్టంలోని వివిధ సెక్షన్ల కింద మోహాలి పోలీస్ స్టేషన్‌ను ఎఫ్ఐఆర్ నమోదైం దన్నారు. రాష్ట్రంలో టెర్రల్ నెట్‌వర్క్‌ను విచ్ఛిన్నం చేసి, సంస్థాగత నేరాలను నిర్మూలించడం ద్వారా శాంతి, సామరస్య స్థాపనకు పంజాబ్ పోలీసులు కృతనిశ్చయంతో ఉన్నారని వివరించారు. దీనికి ముందు ఏప్రిల్‌లో పంజాబ్ పోలీసులు ఐఎస్ఐ సహకారం సహకారం ఉన్న ఖలిస్థాన్ టెర్రర్ మాడ్యూల్‌కు చెందిన 13 మందిని అరెస్టు చేశారు. రెండు రాకెట్ ప్రొపెల్డ్ గ్రెనేడ్‌లు, రెండు హ్యాండ్ గ్రెనేడ్లు, ఐఇడిలు, ఆర్‌డిఎక్స్, ఇతర మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.



# మా విధుల్లో 80% ప్రాధాన్యేతర పనులకే

## లింక్డ్ఇన్‌లో సీనియర్ ఐఎఎస్ సుదీర్ఘ పోస్టు

**జైపూర్,జూన్ 27:** భారత పరిపాలనా వ్యవస్థలో కీలకమైన ఐఏఎస్ అధికారుల పనితీరుపై ఓ సీనియర్ అధికారి చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఐఏఎస్ అధికారులు తమ పని సమయంలో 80శాతానికి పైగా తమ విభాగానికి ఏమాత్రం సంబంధం లేని పనులకే కేటాయించాల్సి వస్తోందని రాజస్థాన్ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి అజితాభ్ శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిపాలనా సంస్కృతిపై ఆయన చేసిన ఈ విమర్శలు బ్యూరోక్రసీలో అంతర్గత చర్చకు దారితీశాయి. రాజస్థాన్ కేడర్‌కు చెందిన 1996 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన అజితాభ్ శర్మ, ఇటీవల ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన తన లింక్డ్ఇన్ ఖాతాలో ఓ సుదీర్ఘ పోస్టు పెట్టారు. "మా పనిలో 80 శాతానికి పైగా సమయం అన్ని శాఖల అధికారులు హాజరయ్యే సాధారణ సమావేశాలు, మానవ వనరుల సమస్యలు, కోర్టు కేసులు, సమాచార హక్కు చట్టం కింద వచ్చే దరఖాస్తులు, పత్రికల్లో వచ్చిన వార్తలకు జవాబులు ఇవ్వడం, సాధారణ ఉత్తర ప్రత్యుత్తరాలు, వివిధ రకాల నివేదికలు తయారు చేయడానికే సరిపోతోంది. నేను దీనిని నాన్‌కోర్ వర్క్ (ప్రధానంకాని పని) అని పిలుస్తానని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. పరిపాలనలో అన్ని పదవులు, బాధ్యతలు ఒకే రకమైన సవాళ్లతో కూడుకున్నవి అనే వాదనను ఆయన తోసిపుచ్చారు. ఐఏఎస్‌లో అన్ని బాధ్యతలు ఒకే స్థాయిలో ఉంటాయన్న ఆలోచనతో నేను ఎప్పుడూ ఏకీభవించలేను. బహుశా మనం పనిచేసే పరిపాలనా సేవల సాధారణ స్వభావం వల్ల ఈ అభిప్రాయం ఏర్పడి ఉండవచ్చని ఆయన విశ్లేషించారు. ఈ రకమైన ఆలోచనావిధానం వల్ల అధికారులు తమ శాఖాపరమైన లక్ష్యాలపై దృష్టి సారించలేకపోతున్నారని, కేవలం పరిపాలనాపరమైన లాంఛనాల్లో చిక్కుకుపోతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.


# న్యాయవిద్యార్థినిపై అత్యాచారం కేసులో

# ముగ్గురు అరెస్టు, వీరిలో ఒకరు టిఎంసివిపి కార్యదర్శి



**కోల్‌కత్తా,జూన్ 27:** దక్షిణ కోల్‌కత్తా లాకళాశాల విద్యార్థిని అత్యాచారంకేసుకు సంబంధించి ఇప్పటివరకూ ముగ్గురిని అరెస్టుచేసినట్లు పోలీసులు వెల్లడించారు. కస్బాలో ఉన్న లాకళాశాల విద్యార్థినిని క్యాంపస్‌లోనే మూకుమ్మడి అత్యాచారం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. రాత్రి 7.30 గంటలనుంచి 10.50 గంటలమధ్య ఈ అకృత్యం నడిచిందని అన్నారు. ఫిర్యాదుల ఆధారంగానే ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసారు. వీరిలో ఒకరు లాకళాశాల మాజీ విద్యార్థి, మరో ఇద్దరు ఇదే సంస్థలో థర్డ్ సెమిస్టర్ చదువుతున్నవారు కావడం గమనార్హం. నిందితుల్లో ఇద్దరిని గురువారం సాయంత్రం అరెస్టుచేస్తే మూడో వ్యక్తిని అర్ధరాత్రివేళలో అరెస్టుచేసినట్లు చెప్పారు. పోలీసులు మనోజిత్ మిశ్రా(31) మొదటి ముద్దాయి అని తెలిపారు. జైబ్ అహ్మద్(19), ప్రమిత్ ముఖోపాధ్యయ్(20)లు మిగిలిన ఇద్దరు నిందితులని తెలిపారు. మిశ్రా టిఎంసి విద్యార్థి విభాగంలో కొనసాగుతున్నట్లు కూడా తేలింది. దీనితో ఈ సంఘటనకు రాజకీయ రంగు కూడా పులుముకుంది. దక్షిణ కోల్‌కత్తా జిల్లాకకు తృణమూల్‌విద్యార్థి విభాగం ఆర్గనైజేషనల్ కార్యదర్శి అని ఫేస్‌బుక్ ప్రొఫైల్‌లో పెట్టుకున్నాడు. అంతేకాకుండా ఆలిపూర్‌కోర్టులో క్రిమినల్ లాయర్‌గా ప్రాక్టీసుచేస్తున్నట్లు తేలింది. టిఎంసిపి రాష్ట్ర అధ్యక్షుడు తృణంకూర్ భట్టాచార్య మాట్లాడుతూ ఎవరు మా విభాగంనుంచి ఈ సంఘటనలో ప్రమేయం ఉందని తేలినా మేం కఠిన చర్యలకు డిమాండ్‌చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతం ఆరోపణలున్న వ్యక్తి మా విభాగంతో ఎలాంటి సంబంధంలేదని ఈ ఆరోపణలు నిజమైతే టిఎంసిపి నూరుశాతం న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు డిమాండ్ చేస్తుందన్నారు. బెంగాల్ ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి మాట్లాడుతూ ఇది కేవలం నేరం మాత్రమే కాదని, విద్యాసంస్థల్లో టిఎంసి నేతల అవినీతి, అక్రమ కార్యకలాపాలు ఎలా ఉన్నాయో తెలియచేస్తోందన్నారు. ఇలాంటి అకృత్యాలను విద్యాసంస్థల్లోకి అనుమతించకూడదని సమాజానికి సిగ్గుచేటని అన్నారు. తృణమూల్ విద్యార్థి నాయకులు పదేపదే ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. అరెస్టు చేసిన ముగ్గురునీ ఆలిపోర్ కోర్టులో హాజరు పరిచారు. 14 రోజుల పోలీస్ కస్టడీకి కోరితే కోర్టు వారిని మంగళవారం వరకూ పోలీస్ కస్టడీకి ఆదేశించింది. కోల్‌కత్తా మేయర్ ఫిర్హాద్ హాకీమ్ మాట్లాడుతూ పోలీసులను సమగ్ర నివేదిక కోరామని ఆ తర్వాతే స్పందిస్తామని చెప్పా రు. ఏడాదిక్రితమే రాధాగోవిందకర్ వైద్యకళాశాల ఆసుపత్రిలో పిజిమెడికోపై అత్యాచారం జరిగిన సంఘటన తర్వాత మళ్లీ ఇలా లా విద్యార్థిని సామూహిక అత్యాచారానికి గురైంది.

# విద్యుత్‌సరఫరా లేదని ఫిర్యాదు చేస్తే చావబాదిన సెక్యూరిటీ సిబ్బంది



**గ్రేటర్‌నోయిడా,జూన్ 27:** విద్యుత్‌సరఫరా ఎందుకులేదని నిలదీసిన పాపానికి ఒక రెసిడెంట్‌కాలనీ వాసులను సెక్యూరిటీ గార్డులు, మెయింటెనెన్స్ సిబ్బంది లాఠీలతో చితక్కొట్టిన సంఘటన నోయిడా ఎకోవిలేజ్‌వన్ సొసైటీలో చోటుచేసుకుంది. ఈఘటనకు సంబంధించిన విడియోలు వైరల్ కావడంతో పోలీసులు వెంటనే స్పందించి సెక్యూరిటీ గార్డులు, మెయింటెనెన్స్ సిబ్బందిలో నలుగురిని అరెస్టులు చేసారు. గంటలకొద్దీ హౌసింగ్‌కాలనీలో విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో కాలనీ వాసులు నిరసన తెలిపారు. మెయింటెనెన్స్ స్టాఫ్‌వద్దకు ఫిర్యాదులు చేసేందుకువెళ్లారు. ఆ తర్వాత వారు సరైన వివరాలు ఇవ్వడకపోవడం ఆపై ఉభయులు వాగ్వాదాలకు దిగడం రానురాను ఇది మరింత తీవ్రతరం కావడంతో సెక్యూరిటీ గార్డులు, మెయింటెనెన్స్‌స్టాఫ్ జాయింట్‌గా కాలనీ వాసులపై దాడులకు దిగారు. వారి వద్ద ఉన్న కర్రలతో వారిని కొడుతూ వారిని తరిమికొట్టారు. అంతేకాకుండా కొందరు సిబ్బంది అయితే దొరికినవారిని దొరికినట్లుగా చితక కొట్టారు. కాలనీలో విద్యుత్ సరఫరా మూడు గంటలపాటు నిలిచిపోయింది. మెయింటెనెన్స్ సిబ్బంది మేంచేస్తున్న కాల్స్‌ను కూడా తీసుకోవడం లేదని కాలనీ వాసులు ఫిర్యాదులుచేసారు. సెంట్రల్ నోయిడా డిసిపి శక్తిమోహన్ అవస్థి మాట్లాడుతూ సమాచారం అందిన వెంటనే తమ సిబ్బంది సంఘటన ప్రాంతానికి చేరుకుని నలుగురిని అరెస్టు చేసారని తెలిపారు. వారు రవీంద్ర, సోహిత్, సచిన్ కుంతాల్, విపిన్ కసానాలుగా గుర్తించినట్లు తెలిపారు.

# వరదల్లో కొట్టుకుపోయిన ఐదు మృతదేహాలు వెలికితీత

## హిమాచల్‌లో కుంభవృష్టి, భారీగా వరదలు



**సిమ్లా,జూన్ 27:** హిమాచల్‌ప్రదేశ్‌లోని కంగ్రా, కుల్లూ వ్యాలీల్లో సంభవించిన ఆకస్మిక వరదల్లో కొట్టుకుపోయిన వ్యక్తుల ఆచూకీ గాలింపుచేస్తున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఐదు మృతదేహాలను వెలికితీసాయి. ఉరుములు మెరుపులతోపాటు కుంభవృష్టి సంభవించడంతో కాంగ్రా, కుల్లు జిల్లాల్లో భారీ ఎత్తున ప్రవాహం కాలనీలను ముంచెత్తింది. హైడ్రోప్రాజెక్టుకు సైతం వరదలు సంభవించడంతో కొంత వరదనీటిని బయటికి వదిలివేయాల్సి వచ్చింది. ఇప్పటికీ ముగ్గురు ఆచూకీ తెలియాల్సి ఉంది. కుల్లుజిల్లాలోని రెహ్లా బిహాల్‌నుంచి మిస్ అయిన ముగ్గురు వ్యక్తుల ఆచూకీ కోసం విస్తృత గాలింపు జరుపుతున్నారు. ఛాంబాజిల్లాలో గాలింపు బృందాలు సమీపంలోని అటవీప్రాంతంనుంచి 13 మంది చిక్కుకున్నట్లు తేలింది. వారిలో ఐదుగురు కొండలవైపు పరుగులుతీసారు. మిగిలిన వారు వరదనీటిలో కొట్టుకునిపోయినట్లు తేలింది. వరదలు వస్తున్నాయని పెద్దగా అరుస్తూ ముందునుంచే ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని అందువల్లనే లోతట్టుప్రాంతాల వాసులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లగలిగారని దయా కృష్ణన్ అనే కార్మికుడు తెలిపాడు. ప్రాజెక్టువద్ద పనులను వరదల కారణంగా సస్పెండ్‌చేసారని అందువల్ల అందరం సురక్షిత ప్రాంతాలకువెళ్లిపోయామన్నారు. కొందరు తాత్కాలిక షెడ్లలోనే బసచేస్తున్నారని, మనుని ఖాడ్ వంటి సమీప డ్రైన్లనుంచి వరదనీటిని వదిలివేసారని, ఈ నీటిలోనే కొందరు కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. ఎస్డీఆర్ఎఫ్ కమాండెంట్ బల్జీందర్‌సింగ్ మాట్లాడుతూ ప్రాజెక్టుసైట్‌నుంచి కొట్టుకుపోయినవారి ఆచూకీకోసం చూస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే ధర్మశాల బిజెపి ఎమ్మెల్యే ఉధీర్‌శర్మ ఈ వరదప్రాంతాల వాసులకోసం షెల్టర్లను ఏర్పాటుచేసామని అందువల్ల ఎవ్వరూ కూడా పరుగులు తీసే అవసరం లేదని వెల్లడించారు.

# సిఎం కాన్వాయ్ కార్లలో డీజిల్‌కు బదులు నీళ్లు!



**భోపాల్, జూన్ 27:** రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్వాయ్‌లోని 19 కార్లు ఉన్నట్లుండి ఒకేసారి ఆగిపోయాయి. దీంతో గందరగోళం తలెత్తింది. అనుమానం వచ్చిన సిబ్బంది ఆ వాహనాల డీజిల్ ట్యాంక్‌లను తెరిచి చూడగా అందులో నీళ్లు ఉండటంతో వారంతా షాక్ అయ్యారు. డీజిల్‌లో నీళ్లు కలిపి ఏకంగా సిఎం కాన్వాయ్‌నే బురిడీ కొట్టించిన ఘటన మధ్యప్రదేశ్‌లో చోటు చేసుకుంది. రాట్లాంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ గురువారం రాత్రి రోడ్డు మార్గంలో బయల్దేరారు. మార్గమధ్యంలో దోసిగావ్ అనే ప్రాంతంలో ఉన్న శక్తి ఫ్యూయెల్ పెట్రోల్ పంప్ వద్ద సిఎం కాన్వాయ్‌లోని వాహనాలన్నింటికి సిబ్బంది డీజిల్ కొట్టించారు. ఆ తర్వాత కొద్ది దూరం ప్రయాణించగానే వాహనాలన్నీ ఒక్కొక్కటిగా ఆగిపోయాయి. ముందుకు కదలకుండా మొరాయించడంతో ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. దీంతో సిబ్బంది తోసుకుంటూ వాటిని రోడ్డుపక్కకు తీసుకెళ్లారు. సిఎం కాన్వాయ్ ఆగిందన్న సమాచారం రాగానే స్థానిక యంత్రాంగం హుటాహుటిన అక్కడికి చేరుకుంది. వాహనాలు ఎందుకు బ్రేక్‌డౌన్ అయ్యాయని తెలుసుకునేందుకు వారంతా తీవ్రంగా శ్రమించారు. చివరకు డీజిల్ ట్యాంక్ తెరిచి చూడగా అందులో నీళ్లు కనిపించాయి. వాహనాల్లో నింపిన డీజిల్‌ను బయటకు తీయగా సగానికి సగం అందులో నీరు కలిపినట్లుగా ఉంది. డీజిల్‌ను కల్తీ చేసినట్లు గుర్తించిన అధికారులు వెంటనే ఆ పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి తనిఖీ చేశారు. ఆ బంక్‌లో డీజిల్ కొట్టించుకున్న ఇతర వాహనదారులు కూడా ఇదే విధమైన ఫిర్యాదులు చేయడంతో వెంటనే సంబంధిత అధికారులు రంగంలోకి దిగారు. పెట్రోల్ పంప్‌ను తనిఖీ చేసి కల్తీని నిర్ధారించారు. ఆ బంక్‌ను సీజ్‌చేసి ఘటనపై దర్యాప్తు చేపట్టారు. సిఎం ప్రయాణం కోసం ఇండోర్ నుంచి మరో వాహనశ్రేణిని తెప్పించినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు.

# మహాకూటమి సిఎం అభ్యర్థిగా ఆర్జేడి అధినేత తేజస్వియాదవ్..

## తేల్చిచెప్పిన కాంగ్రెస్ నేత కన్హయ్యకుమార్



**న్యూఢిల్లీ,జూన్ 27:** మహాఘటబంధన్ నుంచి బీహార్‌ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వియాదవ్ ఉంటారని అందులో ఎలాంటి అనుమానం లేదని కాంగ్రెస్ నాయకుడు కన్హయ్యకుమార్ ప్రకటించారు. మా కూటమికి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసే సంఖ్యాపరమైన సీట్లు లభిస్తాయన్నారు. బిజెపికి ఛాన్స్‌రాగానే ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను మార్చి తమ పార్టీ నేతను సీఎం కుర్చీలో కూర్చోబెడుతుందని అన్నారు. ముందు ప్రాంతీయ పార్టీ మద్దతు తీసుకుంటుందని, రానురాను ఆ పార్టీని తరిమేస్తుందని, ఇక రానున్న కాలంలో నితీష్‌కు, ఆయన పార్టీకి అదే గతిపడుతుందని హెచ్చరించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు అనివార్యమని, ప్రజలు మార్పు కోరుతున్నారని, ఖచ్చితంగా ఈ సారి మహాకూటమి గెలుస్తుందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఆపరేషన్ సింధూర్ అస్త్రంగా వాడినా ప్రజలు స్వాగతించరని, సింధూర్ ఒక దేశ భద్రతకు సంబంధించిన అంశమని, ఎన్ని కల్లో రాజకీయం చేయకూడదన్నారు. సీనియర్లనున నిర్లక్ష్యంచేస్తున్నారన్న విమర్శలపై కన్హయ్యకుమార్ స్పందిస్తూ ఒక కారునే తీసు కోండి క్లచ్ తోపాటు బ్రేక్, వెనుక అద్దం కూడా ముఖ్యమని అదిచోదక శక్తిఉన్నవాడే నాయ కుడవుతాడని అన్నారు. వికాస్‌సీల్ ఇన్‌సాన్‌పార్టీ మహాకూటమిలో భాగస్వామి అని ప్రతి ఒక్కరు కీలకపాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. కూటమిలోని అన్ని పార్టీలో అసెంబ్లీలోని 243 సీట్లకు కూడా పోటీ చేయవచ్చని కాంగ్రెస్ పార్టీకూడా పోటీ చేస్తుందన్నారు. ఆర్జేడి, కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, సహాని పార్టీ కూడా ఎన్నికల్లో పోటీచేస్తుందని స్పష్టంచేసారు. ఈపార్టీలన్నీ సమిష్టిగా 243 స్థానాల్లో ఉంటాయన్నారు. ఎవరికి భారీస్థాయి మెజార్టీ వస్తుందో రాష్ట్ర బాధ్యతలు వారికే వెళతాయని కుమార్ అన్నారు. ఆర్జేడి ఎక్కువస్థానాల్లో పోటీచేస్తుందని, ఎక్కువ సీట్లు గెలుస్తుందని, అందువల్ల సీఎం పదవి అడిగే హక్కు వారికి ఉంటుందని అందులో ఎలాంటి సందేహంలేదన్నారు. ఎటొచ్చీ ఎన్డీయేలోనే సందేహం వస్తోందని సీఎం అభ్యర్థిగా నితీష్ ఉంటారా లేక బిజెపి నాయకుడెవరైనా ఉంటారా అన్నది ఎన్డీయే తేల్చిచెప్పలేకపోతోందని విమర్శించారు.ప్రశాంత్‌కిశోర్ జనసురాజ్‌పార్టీపై మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ పోటీచేసే హక్కు ఉంటుందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలు రానున్న అక్టోబరులో జరిగే అవకాశం ఉన్నందున బీహార్‌ప్రజలు ఈసారి మార్పును కోరుతున్నారన్నారు.



# కనీసం ముగ్గురిని కనాలి

## టెస్లా సిఇఒ ఎలాన్‌మస్క్ సందేశం

**వాషింగ్టన్,జూన్ 27:** పిల్లలను కనే అవకాశం ఉన్నవాళ్లు కనీసం ముగ్గురిని కనాలని టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ కోరారు. అమెరికాలో జననాలరేటు తగ్గుతుండటంపై మస్క్ ఆందోళన వ్యక్తంచేశారు. పలు కారణాల వల్ల ప్రపంచవ్యాప్తంగా జననాల రేటు తగ్గుతున్నదని, దాన్ని నివారించాలంటే సంతానం కనగలిగిన వాళ్లు కనీసం ముగ్గురికి జన్మనివ్వాలని సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. ప్రపంచదేశాల్లో తగ్గుతున్న జనాభా స్థాయిలను నిలబెట్టడానికి మహిళలు సగటున ముగ్గురు పిల్లలను కనాలని ఇటీవల ఫార్చ్యూన్ నివేదిక పేర్కొన్నది. దాన్ని ఉటంకిస్తూ మస్క్ తాజా పోస్టు చేశారు. ఈ నివేదిక ప్రకారం ధనిక దేశాలైన అమెరికా, ఇటలీ, జపాన్ తదితర దేశాల్లో జననాలరేటు ప్రతి ఏడాది తగ్గుతోందని, దాంతో జనాభా క్రమంగా పడిపోతోందని నిపుణులు పేర్కొన్నారు. దీనిని నివారించాలంటే సంతానం కనగలిగే మహిళలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని సూచించారు. అమెరికా లాంటి దేశాల్లో జననాలరేటు తగ్గుతుండటం వల్ల వారి నాగరికత పతనమయ్యే ప్రమాదం ఉందని మస్క్ హెచ్చరించారు. తన మాటలను నమ్మకపోతే మరో 20ఏళ్లు వేచి చూడాలని రాసుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా తగ్గుతున్న జనాభాపై ఐక్యరాజ్యసమితి జనాభా నిధి సైతం ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల యూఎన్ఎఫ్‌పీఏ విడుదలచేసిన నివేదిక ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తిరేట్లు క్రమంగా తగ్గుతున్నట్లు వెల్లడించింది.

# విమానప్రమాద బాధితుల కోసం రూ.500 కోట్లతో ప్రత్యేక ట్రస్టు

## టాటాసన్స్ బోర్డు కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,జూన్ 27:** ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద బాధితులను ఆదుకునేందుకు టాటా గ్రూప్ కీలక నిర్ణయం తీసుకుంది. బాధిత కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఏకంగా రూ. 500 కోట్లతో ఒక ప్రత్యేక ట్రస్ట్‌ను ఏర్పాటు చేయాలని టాటా సన్స్ బోర్డు నిర్ణయించింది. అంతేగాక ఈ తీవ్రమైన సంక్షోభ సమయంలో ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాలను టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ స్వయంగా పర్యవేక్షించనున్నారు. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ ప్రతిపాదనను ముందుకు తెచ్చినట్లు ఎకనామిక్ టైమ్స్ కథనం పేర్కొంది.ఈ ట్రస్ట్ ఏర్పాటుకు రూ. 500 కోట్లు కేటాయించాలని బోర్డును అనుమతి కోరారు. ఈ నిధులతో 271 బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించనున్నారు. దీంతో పాటు క్షతగాత్రుల వైద్య ఖర్చులు, ప్రమాదం జరిగిన సమీపంలో దెబ్బతిన్న మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, విమాన శకలాల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చడం వంటి పనులను ఈ ట్రస్ట్ చేపట్టనుంది. మిగిలిన మూల నిధిని బాధిత కుటుంబాల దీర్ఘకాలిక అవసరాల కోసం వినియోగించాలని భావిస్తున్నారు. త్వరలోనే ఈ ట్రస్ట్‌ను అధికారికంగా రిజిస్టర్ చేసి, దేశ, విదేశాల్లోని బాధితుల కుటుంబాలకు నేరుగా సహాయం అందించే ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి టాటా మోటార్స్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్ఓ) పీబీ బాలాజీ నేతృత్వం వహిస్తారు.

ఈ విమాన దుర్ఘటనను టాటా యాజ మాన్యం అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. సంస్థకు ఇది పెనుసవాలుగా మారడంతో ఛైర్మన్ చంద్రశేఖరన్ స్వయంగా రంగంలోకి దిగారు. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రత, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటి కీలక అంశాలను ఆయన నేరుగా పర్యవేక్షిస్తారు. తమ సంస్థలు కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా బాధ్యతలు తీసుకోవడం టాటా గ్రూపులో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. 1989లో టాటా స్టీల్‌లో జరిగిన అగ్నిప్రమాదం సమ యంలో జేఆర్‌డీ టాటా, 26/11 తాజ్ హోట ల్‌పై ఉగ్రదాడి జరిగినప్పుడు రతన్ టాటా స్వయంగా వ్యవహారాలను పర్యవేక్షించారు. ఆ దాడి తర్వాత కూడా బాధితుల కోసం టాటా గ్రూప్ ఒక ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి, ఉద్యోగుల కుటుంబాలకు దీర్ఘకాలం పాటు అండగా నిలిచింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో చంద్రశేఖరన్ ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యారు.

# జగన్నాథ రథయాత్రలో భక్తులపైకి గజరాజులు..

## గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘటన!

**గాంధీనగర్, జూన్27:** దేశవ్యాప్తంగా జగన్నాధుడి ఆలయాల్లో రథయాత్రకు సంబంధించిన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఓఆలయంలో జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తుండగా అపశ్రుతి చోటుచేసుకుంది. రథయాత్రలో ఊరేగింపుగా వచ్చిన మూడు ఏనుగులు ఒక్కసారిగా అదుపుతప్పి భక్తుల పైకి దూసుకురావడంతో తోపులాట జరిగింది. ఏనుగులు తమ పైకి రావడంతో తీవ్ర భయాందోళనకు గురైన భక్తులు వాటి నుంచి తప్పించుకోవడానికి పరుగులు తీయడంతో ఆ ప్రాంతంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలో పలువురు భక్తులు గాయపడినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. అయితే కొంతసే పటికి పరిస్థితిని అదుపుచేయడంతో రథయాత్రను తిరిగి కొనసాగించినట్లు తెలిపారు. ఉదయం 10 గంటల సమయంలో జగన్నాథ రథయాత్ర ఊరేగింపు అహ్మదాబాద్‌లోని ఖాదియా ప్రాంతం గుండా వెళుతుండగా ఒక్కసారిగా ఏనుగులు అదుపు తప్పాయన్నారు. ఈ వేడుకల్లో ఎటువంటి అసాధారణ ఘటనలు జరగకుండా ఉండేందుకు నగరం అంతా దాదా పు 23,800 మంది భద్రతా సిబ్బందిని మోహా రించినట్లు అధికారులు పేర్కొన్నారు. 16 కిలో మీటర్ల మేర జరిగే రథయాత్రను వీక్షించేందుకు సుమారు 15లక్షల మందిభక్తులు పాల్గొనే అవ కాశం ఉన్నట్లు తెలిపారు.

# ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు



**న్యూఢిల్లీ,జూన్ 27:** దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ రోజు ఉదయం తీవ్ర కలకలం రేగింది. ఎయిర్ ఇండియా విమానంలో బాంబు ఉందంటూ వచ్చిన ఓ బెదిరింపుతో అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే అప్రమత్తమై విస్తృత తనిఖీలు చేపట్టగా, అది బూటకపు బెదిరింపని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే ఢిల్లీ విమానాశ్రయంలోని టెర్మినల్ 3 వద్ద ఉన్న ఎయిర్ ఇండియా విమానంలోని క్యాబిన్‌లో సిబ్బందికి ఓ టిష్యూ పేపర్ లభించింది. దానిపై ఎయిర్ ఇండియా 2948 లో బాంబు ఉందని రాసి ఉండటాన్ని గమనించిన సిబ్బంది, వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఈ బెదిరింపు సందేశంతో విమానాశ్రయ భద్రతా అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించి, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. ప్రయాణికుల లగేజీతో పాటు విమానంలోని ప్రతి అంగుళాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. గంటల తరబడి సాగిన ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు గానీ, అనుమానాస్పద వస్తువులు గానీ లభించలేదు. దీంతో ఇది ఎవరో ఆకతాయిలు చేసిన పనిగా అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, టిష్యూ పేపర్‌పై సందేశం రాసిందెవరనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు.

# 5 సంవత్సరాలు నిండిన పిల్లలందరిని అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయాలి.



**ఏలూరు, జూన్ 27 ( ప్రభాత వార్త ):** అంగన్వాడీ కేంద్రాల్లోని 5 సంవత్సరాలు నిండిన పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేసేందుకు సిడిపివోలు, యంఇవోలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. జీరో ఎన్రోల్మెంట్ కలిగిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ఐసిడిఎస్ అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీరో నమోదు ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ కేంద్రాల్లోని 5 సంవత్సరాలు నిండిన పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేసేందుకు కృషిచేయాలన్నారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. హేబిటేషన్ లో పిల్లలు లేరని పేర్కొన్న మండల విద్యాశాఖ అధికారులు, సిడిపివోలు, హేబిటేషన్ లో పిల్లలు లేరని ధృవీకరించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. సమావేశంలో ఐసిడిఎస్ పిడి పి. శారద, డిఇఓ యం. వెంకట లక్ష్మమ్మ, మండల విద్యాశాఖ అధికారులు, డిప్యూటీ విద్యాశాఖ అధికారులు, ఐసిడిఎస్ సిడిపివోలు పాల్గొన్నారు.

# ఘనంగా ఏలూరు బార్ అసోసియేషన్ ప్రమాణస్వీకారం మహోత్సవం



**ఏలూరు, జూన్ 27,ప్రభాత వార్త :** ఏలూరు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కోనే సీతారామరావు ఈరోజు బార్ అసోసియేషన్ హాల్ నందు ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ గా నిస్సాంకం కృష్ణారావు, జనరల్ సెక్రెటరీగా నోముల రాముడు, జాయింట్ సెక్రెటరీగా మహమ్మద్ ఇబ్రహీం షరీఫ్ కోశాధికారిగా సీతారామరాజు, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రెటరీగా విజయభాస్కర్, లైబ్రరీ సెక్రెటరీగా కోటారి కృష్ణమోహన్, పుట్ట కనకదుర్గాదేవి, ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. ఎన్నికల అధికారిగా ఎంవి నారాయణరాజు వ్యవహరించారు. నూతనంగా ప్రమాణం చేసిన అధ్యక్ష కార్యవర్గాన్ని తోటి అడ్వకేట్స్ అభిమానులు పూలమాలతో శాలువాలతో అభినందించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు తో పాటు అడ్వకేట్ ఏలూరు వెంకటేశ్వరరావు 50,000 ఏవి నారాయణ 25000 విరాళంగా కోర్టు భవనాల విద్యుత్ సర్వీస్ పునరుద్ధరణకు ఆర్థిక శాఖ అందించారు. అంతకుముందే ఈ సర్వీస్ పునరుద్ధరణకు అధ్యక్షులు కోనే సీతారామరావు లక్ష రూపాయలు ప్రకటించడం జరిగింది అని తెలియజేశారు.



# ఆ సొల్లు ఎక్కేయడం మహా నరకం



**ప్రభాతవార్త నరసాపురం :**
అసలే వానాకాలం.... చేసేవి డ్రైన్ పనులు. ముందు చేయడానికి ప్రణాళిక ఉండదు. అసలు చేయకపోతే మార్కెట్ మహా వరదగా మారుతుంది. తప్పక చేస్తే ఇదిగో ఇలా. డ్రైనలలోంచి తీసినటువంటి సిల్టు అనబడే మురుగు సొల్లు దుర్గంధం. దాన్ని తొలగించడం మహా నరకం. కానీ వర్షం జోరవడంతో కార్మికులకు ఆ నరకం తప్పలేదు.



## అక్రమంగా అమ్ముతున్న వరి విత్తనాలు సీజ్



చాట్రాయి, జూన్ 27, ప్రభాతవార్త : ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా అమ్ముతున్న వరి విత్తనాలను శుక్రవారం ఏలూరు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ మరియు మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో సోమవరం గ్రామంలో సీజ్ చేశారు. చాట్రాయి మండలం సోమవరం గ్రామానికి చెందిన కలవల వెంకటేశ్వర్లు ఇంటి వద్ద అనధికారికంగా విక్రయిస్తున్న వరి విత్తనాలను 40 బస్తాలను సీజ్ చేసినట్లు మండల వ్యవసాయాధికారి శివశంకర్ చెప్పారు. వరి విత్తనాలను సీజ్ చేయటంతో పాటు ఈసీ యాక్ట్ 1955 ప్రకారం 6ఎ గా కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ తనిఖీలలో 54000 విలువగల వరి ధాన్యాన్ని అమ్మకాన్ని నిలుపుదల చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఏవో జి. మీరయ్య, తహసీల్దార్ బి. కన్యాకుమారి పాల్గొన్నారు.

## పట్టణ ఆర్యవైశ్య సంఘం తరపున ఫ్రీజర్ అందజేత



జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త : పట్టణంలో ఎవరైనా మరణించిన సమయంలో ఒకటి రెండు రోజుల వరకు మృతదేహాన్ని భద్రపరచటానికి అవసరమ్మైన బాడీఫ్రీజర్ ను దాతల సహకరణతో పట్టణ ఆర్యవైశ్య సంఘం సమకూర్చింది. ఎల్లప్పుడూ సమాజసేవలో ముందుండే ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరొక పది రోజుల్లో స్వర్గీయ కీ.శే. కొల్లేపర ధనలక్ష్మి కుటుంబ సభ్యులు రెండవ ఫ్రీజర్ ను అందించనున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. అలాగే దసరా సమయానికి 8లక్షల రూపాయలతో కైలాసరథం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కొంతమంది దాతలు విరాళములు ఇవ్వటానికి సుముఖత చూపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళి రాంబాబు, వందనపు వేంకటేశ్వరరావు, టివిఎ రామతారకం,తడికమళ్ళ శ్రీనివాస రావు,దూబగుంట్ల బాపిరాజు, గుళ్ళపూడి శ్రీనివాసరావు, నాగసూరి వసంతకుమార్, మహంకాళి శ్రీనివాసరావు, కొల్లేపర ఆనంద్,ప్రగళ్ళపాటి కాశి తదితరులు పాల్గొన్నారు.


ఆర్.ఓ.సి. నెం. 54/2022/ఎ1 తేది : 27.06.2025

**పురపాలక సంఘ కార్యాలయం నరసాపురం**

**బహిరంగ వేలం నోటీసు**

2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి నరసాపురం పురపాలక సంఘమునకు చెందిన రోజువారీ మార్కెట్లు యందు రుసుములు వసూలు చేసుకొను హక్కులకు సంబంధించి బహిరంగ వేలమును ది.30.06.2025 వ తేది సోమవారం ఉదయం గం.11.00ల లగాయతు సదరు పాటలు పూర్తి అగు వరకూ పురపాలక సంఘ కార్యాలయము నందు శ్రీయుత కమీషనరు వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. వేలము నందు పాల్గొను వారు ముందుగా అందుకు సంబంధించి ధరావత్తు మరియు సాల్వెన్సీ సర్టిఫికెట్ దాఖలు పరచి పాటలయందు పాల్గొనవచ్చును.

| వ.నెం. | గుత్త వివరములు | ముందు చెల్లించవలసిన ధరావత్తు | సాల్వెన్సీ విలువ |
|---|---|---|---|
| 1. | నరసాపురం పురపాలక సంఘంనకు సంబంధించిన రోజు వారి మార్కెట్లు నందు మరియు రోడ్డు మార్జినులందు ఫీజులు వసూలు చేసుకొనే హక్కు, చేపల మార్కెట్తో సహా. | 3,00,000 | 5,00,000 |

**షరతులు :** గెజిట్ నోటిఫికేషన్ నెం. 09, తేది 13.03.2025 గల షరతులకు లోబడి సదరు వేలం పాట యందు పాల్గొనవలెను. సదరు వేలం పాటకు సంబంధించిన ఇతర వివరములు ఆఫీసు పని చేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

**గమనిక :** ప్రకటించిన గెజిట్ నందలి నెం.5 గల షరతు ప్రకారము సాల్వెన్సీ మరియు ఇతర సంబంధిత ఆస్తికి సంబంధించి సబ్ రిజిస్ట్రరు వారు జారీ చేసిన ఎన్ కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) నకలు జతపర్చిదాఖలు పరిచిన వారు మాత్రమే పాటలో పాల్గొనుటకు అర్హులు. పాటలో పాల్గొనుటకు సాల్వెన్సీ విలువ నగదుగా స్వీకరించబడదు. మరియు సాల్వెన్సీ సర్టిఫికెట్స్ బహిరంగ వేలం ముందు రోజు వరకూ మాత్రమే జీరీ చేయబడును. బహిరంగ వేలం జరుగు రోజున సాల్వెన్సీ ధరఖాస్తు స్వీకరించబడదు. లీజుదారుడు గెజిట్ రెట్లు మేరకు ఆశీలు వసూలు చేయవలెను. అట్లుగాక ఎక్కువ రేట్లు వసూలు చేసిన యెడల లీజును రద్దు పరచి తిరిగి వేలం నిర్వహించబడును.

నకలు : అందరి పాట దారులకు
నకలు : ఆఫీసు బోర్డుకు
నకలు : అన్ని ప్రభుత్వ కార్యాలయములకు
నకలు : శ్రీయుత కమీషనర్ వారి టేబులునకు
నకలు : గౌరవ ఛైర్మన్ వారి టేబులునకు

కమీషనర్
నరసాపురం పురపాలక సంఘం


# సూపర్ సిక్స్ పథకాల అమలులో చంద్రబాబు విఫలం

# - కూటమి ప్రభుత్వంపై హరినాథ్ విమర్శ




**చాట్రాయి, జూన్ 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పాలన సంవత్సర కాలం పూర్తి చేసుకున్నా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయటంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందని దీనిపై ప్రజలు నిలదీ యాల్సిన అవసరం ఉందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరినాథ్ డిమాండ్ చేశారు. శు క్రవారం చాట్రాయి ఏరియా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుండా మాటలతో కాలక్షేపం చేస్తోందని చెప్పారు. కేవలం కుర్చీ కోసమే హామీలు ఇచ్చినట్టు స్పష్టమవుతుందని దీనిపై ప్రజలు తిరగబడాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. ప్రజా సమస్యలపై జులై 7న తహసిల్దార్ కార్యాలయం వద్ద ప్రజా ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశానికి ఏలూరుజిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు అధ్యక్షత వహించారు. జులై 9వ తేదీన కార్మిక సంఘాలు చేయి తలపెట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని కోరారు .రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగార్రావు ప్రసంగిస్తూ చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించారు. ఓడ దాటిన తర్వాత బోడి మల్లయ్య అన్న చందంగా ప్రజలకిచ్చినఏ ఒక్క హామీ అమలు చేయకుండా కూటమి ప్రభుత్వంలో ఉన్న జనసేన నాయకుడు పవన్, టిడిపి నాయకుడు చంద్రబాబు బిజెపి నాయకులు పపురందేశ్వరి ప్రజల్ని మోసగించాడని ఆరోపించారు. ఇల్లు లేని వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పొడిగించాలని రోజుకు600 రూపాయలు వేతనం ఇవ్వాలని. డిమాండ్ చేశారు. మైక్రో ఫైనాన్స్ సంస్థలను నిషేధించాలని కోరారు. పోలిట్ బ్యూరో సభ్యులు వీ. శంకర్ ప్రసంగిస్తూ మతోన్మాద ఫాసిస్ట్ శక్తులబుల్డోజర్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బీహార్ రాష్ట్రంలో వామపక్ష ఉద్యమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ అగ్రగామిగా నిలిచిందన్నారు. ఎమర్జెన్సీ పాలన 50 ఏళ్ళు దాటినా ఆనాటి దురాగ తాలు ప్రజలు మర్చిపోలేరన్నారు. 11 ఏళ్ల మోడీ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ రాజ్యమేలు తుంద న్నారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ కలిసి చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ అభివృద్ధికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చాట్ల బాబురావు, వేముల బక్కయ్య,చాట్ల బాబూరావు, కలపాల వెంకటేశ్వరావు, పరికళ కళావతి, బంటు పూజిత, సీతామహాలక్ష్మి, తగరం తిరపతిరావు,హెచ్చు రాజేంద్రప్రసాద్, అబ్బదాసరి సుందరం, విజయకుమార్,ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## వానాకాలం పనులు

**ఏ ప్రభుత్వం అధికారమ్ లోకి వచ్చినా....
వారి దారి వారిదే. నరసాపురం మండలం సరిపల్లి గ్రామంలో సరిపల్లి మురుగు కాలువ తవ్వడం మొదలుపెట్టారు. వానాకాలం పనులు కావడంతో అండలు జారీ తిరిగి మురుగు కాలువలోకి పడుతున్నాయి. మరి ఎందుకు తవ్వుతున్నారు. బిల్లులు కోసమా... అని రైతులు ప్రశ్నిస్తున్నారు.
ప్రభాతవార్త నరసాపురం**



## మామిడిపళ్ళ అలంకరణలో శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు

**పెనుమంట్ర, జూన్-27, ప్రభాతవార్త:** మండలంలోని మార్టేరులో వేంచేసి ఉన్న శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి 111వ మహోత్సవంలో భాగంగ శుక్రవారం శ్రీ గౌరీ శంకర దేవాంగ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నాలుగో రోజు అమ్మవారికి మామిడి పళ్ళతో ప్రత్యేక అలంకరణతో దర్శనం ఇచ్చారు. అమ్మవారి భక్తుడు విజయ దుర్గా ఫ్రూట్ (శంకర్)వెలగలేరు వారు మామిడి పళ్ళను సమర్పించారు. వారికి ఆలయ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఈ అలంకరణలో కమిటీ సభ్యులు పిచ్చుక మహేష్, కొడవటి భద్ర రావు, కొమ్మాని సాయి, పిచ్చుక పూర్ణ వర ప్రసాద్, వట్టం అశోక్, అల్లాడి గిరి కుమార్, మహేష్, భద్రరావు, అశోక్. పూర్ణ వరప్రసాద్ పాల్గొన్నారు. వచ్చే ఆదివారం సాయంత్రం ఐదు గంటలు నుండి భారీ అన్న సమారాధన జరుగునని కమిటీ సభ్యులు పిచ్చుక మహేష్ తెలిపారు.



# గండికోట చెరువులో పడి ముగ్గురు

## గిరిజన యువకులు మృతి



**జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త:** బుట్టాయిగూడెం మండలం చింతల గూడెం పంచాయతీ పరిధిలోని గండికోట చెరువులో శుక్రవారం ముగ్గురు యువకులు ప్రమాదవశాత్తు పడి మృతి చెందారు. గల్లంతైన వారి మృతదేహాలను స్థానికులు వెలికి తీశారు. మృతులు అచ్చయ్యపాలెం గ్రామానికి చెందిన మడి దేవేంద్ర కుమార్ (18), తెల్లం సీతారాములు (30), తెల్లం కిషోర్ (20) గా గుర్తించారు. అచ్చయ్యపాలెం గ్రామానికి చెందిన టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మడి సోమరాజు కుమారుడు దేవేంద్ర కుమార్ కూడా మృతుల్లో ఉన్నారు. దేవేంద్ర కుమార్ తో పాటు అతని స్నేహితులు ఇరువురు స్నానానికి దిగి మరణించినట్లుగా తెలిసింది. బుట్టాయిగూడెం ఎస్సై దుర్గ మహేశ్వర రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుల కుటుంబాలను పోలవరం నియోజకవర్గ టిడిపి ఋూఇన్చార్జి రాష్ట్ర ట్రై కార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు పరామర్శించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. ఆయన వెంట బుట్టాయిగూడెం మండల టిడిపి అధ్యక్షులు మెగపర్తి సోంబాబు తదితరులున్నారు.

## భీమవరం విద్యార్థినికి రాష్ట్రస్థాయి 7 వ ర్యాంక్



**భీమవరం జూన్ 27 ప్రభాతవార్త** :డీఈడీ టీచర్స్ ట్రైనింగ్ కోర్సు ప్రవేశానికి ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలో భీమవరం కు చెందిన సంగడి ఏదిత హాసిని రాష్ట్రస్థాయిలో ఏడవ ర్యాంకు దక్కించుకుంది. హాసిని తండ్రి శ్రీకృష్ణ మావుళ్ళయ్య ఆరవిల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుని గా పనిచేస్తున్నారు. ఏడవ ర్యాంకు రావడం పట్ల పట్టణానికి చెందిన పలు ప్రముఖులు హాసినిని అభినందించారు.

# ఖాళీ స్థలాల ను పరిశుభ్రంగా ఉంచండి.

అత్తిలి – జూన్ 27 ( ప్రభాత వార్త ):అత్తిలి గ్రామపంచాయతీ పరిధిలో గల ఖాళీ స్థలములు, పాడుబడిన గృహములు కలిగిన యజమానులు ఖాళీ స్థలంలో మొక్కలు, గడ్డి చెత్తాచెదారములు అన్ని శుభ్రం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి భాస్కర్ కోరారు. ఖాళీ స్థలాలలో చెత్తాచెదరములు ఉండి దోమలు, ఈగలు వ్యాప్తికి కారణమైన యెడల , ఆ స్థలముల లో నిర్మించబోవు నిర్మాణాలకు అనుమతులు నిలుపుదల చేయుటయే గాక పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మలేరియా వ్యాప్తిపై అవగాహన కలిగి ఉండాలి

కొయ్యలగూడెం ప్రభాతవార్త జూన్ 27: మలేరియా నియంత్రణ జిల్లా కేంద్రంగా ఐటీడీఏ పరిధికి తిరిగి తరలి రావడానికి కృషి చేసినటువంటి పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చెర్రీ బాలరాజు కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మలేరియా జిల్లా అధికారి ఎస్ .ప్రసాద్ అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ముప్పు గ్రామాల నుండి మలేరియా వ్యాధిగ్రస్తులు మందులు తీసుకొనుటకు ఏలూరు వెళ్లడం అధిక ఖర్చు మరియు కాల వ్యవధి అవుతుందని ఇటీవల శాసనసభ్యులకు తెలియపరచడంతో ఏలూరు కేంద్రంగా ఉన్నటువంటి ఆఫీసును బుట్టాయిగూడెం మండలం కోట రామచంద్రపురం ఐటీడీఏ తరలించడంజరిగిందని చెప్పారు. వర్షాకాలం మలేరియా వ్యాప్తి ఎక్కువగా ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండే దోమలు నివారణకు తగు చర్యలను తీసుకోవాలని ఆయన కోరారు.



దోమల వ్యాప్తి కలక్కుండా గృహాల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పగిలిన కుండలను ఇంటి లోపల ఉంచుకోకూడదని టైర్లు మరియు తాగి పడవేసిన కొబ్బరి బొండాలను ఊరికి దూరంగా వేయాలని దోమలు వ్యాప్తిపై ప్రతి ఒక్కరూ దోమతెరలు వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు

# కేసుల రాజీయే ఉత్తమ మార్గం

## న్యాయమూర్తి గంగరాజు



**నరసాపురం ప్రభాతవార్త :** వచ్చేనెల 5 వ తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ చేసి కక్షిదారులకు సమన్యాయం అందించుటలో న్యాయవాదులు భాగస్వామ్యం కావాలని,నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) జి. గంగ రాజు ఈ రోజు స్థానిక బార్ అసోసియేషన్ హాల్ నందు న్యాయవాదులకు నిర్వహించిన సమావేశంలో అన్నారు. న్యాయవాదులు కూడా తమ తమ కక్షిదారులకు లోక్ అదాలత్ యొక్క ముఖ్య ఉద్దేశం ను వివరించాలన్నారు. రోజూ కోర్ట్ లో వర్చువల్ గా జరుగుచున్న మధ్యవర్తిత్వం ను సద్వినియోగం చేసుకొని కక్షిదారులకు సమన్యాయం అందించుటకు న్యాయవాదులు పూర్తి సహకారాన్ని అందించాలని న్యాయవాదులకు సూచనలిచ్చారు . క్రిమినల్ కేసులతో బాటు సివిల్ కేసులు కూడా ఎక్కువగా రాజీ అయ్యేలా తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఆర్. వరలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చేగొండి బాలాజీ, కార్యదర్శి రంపా పుల్లాజి, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# శ్రీ నూకాలమ్మ దేవస్థానానికి స్టీల్ తలుపులు బహుకరణ

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త : స్థానిక శ్రీ నూకాలమ్మ అమ్మ వారు శుక్రవారం సందర్భంగా విశేష అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ కళ్యాణకళా వేదిక వద్ద ఉత్సవమూర్తికి వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం చేశారు. మూల వేదదర్బారు సేవ, చతుర్వేద స్వస్తి , నీరాజన హారతి పూజలు అర్చక స్వాములు నిర్వహించారు. సత్యనారాయణ మాట్లాడుతూ,స్థానిక బందారు సభ్యులు,పెద్దిరెడ్డి వెంకట నాయుడు,లక్ష్మి కుటుంబ విలువ గల స్టెయిన్లెస్ స్టీల్ తలుపులు సమర్పించచారు. జంగారెడ్డిగూడెం పర్యటనలో భాగంగా నందూరి వారు ప్రకటించిన "అతి ఉత్కరిష్ట " సేవా పతకాన్ని సందర్భంగా శ్రీ నూకాలమ్మ దేవస్థానం కమిటీ కూడిన కమిటీ సభ్యులు అమ్మ వారి శేష వస్త్రాలు, ఘనంగా సత్కరించామని అన్నారు. ఏ.ఎస్.ఐ.సంపత్ సర్వీసులో ఎన్నో రివార్డులు తీసుకున్నాని, ఈ రోజు పొందిన సందర్భాన్ని పురస్కరించుకుని అమ్మ వారి అవధులు లేని ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ (డెకనాల్ రాంబాబు) కుటుంబ సభ్యులు, మున్సిపల్



పంచామృతాలు, పుణ్య నదీజలాలు, విరాట్ కు ఏకాదశ హారతి పూజలు, మహామంత్ర పుష్పం,సాయం సంధ్యా ఆలయ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన లక్ష్మణరావు,రాధిక కుటుంబ సభ్యులు గర్భగుడికి రూ.81,116 ల జిల్లా ఎస్.పీ. కె. ప్రతాప్ శివ కిషోర్ సంపత్ కుమార్ ఏ.ఎస్.ఐకి ప్రభుత్వం అందజేయడం జరిగింది. ఈ అధ్యకులు రౌంగల నాగేశ్వరరావుతో చిత్ర పటాన్ని ఇచ్చి వేద ఆశీర్వాదాలతో మాట్లాడుతూ, తన 36సంవత్సరాల " అతి ఉత్కరిష్ఠ" సేవా పతకాన్ని సన్నిధిలో చేసిన ఈ సత్కారం చాలా కార్యక్రమంలో వీ.వీ.ఎస్.రామారావు కమిషనర్ కొమ్మినేని వెంకట రమణ, మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగ లక్ష్మి,పట్టణ ప్రముఖులు, మహిళలు , రైతులు, తదితరులు పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు, పోలుపర్తి రాము, గాలి నూకరాజు, చిట్లూరి సర్వేశ్వరరావు, నౌడు సత్య నూకరాజు, రౌంగల పుల్లయ్య, చింతకాయల అచ్చిరాజు, పైల చంటి,బంగారు శ్రీను, రౌంగల సత్యనారాయణ,బూరి కృష్ణ, మహిళా కమిటీ సభ్యులు, గ్రామ భక్త మహా జనులు పాల్గొని భక్తులకు యే విధమైన ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

## ఆర్ జె సి త్రినాదరావుతో పారిజాతగిరి కార్యనిర్వాహ ణాధికారి భేటీ

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: ఆర్ జె సి వి.త్రినాదరావును పారిజాతగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కలగర శ్రీనివాసు,ప్రధాన అర్చకులు నల్లూరి రవికుమారాచార్యులు, జి. రాఘవాచార్యులు సిబ్బంది అందరం కలసి శుభాకాంక్షలు తెలిపారు. వారికి స్వామి వారి ఆశీస్సులు,తీర్థ ప్రసాదములు అందచేశారు.



## మండవల్లి తరుగుమూల పోలీస్ స్టేషన్ నిర్మించుకోండి
## మాకు ఎటువంటి అభ్యంతరం లేదు



మండవల్లి జూన్ 27 (ప్రభాతవార్త): మండల కేంద్రమైన మండవల్లి పోలీస్ స్టేషన్ తరుగుమూల కాలనీ సామాజిక స్థలంలో నిర్మించడం తమకు ఎలాంటి అభ్యంతరం లేదని పలువురు లబ్ధిదారులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండవల్లి శ్రీ నాగ సుబ్రహ్మణ్య కళ్యాణ వేదిక వద్ద నాయకులు, వార్డు మెంబర్లు విలేకరుల సమావేశం నిర్వహించారు. మండవల్లి పోలీస్ స్టేషన్ మండవల్లిలోనే ఉండాలంటూ అఖిలపక్ష పార్టీలకు చెందిన నాయకులు ఇంతకుముందే తీర్మానం చేశారు. దీంతో పలు స్థలాలను పరిశీలన అనంతరం స్థల సమస్య కారణంగా మండవల్లి తరుగుమూల 2006లో పేదల కేటాయించిన కామన్ సైట్ సామాజిక అవసరాలకు ఏర్పాటు చేసిన స్థలంలో 20 సెంట్లు భూమిని పంచాయతీ కేటాయించింది. దీనిపై ఇళ్ల స్థలాలు కేటాయించిన లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేసిన సంగతి పాఠకులకు విధితమే. దీనిపై లబ్ధిదారులంతా అక్కడ నివాసయోగ్యంగా భూమిగా మార్చి ఇల్లు నిర్మించుకునేలాగా సహాయం చేయాలని కోరారు. అక్కడ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం ఎలాంటి అభ్యంతరం లేదని బుద్దుల రాముడు తెలిపారు. పంచాయతీ తీర్మానంపై వస్తున్న ఆరోపణలను నివృత్తి చేయడానికి పంచాయతీ వార్డు సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు ధ్రువీకరించారు. 5వ వార్డు మెంబర్ అడపా జానీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ రోడ్డు పక్కన అందరికీ అందుబాటులో ఉండడం వల్ల ప్రమాదాల్లో బాధితులకు త్వరితగతిన సాయం అందించడానికి వీలు పడుతుందని తెలిపారు.

## ముగ్గురు యువకుల మృతిపై రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి దిగ్భ్రాంతి

**ఏలూరు ,ప్రభాతవార్త:** బుట్టాయగూడెం మండలం అచ్చిపాలెం గ్రామానికి చెందిన గ్రామకమిటీ అధ్యక్షులు మడి సోమరాజు కుమారుడు మరియు వారి స్నేహితులు దండుపూడి సమీపంలోని బైనేరు వాగులో స్నానా లకు దిగి ముగ్గురు యువకులు మృతి చెందడంపై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు తన సానుభూతి వ్యక్తంచేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.బుట్టాయిగూడెం మండలంకు చెందిన తెల్లం సీతారాముడు,తెల్లం కిషోర్, దేవేంద్ర కుమర్ స్నానాలకు వెళ్లి మృతి చెందడం పై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

## నక్క వారి పాలెం ఎంపీపీ స్కూల్ నందు
## విద్యార్థులకు కిట్లు పంపిణీ

మొగల్తూరు జూన్ 27 (ప్రభాతవార్త) నక్క వారి పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు, శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిహెచ్ సూర్యప్రకాష్, మరియు ఎస్ఎంసి చైర్ పర్సన్, సువార్త, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ లలో భాగంగా టెక్స్ పుస్తకాలు, బ్యాగులు, యూనిఫామ్స్, బెల్ట్స్, విద్యార్థులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో డోల్లారత్నం రాజు , బత్తుల వెంకట్రావు, దొంగ మాణిక్యాలరావు, కడలి కాటంరాజు, గ్రామ పెద్దలు స్థానికులు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## పెనుమాకలంక పంచాయతీలో నిధులు స్వాహా
## రూ.80 లక్షలు వరకు అవినీతి బట్టబయలు



**మండవల్లి, జూన్ 27 (ప్రభాతవార్త)** :అది అమాయకులైన కొల్లేరు మత్స్యకారులతో నిండిన గ్రామం. వాళ్ళ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న మండవల్లి మండలం పెనుమాకలంక పంచాయతీ సర్పంచి, అధికారులు పంచాయతీ నిధులను పక్కదారి పట్టించి జేబులు నింపుకుంటున్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా జమ ఖర్చులపై నివేదిక కోరిన మాజీ సర్పంచులు ఘంటసాల శ్రీనివాసు ,ఘంటసాల మరియమ్మ, గ్రామస్తులు వెంకటరాజు శుక్రవారం సంబంధిత వివరాలను వెల్లడించారు. పంచాయతీ లో వచ్చే నిధులతో పాటు కొల్లేరు గ్రామాల్లో ఉండే సమాంతర నిధులను సైతం వినియోగించుకుని కోట్ల అవినీతికి పాల్పడినట్లు ఆరోపించారు. దాదాపు కోటి రూపాయల వరకు ఖర్చు పెట్టగా అందులో భారీగా రూ. 80 లక్షలు వరకు అవినీతి జరిగిందని తెలిపారు. సుమారుగా 2010 లోచనిపోయిన ఆళ్ల వెంకటేశ్వరావు బ్రతికి వచ్చి 2021బి22 లో పంచాయితీ పోలింగ్ బూత్ వద్ద బ్లీచింగ్ ,శానిటేషన్ చల్లి నట్టుగా కూలి చెల్లించడం,పీడీఎస్ రాష్ట్ర అధికారికి మామ గారైన ఉలమా దావీదు రాజు సైతం రక్షిత మంచినీటి పథక మరమత్తులు కి వచ్చినట్లు బిల్లు పెట్టుకోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మంచినీటి చెరువుకు విద్యుత్ మోటార్లు ఒక మూడు రోజులు వాడి ,నెల రోజులు 5హెచ్ పి ఆయిల్ ఇంజన్లు వాడినట్లు గా లక్షలు బిల్లు లు తీసుకున్నారని వివరించారు. పెనుమాకలంక పంచాయతీ రెండు వేల జనా భాతో మైనర్ పంచాయతీ అయినా ఆదాయం మెండుగానే ఉంటుంది. ఆర్థిక సంఘాల నిధులు నేరుగా పంచా యతీలకే జమ కావ డంతో పాటు చేపల చెరు వుల వేలం పాటలు, పన్నుల రూపంలో ఏడాదికి రూ. 25 లక్షల వరకు నిధులు అందుబాటులో ఉంటాయి.

## తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో దాసిరాజు



మొగల్తూరు జూన్ 27 (ప్రభాతవార్త)మొగల్తూరు మండలం తాసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం సాయంత్రం నరసాపురం ఆర్డీవో దాసిరాజు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కార్యాలయంలో సిబ్బంది పనితీరు ఆయన అడిగి తెలుసుకున్నారు. రికార్డులు నిర్వహణపై మండల తాసిల్దార్ కే రాజ్ కిషోర్ ను అడిగారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు సిబ్బంది సక్రమంగా ఇబ్బంది లేకుండా రాకుండా పనిచేయాలని ఆయన సూచించారు.

## ఎనిమిది మంది పంచాయతీ కార్యదర్శులు బదిలీ డిప్యూటీ ఎంపీడీవో వెల్లడి

మొగల్తూరు జూన్ 27 (ప్రభాతవార్త ) ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ సచివాలయంలో గ్రేడ్ 4 కార్యదర్శుల పదోన్నతి బదిలీలలో ఎనిమిది మంది కార్యదర్శిలు ఉన్నారని మొగల్తూరు మండల డిప్యూటీ ఎంపీడీవో మేడిది నవీన్ కిరణ్ తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మొగల్తూరు మండలంలో మొగల్తూరు 2 కార్యదర్శి గంటా సుబ్బారావు, మొగల్తూరు 3 కార్యదర్శి ఇర్రింకు చంద్రశేఖర్, మొగల్తూరు నాలుగు కార్యదర్శి అడ్డాల శ్రీనివాస్, రామనపాలెం కార్యదర్శి పోతుల రవికుమార్, కేపీ పాలెం నార్త్ కార్యదర్శి పంపన భార్గవ్ కుమార్, పేరుపాలెం నార్త్ కార్యదర్శి మోటూరి దుర్గాప్రసాద్, కొత్తపాలెం కార్యదర్శి కే మణికంఠ, కొత్తట కార్యదర్శి నలిని ప్రసాద్, ఉన్నారని ఆయన తెలిపారు. బదిలీపై పదోన్నతి పొందిన గ్రామ కార్యదర్శులను త్వరలో రిలీవ్ చేస్తామని ఆయన తెలిపారు.





వై ఎస్ ఆర్ పార్టీనర్సాపురం మండల కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద రాజు.
పాల్గొన్న కార్యకర్తలు నర్సాపురం ప్రభాతవార్త



నరసాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ అవుట్సోర్సింగ్ ఇంజనీరింగ్ సిబ్బంది ఆందోళన
ప్రభాతవార్త నరసాపురం

## అనాధలకు, అర్హులకు రేషన్ కార్డులు
## మంజూరుచేయాలి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

ఆగిరిపల్లి జూన్ 27 ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంరక్షణ కేంద్రాలలోను, మరి సంరక్షకుల వద్ద ఆశ్రయం పొందుచూ పద్దెనిమిది సంవత్సరాలు నిండిన అనాథలందరికి ప్రత్యేక రేషన్ కార్డులు మంజూరు చేయాల్సిన అవసరముందని కాసా జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ పూర్వపు రీజినల్ కోఆర్డినటర్ పి.ఎస్.వర కుమార్ రాష్ట్రముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. అన్ని రకాల జీవన ప్రయోజనాలకు రేషన్ కార్డు ఒక అర్హతగా ఉన్నందున ఎవ్వరూ లేని అనాధలకు రేషన్ కార్డు అవసరమన్నారు. ఏ అనాధ ఆశ్రమాలైనా, ఆశ్రయాలైన అనాధబాలలు వయోజనులైన వారిని సంరక్షించడం సాధ్యం కాదన్నారు. ఈమేరకు ముఖ్యమంత్రికి లేఖవ్రాసామన్నారు. అలాగే గతప్రభుత్వం అత్యంత దుర్మార్గముగా రద్దు చేసిన రేషన్ కార్డులను పునరుద్ధరించాలని మరో లేఖలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికి ముందు ఆరు నెలల విద్యుత్ బిల్లులు ఆధారముగాను, మరియు ఆదాయపన్ను రిటర్న్ దాఖలు చేసిన వారి కార్డులు రద్దు చేయడం దుర్మార్గమన్నారు. ఏ ప్రభుత్వ లేదా ప్రవేటు బ్యాంక్ ఋణము కావాలన్నా ఆదాయపన్ను రిటర్న్ అడుగుచుండుట వలన చిన్న చిన్న ఋణాలకు సహితం ఆదాయపన్ను రిటర్న్ చేసిన వారందరికీ రేషన్ కార్డులు రద్దు చేశారన్నారు. ఆదాయపన్ను చెల్లించడానికి, రిటర్న్ దాఖలు చేయడానికి వున్న తేడాను ప్రభుత్వం గుర్తించాలన్నారు. కరెంటు బిల్లు ఆధారంగా రేషన్ కార్డు రద్దు చేయవలసి వస్తే ప్రతీ ఎప్పుడో



ఆరు సంవత్సరాల క్రితం తీసిన రీడింగ్ కాకుండా ప్రతీ ఆరునెలలకు రీడింగ్ తీసి అర్హత గలవారికి రేషన్ కార్డులు మంజూరు చేయడం విద్యుత్ బిల్లు ఎక్కువ వచ్చిన వారికి ప్రతీ ఆరు నెలలకు రేషన్ కార్డులు రద్దు చేసుకుంటూ పోవాలన్నారు. నెలకు మూడువందల యూనిట్లు విద్యుత్ వాడే వారు ధనవంతులైతే నెలకు మూడువేలకు మించి మద్యానికి ఖర్చు చేసే కుటుంబాలు ఏవిధంగా పేద కుటుంబాలవుతాయో ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఇంట్లో గర్భవతులు, బాలింతలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, చర్మసంబంధ వ్యాధులు గలవారు ఉన్నపుడు అలాంటి కుటుంబాలలో విద్యుత్ వాడకం ఎక్కువ ఉండొచ్చు అన్నారు. అందువలన ప్రభుత్వం ప్రస్తుత నిబంధనలను సవరించి అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆ రోజు భీమా..ఈరోజు భరోసా
### - పాలసీదారుని కుటుంబానికి బీమా చెక్ అందజేసిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ

వేలేరుపాడు, జూన్27, ప్రభాత వార్త :వేలేరుపాడు మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన ఊకె ముత్యాలు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నందు గతంలో పదివేల రూపాయల పాలసీ తీసుకోవడం జరిగింది.పాలసీ తీసుకున్న మూడు నెలల లోపే అనారోగ్య కారణాల వల్ల మరణించడం జరిగింది. పాలసీదారుని కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా బీమా డబ్బులు 2,53,751( రెండు లక్షల యాభై మూడు వేల ఏడువందల యాభై ఒక్కటి) రూపాయలు కొత్తగూడెం డివిజనల్ మేనేజర్ వెంకటాచారి, టిడిపి మండల కన్వీనర్ అమరవరపు అశోక్, జనసేన పార్టీ మండల కన్వీనర్ గణేసుల ఆదినారాయణ , నార్లవరం పంచాయతీ సర్పంచ్ మడవి గంగమ్మ ,డెవలప్మెంట్ ఆఫీసర్ కోవ్వాలి దుర్గా రాంబాబు , ఏజెంట్ పురం జ్యోతి శివ చేతుల మీదుగా భీమా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మేనేజర్ రామకృష్ణ మరియు వేలేరుపాడు మండల ఏజెంట్స్ శోభన్ బాబు, కుంజ ప్రసాద్, కన్నారావు, తొండ



బాలకృష్ణ, తుంగ శ్రీనివాసరావు, ఆఫీస్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్స్ ప్రసన్న, నరసింహారావు పాల్గొనడం జరిగింది. చూసారా ఆ రోజు ఊకె ముత్యాలు ఇన్సూరెన్స్ తీసుకోవడం వలన ఈరోజు కుటుంబానికి డబ్బులు వచ్చాయి, "ఆ రోజు భీమా..ఈరోజు భరోసా" అంటూ వచ్చిన వారు మాట్లాడుకోవడం కోసమేరుపు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన వైద్యాధికారి

చాట్రాయి, జూన్ 27, ప్రభాతవార్త : మధ్యాహ్న భోజనాన్ని మండల వైద్యాధికారి దుర్గాప్రసాద్ సి గుడిపాడు పాఠశాలలో తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆయన వంట ఏజెన్సీ లను ఆదేశించారు. వంట చేసే పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని ఆయన కోరారు. శుక్రవారం ఆ పాఠశాలలో ఫ్రైడ్ రైస్, తోటకూర పప్పు వండగా ఆయన రుచి చూశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేస్తోందని ఏజెన్సీలు విద్యార్థులకు మంచి భోజనంతో పాటు పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు.



పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే ఈగలు చేరతాయని దీనివల్ల అనారోగ్యం దాపరిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.


## ఉపాధి హామీ పెండింగ్ వేతనాల కొరకు నిరసన



వేలేరుపాడు, జూన్ 27,ప్రభాత వార్త : వేలేరుపాడు మండలం నార్లవరం గ్రామపంచాయతీ కొత్తూరు గ్రామం లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ శ్రామికులకు సుమారు 9 వారాలు నుండి డబ్బులు పడకపోవడంతో రోడ్ మీద బైటయించి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు ధర్మల రమేష్, మడివి దుర్గారావులు మాట్లాడుతూ వలసలు నివారణకు ఉపాధి లేక పేదలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టం నేడు పేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్ని తెలిపారు. వేలేరుపాడు మండలం నార్లవరం పంచాయతీ పరిధిలో సుమారు 9 వారలు పనిచేసిన ఇంతవరకు డబ్బులు పడక పోవడం అంటే గ్రామీణ పేదలు అవసరాలు విస్మరించి ఆకలితో చంపడమే అని విమర్శించారు. ఇటీవల కాలంలో కేంద్రం నిధులు విడుదల చేసినప్పటికీ, నేటికీ కూలీల ఖాతాలో డబ్బులు జమ చేయకపోవడం విచిత్రం అన్నారు. మూడు నెలలుగా చేతిలో చిల్లి గవ్వ లేకుండా ఎలా బతకాలని నాయకుల ముందు వాపోయారు శ్రామికులు. పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేసారు.

## పారిజాత గిరి శ్రీనివాసునికి తులాభారం(కాటా) బహుకరణ

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల సమర్పించే తులాభారంనకు వీలుగా ఉండే సుమారు 20 వేల విలువైన (కాటా) తక్కెడను రాజమండ్రి కి చెందిన భక్తులు కట్ట మోహన్ రావు మహాలక్ష్మి దంపతులు సమర్పించారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం ఆశీస్సులు ప్రసాదములు అందజేశారు. శుక్రవారం సందర్భంగా ఆలయంల ఆర్జిత సేవగా ఉదయాస్తమాన సేవ నిర్వహించారు.బిరాజమండ్రి కి చెందిన కట్టా మోహన్ రావు, మహాలక్ష్మి దంపతులు ఉభయదారులుగా



పాల్గొన్నారు అని కార్యనిర్వహణ అధికారి కలగరశ్రీనివాస్ తెలియజేశారు.

## పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం చేయొద్దు
### - అంగనవాడి సూపర్వైజర్ కమలా బాయ్



చాట్రాయి, జూన్ 27, ప్రభాతవార్త : పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని అంగనవాడి సూపర్వైజర్ కమలా బాయ్ చెప్పారు. శుక్రవారం పోలవరం చాట్రాయి సెక్టార్ల అంగన్వాడి టీచర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పౌష్టికాహారం పిల్లలకు సక్రమంగా అందాలని లేని పక్షంలో చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. అంగన్వాడి సెంటర్ లను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయడం జరుగుతుందని టీచర్లు ఆయాలు సమన్వయంతో పనిచేసి పిల్లలకు మంచి ఆహారాన్ని అందించాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అంగనవాడి సెంటర్ల టీచర్లు పాల్గొన్నారు.

## నేడు కళాకారుల సంఘం సభ

అత్తిలి –జూన్ 27( ప్రభాత వార్త ):(తాడేపల్లిగూడెం): తాడేపల్లిగూడెం రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం 157 వ నెలవారీ సభా కార్యక్రమం స్థానిక నంది బొమ్మ సెంటర్ విఘ్నేశ్వర రామాలయం ప్రాంగణంలో శనివారం సాయంత్రం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు సూరంపూడి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి చింతకాయల వంశీకృష్ణ, కోశాధికారి మాసా బాబురావు తెలిపారు. ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. తాడేపల్లి గూడెం హెూటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేగి శ్రీనివాస రావుకు గౌరవ సత్కారం, విశ్రాంత కార్యనిర్వాహక ఇంజనీరు, గాయకుడు తాడూరి వెంకట శేషగిరి రావుకి కళా సత్కారం, ఉద్యోగ సేవా పురస్కారం రామచంద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టి బి యూనిట్ పర్యవేక్షకులు, నటుడు, గాయకుడు పెమ్మరాజు సురేశ్ కు ఉద్యోగ సేవా పురస్కారం అందజేస్తారని తెలిపారు. తీవ్ర అనారోగ్యంతో, పేదరికంతో ఇబ్బంది పడుతున్న అనుకరణ ( డూప్స్) నృత్య కళాకారుడు జూ . నాగార్జునకు ఆర్థిక సత్కారం నిర్వహిస్తార న్నారు. ప్రముఖ శిల్పి డా. శ్రీనాథ రత్న శిల్పి వుడయార్ వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె దేవికారాణి వుడయార్ వితరణతో పేద కళాకారులకు వస్త్ర దానం చేస్తార ని తెలిపారు..

## పెంటకుప్పకాదు ఇది రోడ్డే!



కొయ్యలగూడెం ప్రభాత వార్త జూన్ 27ఛ మండల కేంద్రం లో చింతాలమ్మ వీధి అశోక్ నగర్ లో రామాలయం కూడలి వద్ద నడి రోడ్డుపై చెత్త వేయడంతో చెడు వాసన దుర్గంధం దుర్వాసన వస్తుందని పాదాచార్యులు, షాపుల నిర్వాహకులు అంటున్నారు . ఈ సందర్భంగా కొయ్యలగూడెం మండలంలో మేజర్ పంచాయతీ అయినటువంటి పరింపూడి గ్రామపంచాయతీ పరిధిలో రహదారుల వెంబడి మరియు నాలుగు కూడలి వద్ద ఎక్కడ చూసినా చెత్త కుప్పలు దర్శనం ఇస్తున్నాయని, ప్రజలు చెబుతున్నారు. చుట్టూ ప్రక్కల నివసిస్తున్న ప్రజలు నడి రోడ్లపై చెత్త వేయడంతో పందులు, దోమలు మరియు ఈగలు గృహాలలో ఎక్కువగా ఉంటున్నాయని. చెబుతున్నారు చేపల పేట నుండి విద్యార్థులు, కార్మికులు, అధిక సంఖ్యలో ఈ మార్గంలోనే ప్రయాణించడం ద్వారా దుర్వాసన తట్టుకోలేకపోతున్నామని విద్యార్థులు అంటున్నారు. అపరిశుభ్రత వాతావరణం ఉండటం వల్ల సీజనల్ వ్యాధులు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ , కలరా వంటి ప్రాణాంతకమైన వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పంచాయితీ వారు కూడలి వద్ద చెత్త వేయకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోండి.

అత్తిలి – జూన్ 27 ( ప్రభాత వార్త ): విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అత్తిలి మండల విద్యాధికారులు ఎన్. రమేష్, ఎంవీ ఎల్ కె ప్రసాద్ అన్నారు. అత్తిలి బాలుర ప్రాథమికొన్నత పాఠశాల లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లను వారు అందచేశారు. ప్రధానోపాధ్యాయిని డి ఎల్ సుజాత మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రయాణ భత్యం అందచేస్తున్నట్లు తెలిపారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో చేర్చాలని కోరారు. ఐయిడి ఉపాధ్యాయులు కె. రమ్య, జె. యేసురాజు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ వర్కర్స్ కి టార్చ్ లైట్లు,సేఫ్టీ షూస్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి చే పంపిణి



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : మున్సిపల్ కార్యాలయం నందు ఇంజనీరింగ్ విభాగంలో గల వాటర్ వర్కర్స్ కి భద్రత దృశ్య చైర్ పర్సన్ బత్తిన నాగ లక్ష్మీ టార్చ్ లైట్లు, సేఫ్టీ షూస్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు చిటికెలా అచ్యుతారామయ్య, మానవత మూర్తి, వైస్సార్సీపీ నాయకులు బత్తిన చిన్న మున్సిపల్ కమీషనర్ కొమ్మినేని వేంకటరమణ,ఏఈ రాజేష్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయ్ ఆంటోని మేకింగ్ అంటే నాకు చాలా ఇష్టం

## ‘మార్గన్’ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నిర్మాత సురేష్‌బాబు

**విజయ్ ఆంటోని** నటిస్తూ, నిర్మించిన ‘మార్గన్’ చిత్రానికి లియో జాన్ పాల్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాను విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ నిర్మిస్తుండగా, సర్వాంత్ రామ్ క్రియేషన్స్ బానర్‌పై జె.రామాంజనేయులు సగర్వంగా సమర్పిస్తున్నారు. ఈ సినిమాను సురేష్ బాబు తెలుగులో జూన్ 27న రిలీజ్ చేశారు. ఈ క్రమంలో ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. ఈ సందర్భంగా మార్గన్ ప్రీ రిలీజ్ లైవ్ ఇంటరాగేషన్ అనే ఓ ఈవెంట్‌ను చిత్రయూనిట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సురేష్ బాబు మాట్లాడుతూ, విజయ్ ఆంటోని మ్యూజిక్ డైరెక్టర్ నుంచి హీరోగా, నిర్మాతగా, దర్శకుడిగా ఆయన ప్రయాణాన్ని చూస్తూ ఉన్నాను. నేను అలాంటివారు తీసే చిత్రాల్ని చూసేందుకు ఇష్టపడు తుంటాను. అందుకే నేను ‘మార్గన్’ మూవీని తీసుకుని తెలుగులో రిలీజ్ చేశాను. ఆయన ప్రొడక్షన్ కంపెనీ, వాల్యూ, మేకింగ్ అన్నీ కూడా నాకు చాలా ఇష్టం అని అన్నారు.



విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ, మా సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్న సురేష్ బాబుకి చాలా ధన్యవాదాలు. ఆయన చాలా గొప్ప నిర్మాత. ఆయన మా సినిమాను రిలీజ్ చేస్తుండటమే మా మొదటి సక్సెస్. లియో జాన్ పాల్ ఈ మూవీని అద్భుతంగా తీశారు. ఇదొక నార్మల్ సీరియల్ కిల్లర్ చిత్రంలా ఉండదు. ఇందులో చాలా లేయర్లు ఉంటాయి. నేను కంటెంట్ గురించి ఎక్కువ మాట్లాడితే కథ రివీల్ అవుద్ది. ఫస్ట్ ఫ్రేమ్ నుంచి లాస్ట్ ఫ్రేమ్ వరకు ఎంగేజింగ్‌గా ఉంటుంది. నేను ఈ సినిమాకు సంగీతాన్ని అందించాను. నేను ప్రస్తుతం ఆరేడు సినిమాల్ని నిర్మిస్తున్నాను. మా ‘మార్గన్’ ప్రస్తుతం తమిళ, తెలుగులో రిలీజ్ చేశాను. మా సిస్టర్ సన్ అజయ్ ధీషన్ బిచ్చగాడు సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారు. అతడ్ని ఈ చిత్రంతో నటుడిగా పరిచయం చేస్తున్నాను. భాష్యశ్రీ పాటలు, మాటల వల్ల ఇది పూర్తి తెలుగు సినిమాగా అనిపిస్తోంది. బ్రిగిడ, దీప్శిఖ గొప్పగా నటించారు. మా మార్గన్ సినిమాను అందరూ చూడండి అని అన్నారు.అజయ్ ధీషన్ మాట్లాడుతూ, అందరూ తప్పకుండా చూడండి. రెగ్యులర్ క్రైమ్ థ్రిల్లర్‌లా ఉండదు. ఓ కొత్త ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుంది. ఫస్ట్ నుంచి లాస్ట్ వరకు సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌లా ఉంటుంది. మా డైరెక్టర్ లియో జాన్ పాల్ నా మీద ఎంతో నమ్మకంతో అవకాశం ఇచ్చారు. నన్ను నమ్మి ఛాన్స్ ఇచ్చినా ఫాతిమాకి, విజయ్‌కి థాంక్స్ అని అన్నారు. బ్రిగిడ మాట్లాడుతూ, మా మూవీని తెలుగులో రిలీజ్ చేసిన సురేష్‌కి థాంక్స్. ‘మార్గన్’తో ఆడియెన్స్ ముందుకు వస్తున్నందుకు ఆనందంగా ఉంది. ప్రతీసారి తెలుగు ఆడియెన్స్ నన్ను ఎంకరేజ్ చేస్తూనే వచ్చారు. ఈ చిత్రంతోనూ నన్ను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. అందరూ చూడండి. నాకు ఈ అవకాశం ఇచ్చిన విజయ్ ఆంటోనికి థాంక్స్ అని అన్నారు. దీప్శిఖ మాట్లాడుతూ, ‘మార్గన్’ చిత్రంలో నా పాత్ర అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన విజయ్ ఆంటోనికి, లియో జాన్ పాల్‌కి థాంక్స్. ఈ మూవీ టీంతో పని చేయడం వల్ల ఎంతో నేర్చుకున్నాను. ఈ చిత్రంలో విజయ్ ఆంటోని మ్యూజిక్ అద్భుతంగా ఉంటుంది. మా సినిమాను అందరూ చూసి సపోర్ట్ చేయండి అని అన్నారు. రైటర్ భాష్యశ్రీ మాట్లాడుతూ, విజయ్ ఆంటోనితో నా ప్రయాణం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 127 నిమిషాల నిడివితో రాబోతోన్న ఈ చిత్రం ప్రతీక్షణం ఎంగేజింగ్‌గా ఉంటుంది. ఎక్కడా కూడా బోర్ కొట్టదు. బ్రిగిడ, దీప్శిఖ, అజయ్ పాత్రలు అద్భుతంగా ఉంటాయి. నన్ను నమ్మి అవకాశం ఇస్తున్న విజయ్ ఆంటోనికి థాంక్స్. ఇది థియేటర్లో చూడాల్సిన సినిమా. అందరూ తప్పకుండా చూడండి అని అన్నారు.

## ఆగస్ట్ 14న ‘వార్ 2’ ఐమాక్స్ థియేటర్స్‌లో రిలీజ్

**భారతదేశపు** ప్రముఖ సినిమా నిర్మాణ సంస్థ యశ్ రాజ్ ఫిలింస్ (వైఆర్‌ఎఫ్) దేశంలో అతిపెద్ద సినిమాటిక్ ఫ్రాంచైజీలకు కేరాఫ్‌గా నిలుస్తోన్న ఈ సంస్థ, మోస్ట్ అవెయిటింగ్ స్పై యాక్షన్ థ్రిల్లర్ ఆఫ్‌ది ఇయర్ ‘వార్2’ను ఆగస్టు 14, 2025న ఐమాక్స్ థియేటర్లలో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమా ఉత్తర అమెరికా, మిడిల్ ఈస్ట్, యుకె, యూరప్, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, సౌతీస్ట్ ఆసియా సహా భారతదేశంలో ఐమాక్స్ థియేటర్లలో విడుదల కానుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులకు నెక్ట్స్ లెవల్లో ఓ అద్భుతమైన ఎక్స్‌పీరియెన్స్‌ను ఈ చిత్రం అందించనుంది. వైఆర్‌ఎప్ స్పై యూనివర్స్‌లో వార్ 2 చిత్రం లేటెస్ట్‌గా రూపొందిన భారతదేశపు అతిపెద్ద, అత్యంత విజయవంతమైన ఫిలిం ఫ్రాంచైజీలలో ఒకటి. పఠాన్, టైగర్ 3, వంటి వైఆర్‌ఎఫ్ బ్లాక్‌బస్టర్‌ల తర్వాత రాబోతున్న కొత్త మూవీ ఇది. 2023లో విడుదలైన పఠాన్ భారతీయ బాక్సాఫీసులో అత్యధిక ... కలెక్షన్లలో ఒకటిగా నిలిచిన సంగతి తెలిసిందే. ఇది ఈ స్పై యూనివర్స్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ ఏంటో తెలియజేస్తోంది. వార్ 2కి సంబంధించి వైఆర్‌ఎఫ్ సంస్థ వార్ 2 రిలీజ్‌కు ఇంకా 50 రోజులు మాత్రమే ఉందని తెలియజేసే సరికొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్, కియారా అద్వానీల పోస్టర్లను నిర్మాణ సంస్థ విడుదల చేసింది. యశ్‌రాజ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిబ్యూషన్ వైస్ ప్రెసిడెంట్ నెల్సన్ డిసౌజా ఈ సందర్భంగా మాట్లాడుతూ, యశ్ రాజ్ ఫిలింస్‌గా భారతీయ సినిమాను ప్రపంచ స్థాయిలో ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం. వార్ 2 అనేది స్పై యూనివర్స్‌లో ఒక ముఖ్యమైన భాగం. ఇండియన్ సినిమాలో ఇద్దరు బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అయిన హృతిక్ రోషన్, ఎన్టీఆర్ మధ్య జరిగే ఈ అద్భుతమైన తలపోరును ఐమాక్స్ ఫార్మాట్‌లో ప్రదర్శించడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులకు, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన అనుభూతిని అందించగలగుతాం అన్నారు.

ఐమాక్స్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్, డిస్ట్రిబ్యూషన్ వైస్ ప్రెసిడెంట్ క్రిస్టఫర్ టిల్మాన్ మాట్లాడుతూ, ‘వార్2’ అనే ఈ భారీ ఇండియన్ యాక్షన్ చిత్రాన్ని గ్లోబల్ ఐమాక్స్ శ్రీ థియేటర్లకు తీసుకురావడం మాకు ఆనందంగా ఉంది. ఈ ఏడాదిలో అతి పెద్ద ఇండియన్ బిగ్గెస్ట్ ఫిల్మ్ కోసం యశ్‌రాజ్ ఫిల్మ్స్, ఆదిత్య చోప్రాతో చేతులు కలపటం చాలా ఆనందంగా ఉంది. దర్శకుడు అయ్యన్ ముఖర్జీ రూపొందిస్తున్న ఈ సినిమా యాక్షన్ సినిమాకే ఓ పాఠంలా ఉంటుంది. హృతిక్, ఎన్టీఆర్ మధ్య యాక్షన్ సన్నివేశాలు, వారి అద్భుతమైన పెర్ఫామెన్స్‌లు గూజ్ బంప్స్ తెప్పిస్తాయి. ఇలాంటి తిరుగులేని, మరచిపోలేని సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఐమ్యాక్స్‌లో మాత్రమే పొందగలరు” అని అన్నారు.

అద్భుతమైన విజువల్స్, వావ్ అనిపించే యాక్షన్ సీక్వెన్స్‌లతో కూడిన వార్2 ను దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించాడు. అతి పెద్దగా ఉండే ఐమ్యాక్స్ స్క్రీన్ ఎక్స్‌పీరియెన్స్, ఆకట్టుకునే సౌండింగ్‌తో సినిమాను రూపొందించారు. ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఇప్పటికే వార్ 2ఐమాక్స్.టీజర్ ప్రదర్శన మొదలైంది. పూర్తి చిత్రం ఆగస్టు 14, 2025న ఐమాక్స్‌లో మాత్రమే విడుదల అవుతుంది.



## ‘కూలీ’ తెలుగు రైట్స్ సొంతం చేసుకున్న ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్

**సూపర్ స్టార్ రజనీకాంత్** మోస్ట్ ఎవైటెడ్ మూవీ ‘కూలీ’కి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ (ఎల్‌సియు)తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేర తో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్నారు.

తాజాగా డి. సురేష్ బాబు, సునీల్ నారంగ్, దిల్ రాజు యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. ఇది ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న మ్యాసీవ్ హైప్‌ను సూచిస్తోంది. ...చిత్రాలన్నీ గతంలో బ్లాక్ బస్టర్ విజయాలు సాధించిన నేపథ్యంలో హక్కుల కోసం గట్టి పోటీ ఏర్పడింది.



రజనీకాంత్, నాగార్జునలతో పాటు సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్, మహేంద్రన్ వంటి ప్రముఖులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ గ్రాండ్‌గా విడుదల చేయనుంది.ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, టీజర్లు సినిమాపై భారీ క్రేజ్‌ను నెలకొల్పాయి. తాజాగా విడుదలైన మాస్ సాంగ్ ‘చికిటు’ అదరగొట్టింది. ఆనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందించిన ఈ పాటలో ఆయన స్వరాలతో పాటు అరివు కూడా పాటను హై ఎనర్జీగా పాడారు. పాటలో టి. రాజేందర్ సౌండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. సూపర్‌స్టార్ రజనీకాంత్ డాన్స్, విజువల్స్ ఫ్యాన్స్‌కు ఫుల్ ఫీస్ట్‌లా ఉన్నాయి.

## జూలై 4న సూర్య సేతుపతి ‘ఫీనిక్స్’ రిలీజ్

**ప్రముఖ స్టంట్ మాస్టర్** అనల్ అరసు దర్శకత్వం వహిస్తున్న ఫీనిక్స్ చిత్రం, యాక్షన్‌తో పాటు భావోద్వేగాలను మిళితం చేస్తూ, కొత్త హీరోకి సరైన లాంచింగ్ మూవీగా వుండబోతోంది. ఈ సినిమాకి సామ్ సిఎస్ సంగీతాన్ని అందిస్తుండగా, వెల్‌రాజ్ సినిమాటోగ్రఫీ, ప్రవీణ్ కెఎల్ ఎడిటర్. టెక్నికల్ క్రూ బలంగా ఉండటంతో, ఫీనిక్స్‌పై అంచనాలు పెరిగాయి. ఇది సూర్య సేతుపతి పూర్తి స్థాయిలో హీరోగా నటిస్తున్న తొలి చిత్రం కాగా, గతంలో నానుమ్ రౌడీ ధాన్, సింధుబాద్ వంటి చిత్రాల్లో స్మాల్ రోల్స్‌లో కనిపించాడు. ఫీనిక్స్‌తో హీరోగా డెబ్యు చేస్తున్నారు. ఈరోజు విడుదలైన రెండవ సింగిల్ “ఇంధ వంగికో”, సామ్ సిఎస్ స్వరపరిచిన పాట ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. బాబా భాస్కర్ కొరియోగ్రఫీ, వెల్‌రాజ్ అందించిన కలర్ ఫుల్ విజువల్స్, సూర్యసేతుపతి ఎనర్జిటిక్ డ్యాన్స్‌తో పాట సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. విజయ్ సేతుపతి స్వయంగా ఈ పాటను సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఇది అభిమానుల్లో మరింత ఆసక్తిని కలిగించింది.



## ఎస్‌జె సూర్య పాన్ ఇండియా మూవీ టైటిల్ ‘కిల్లర్’

**మల్టీ టాలెంటెడ్** సూపర్‌స్టార్ ఎస్‌జె సూర్య పది ఏళ్ల విరామం తర్వాత మళ్లీ దర్శకునిగా రీఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం టైటిల్ ‘కిల్లర్’. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో ఎస్‌జె సూర్య హీరోగానే కాకుండా, కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ కూడా తానే సమకూరుస్తున్నారు. ఈ చిత్రం ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ గోకులం మూవీస్ (గోకులం గోపాలన్ నేతృత్వంలో) ఎస్‌జె సూర్యా సొంత నిర్మాణ సంస్థ ఏంజెల్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తెలుగు, మలయాళ, కన్నడ తదితర భాషలలో విజయవంతమైన చిత్రాలను నిర్మించిన గోకులం మూవీస్, ఈ సినిమాతో తమిళ సినీ రంగంలో కం బ్యాక్ ఇస్తోంది. ఈ చిత్రానికి సహ నిర్మాతలు వి.సి. ప్రవీణ్, బైజు గోపాలన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కృష్ణమూర్తి వ్యవహరిస్తున్నారు. ‘వాలి’, ‘ఖుషీ’ ‘న్యూ’ వంటి క్లాసిక్ హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించిన ఎస్‌జె సూర్య, ఈ సినిమాకు స్టార్ స్టడెడ్ తారాగణాన్ని తీసుకొస్తున్నారు. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఐదు భాషలలో విడుదల కానుంది. ఇది ట్రూ పాన్ ఇండియా అనుభూతిని ఇవ్వనుంది. “కిల్లర్ ద్వారా దేశవ్యాప్తంగా ప్రేక్షకుల్ని ఆకట్టుకునే స్థాయి సినిమా ఇవ్వాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. దేశవ్యాప్తంగా ప్రతిభ గల నటులు, సాంకేతిక నిపుణుల భాగస్వామ్యంతో ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయే చిత్రంగా రూపొందించబోతున్నాం” అని నిర్మాతలు తెలిపారు. త్వరలోనే ఈ చిత్ర తారాగణం, సాంకేతిక బృందం కథా నేపథ్యం వంటి మరిన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడించనున్నారు.



## ‘లవ్ జాతర’ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్

**అంకిత్ కొయ్య,** మానస చౌదరి హీరో హీరోయిన్లుగా యూజీ క్రియేషన్స్ బ్యానర్‌లో “సమ్మతమే” ఫేమ్ డైరెక్టర్ గోపీనాథ్ రెడ్డి రూపొందిస్తున్న చిత్రానికి ‘లవ్ జాతర’ టైటిల్ ఖరారు చేశారు. ప్రొడ్యూసర్ కంకణాల ప్రవీణ నిర్మిస్తున్న ఈ చిత్ర టైటిల్ అనౌన్స్‌మెంట్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఈ రోజు రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే టైటిల్‌కు తగినట్లే కంప్లీట్ రోలర్ కోస్టర్ లవ్ ఎంటర్ టైనర్ గా “లవ్ జాతర” సినిమా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ అందిస్తుండగా.. సుజాత సిద్ధార్థ్ డీవోపీగా వ్యవహరిస్తున్నారు. “లవ్ జాతర” కు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలోనే మేకర్స్ ఇవ్వబోతున్నారు. నటీనటులు : అంకిత్ కొయ్య, మానస చౌదరి, తదితరులు. టెక్నికల్ టీమ్: డీవోపీ సుజాత సిద్ధార్థ్, మ్యూజిక్ చేతన్ భరద్వాజ్, బ్యానర్ యూజీ ప్రొడక్షన్స్, పీఆర్ఓ జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), మార్కెటింగ్ హౌస్ ఫుల్, ప్రొడ్యూసర్ కంకణాల ప్రవీణ, రచన, దర్శకత్వం గోపీనాథ్ రెడ్డి .



## సోషియోఫాంటసీగా ‘దీర్ఘాయుష్మాన్ భవ’

**ఇప్పటివరకు వచ్చిన** ప్రేమకథా చిత్రాలకు భిన్నంగా సోషియో ఫాంటసీ ప్రేమకథతో సినిమాగా ‘దీర్ఘాయుష్మాన్ భవ’ చిత్రాన్ని తెరకెక్కించారు. కార్తీక్‌రాజు, మిస్తి చక్రవర్తి హీరో హీరోయిన్లు. ఎం.పూర్ణానంద్ దర్శకత్వం వహించారు. త్రిపుర క్రియేషన్స్ పతాకంపై వంకాయలపాటి మురళీకృష్ణ నిర్మించారు. సెన్సార్ కార్యక్రమాలను సైతం పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని జులై 11న విడుదల చేయబోతున్నట్లు నిర్మాత వంకాయలపాటి మురళీకృష్ణ తెలిపారు. చక్కటి ఫ్యామిలీ కథాశంతో రెండున్నర గంటలపాటు ప్రేక్షకులను అలరింపజేసే వినోదంతో ఈ చిత్రాన్ని మలచడం జరిగిందని ఆయన చెప్పారు. సోషియో ఫాంటసీ కావడంతో గ్రాఫిక్స్‌కు ప్రాధాన్యం ఇచ్చాం. ఏ పాటకు ఆ పాట ఆహ్లాదభరితంగా ఉంటుందని అన్నారు. యూత్‌తో పాటు అన్ని వర్గాల



ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించామని చెప్పారు. దర్శకుడు ఎం.పూర్ణానంద్ మాట్లాడుతూ, ఈ చిత్రంలోని పాత్రలలో ఎవరికి వారు పోటీపడి నటించారు. జబర్దస్త్ ఆర్టిస్టుల కామెడీ ఆద్యంతం నవ్వుల పూలు పూయిస్తుంది. హీరో, హీరోయిన్లు తమ పాత్రలలో ఒదిగిపోయారు. సీనియర్ నటి ఆమని నటన ఓ హైలైట్. మొత్తం మీద ఓ మంచి చిత్రాన్ని చూసిన అనుభూతి ప్రేక్షకుడికి కలుగుతుంది. ఆ విషయంలో మా టీమ్ సక్సెస్ అయినట్లు నమ్మకంగా చెప్పగలం అని అన్నారు.

## ‘ఓ భామ అయ్యో రామ’ నుంచి లిరికల్ వీడియో సాంగ్ విడుదల

**సినిమా సినిమాకు** డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ‘ఓ భామ అయ్యో రామ’. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది. కాగా ఈ చిత్రం నుంచి తాజాగా ‘గల్లి స్టెప్’ లిరికల్ వీడియోను విడుదల చేశారు. ‘ఓ మెరుపులా చిందులే వేయారా’ అంటూ కొనసాగే ఈ పాటను కథానాయకుడు సుహాస్ ఆలపించడం విశేషం. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించిన ఈ పాటకు సంగీత దర్శకుడు రథన్ స్వరాలు అందించారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ సుహాస్ ఆలపించిన ఈ మాస్ సాంగ్ నేటి ట్రెండ్‌కు తగిన విధంగా ఉంటుంది. ప్రతి గల్లిలో తీన్‌మార్ సాంగ్‌లా ఈ సాంగ్ సన్సేషన్ క్రియేట్ చేస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. క్యూట్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ఆడియన్స్‌ను ఎంటర్‌టైన్ చేస్తుంది. హీరో సుహాస్, మాళవిక మధ్య వచ్చే లవ్ సీన్స్ కూడా అలరించే విధంగా ఉంటాయి. సుహాస్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రమిది. తప్పకుండా ఈ చిత్రం అందరికి కొత్త అనుభూతినిస్తుంది. జూలై 11న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ నిర్మాత హరీష్ కథ చెప్పగానే క్వాలిటీగా తీద్దామని చెప్పాడు. ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ ప్రొడక్ట్ క్వాలిటీగా రావడానికి ఆయనే కారణం. మణికందన్ ఫోటోగ్రఫీతో ఈ సినిమాను చాలా కలర్‌ఫుల్‌గా మలిచాడు.





శ్రద్ధా దాస్

# 'పవర్‌ఫుల్ లేడీ' గా ప్రశంసలు ..



పర్యావరణానికీ, ఆరోగ్యానికీ హానికారకమైన శానిటరీ నాప్కిన్ల ఉపయోగాన్ని నిర్మూలించా లనుకున్నారీమె. హాయిగా కూర్చోక... ఎండనకా, వాననక తిరగడం అవసరమా అన్నారంతా. అవేమీ లెక్కచేయకుండా... పనిచేయడం మొదలుపెట్టారు దార అరుణ. "అప్నా గ్రీన్ ప్రొడక్ట్స్" అంకురంతో ఏడేళ్లుగా సేవలందిస్తూ గుర్తింపు సంపాదించుకున్నారు.

మాది విజయవాడ పుట్టి పెరిగింది మాత్రం హైదరాబాద్‌లోనే, ఎంబీఏ ఫైనాన్స్ చదివి, కొన్నాళ్లు ఉద్యోగమూ చేశాను. పెళ్లయ్యాక మానేశా మావారు దార నాగరాజు, ఐటీ ఉద్యోగి, ఇల్లూ, పిల్లల బాధ్యతలతో పదిహేనేళ్లు గడిచిపోయాయి వాళ్ళు పెరిగి స్కూళ్లకు వెళ్లే వయసొచ్చాక మళ్లీ కెరియర్‌పై దృష్టి పెట్టాను. ఈ రంగంవైపు ఎలా? మా పిల్లలు చదివే స్కూల్లోనే టీచరుగా పనిచేసేదాన్ని. ఓసారి మా స్నేహితురాలు ఒకరు... మెన్‌స్ట్రువల్ హైజీన్ కోసం ఒక స్పీచ్ రాసివ్వాల్సిందిగా కోరారు. నేను రాసి ఇచ్చింది ఆమెకు చాలా నచ్చింది. తనతో కలిసి అవగాహన కార్యక్రమాల్లో పనిచేయమని అడిగింది. సామాజిక సేవ కోసం నావంతుగా భావించి నేనూ ముందడుగేశా.

**ఎదురైన ఇబ్బందులు...**

నెలసరుల్లో పరిశుభ్రత, ప్యాడ్స్ వాడకం గురించి చెప్పేటప్పుడు వినడానికే చికాకుపడేవారు. సింథటిక్ ప్యాడ్స్ వద్దు.. ప్రత్యామ్నాయాలు ఉన్నాయని చెబితే 'మాటలేనా... ప్రొడక్ట్స్ ఎక్కడా... అని అడిగేవారు. దాంతో కొద్దికొద్దిగా డబ్బు జమ చేసుకుని నా స్నేహితురాలితో కలిసి సంస్థను ప్రారంభించా. విజయాన్ని ఊహించారా? కోవిడ్ వల్ల నా ఫ్రెండ్ వెనకడుగు వేసింది. అది మొదలు నేనొక్కదాన్నే కానీ చేసే పని ఆగిపోకూడదన్న పట్టుదల మాత్రం ఉంది. అదే నన్ను నడిపింది. ఇప్పుడు హైదరాబాద్‌లోనే కాదు దేశవ్యాప్తంగా మా సేవలు అందుతున్నాయి. ఝార్ఖండ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలతో కలిసి గ్రామీణ మహిళలకు వీటి తయారీ గురించి చెప్పాను. 'పవర్ విమెన్' అన్న ప్రశంసలూ అందుకున్నా. ఇన్‌సినరేటర్ కోసం చెప్పండి?

**ప్యాడ్స్ వాడకం తర్వాత...** అవన్నీ ఒకేచోట పోగవకుండా సహాయం యంత్రం ఇది. దీని ధర రూ.10 వేల నుంచే జరిగింది. సేకరించిన వ్యర్థాలన్నీ ఇందులో వేసి కాల్చేయొచ్చు. కలప, అరటి, గులాబీ, గుజ్జులతోనే ప్యాన్ని తయారుచేస్తాం కాబట్టి మండేటప్పుడు కాలుష్యం ఏర్పడుతుందని భయపడక్కర్లేదు. స్కూళ్లూ, కాలేజీల్లో మా ప్యాడ్స్ పిల్లలకు అందుబాటులో ఉంటున్నట్లే.. ఇన్‌సినరేటర్ కూడా ఉండాలన్నదే నా లక్ష్యం. ఏర్పడుతుందని భయపడలేదు. స్కూళ్లూ, కాలేజీల్లో మా ప్యాడ్స్ పిల్లలకు అక్కడ ఉంటున్నట్లే.. ఇన్సిరెటర్ కూడా ఉండాలన్నదే నా లక్ష్యం. □

# వాడిన పూలతో మహిళలకు ఉపాధి



**ఇళ్లలో పూజ కోసం ఉపయోగించిన పూలను మరుసటి రోజు వృథాగా పడేయడం అలవాటే అదే పెద్ద పెద్ద దేవాలయాల్లో అయితే ప్రతిరోజూ కిలోల కొద్దీ పూవ్వులు, పూల మాలలు వృథా అవడం చూస్తాం. వీటిని నదుల్లో పడేయడం వల్ల ఆ నీళ్లు కలుషితమవుతుంది.** అదే నేలపై పడేస్తే కొన్ని టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోతుంది. పర్యావరణానికి హాని కలిగించేవే! అందుకే ఈ వృథాను అరికట్టేం దుకు తన వంతుగా కృషి చేస్తున్న జమ్మూ కశ్మీర్‌కు చెందిన పాయల్ శర్మ. దేవాలయాల్లో వృథాగా పడేసే పూలను సేకరించి.. వాటితో వివిధ సుగంధ తయారుచేస్తోంది. ఆటు పర్యావరణాన్ని కాపాడటంతో పాటు ఇటు మహిళలకు ఉపాధి కూడా చూపుతోంది. ఇలా తనవ్యాపారంతో ఎంతోమంది స్ఫూర్తినిస్తోన్న పాయల్ గుర్చి తెలుసుకుందాం.

వాడిన వాటిని తిరిగి ఉపయోగించు కునేలా.. చిన్న పనులే పెద్ద మార్పు తీసుకొస్తాయి అనే మాటల్ని నమ్ముతుంది పాయల్, జమ్మూలోని రెహరి అనే ప్రాంతం ఆమెది. ఆమెకు దైవభక్తి ఎక్కువ. తరచూ అక్కడి దేవాలయాల్ని సందర్శించే పాయల్ దేవుని కోసం ఆలయాల అలంకరణ కోసం వాడిన పూలను నదులు, బహిరంగ ప్రదేశాలోపడేస్తున్నాట్లు తెలుసుకుంది. సాదారణ మనం పూజ కోసం వాడిన పూలను ఎంతో పవిత్రంగా భావిస్తాం. ఆలయాల్లోనూ అంతే! అయితే ఈ వాడిన పూలను నదుల్లో, భూమిపై పడేయడం వల్ల పర్యా వరణం కలుషితం అవుతుంది. ఈ సమస్యను గుర్తించాక దీనికి ఏదైనా పరిష్కార మార్గం చూపాలని పించింది. దేవుడి సేవకు వినియోగించిన ఈ పూలను వృథాగా పడేయకుండా.. వీటితో తిరిగి పూజ కోసం ఉపయోగించే ఉత్పత్తులనే తయారు చేస్తే బాగుం టుందనిపించింది. ఈ ఆలోచనలో నుంచి పుట్టిందే 'జెకె అరోమాటిక్స్. 2019లో ఈ సంస్థను ప్రారంభించా..'అంటూ తన బిజినెస్ జర్నీ గురించి చెబుతోంది పాయల్.

పూజ కోసం వాడిన పూలను రీసైక్లింగ్ చేసి..దానితో వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేయడం ఈ సంస్థ ముఖ్యో ద్దేశం. కొంతమంది వలంటీర్ల సహాయంతో స్థానికంగా ఉన్న దేవాలయాల నుంచి పూజకు ఉపయోగించిన పూలను, పూలమాలల్ని సేకరించారు. పాయల్ పూజ కోసం వాడిన పూలను వృథాగా పడేయకుండా మరో రకంగా ఉపయోగించేలా చేయాలన్నది నా ఆలోచన. ఇందులో భాగంగానే వాడిన పూలను సేకరించి వాటిని పూర్తిగా ఎండబెట్టి పొడి చేస్తాం. దీనికి సహజ సిద్ధమైన గేమ్స్, రెజిన్స్, గుగ్గిలం, అత్యవసర నూనెలు.. వంటి పదార్థాలు కలిసి వివిధ ఫ్లేవర్లలో అగరబ్తత్తీలు, హెర్బల్ ఆయిల్స్, సాంబ్రాణి ధూపపు ఉత్పత్తులను తయారు చేస్తున్నాం.. ప్రస్తుతం మా వద్ద లావెండర్, చందనం, మల్లె, గులాబీ, వంటి ఫ్లేవర్లతో కూడిన అగర్బత్తీలు, ధూపాలు లభ్యమవుతున్నాయి.

**.మహిళలకు ఉపాధి కల్పిస్తూ..!**

ఇలా సహజసిద్ధమైన ఉత్పత్తుల తయారీతో అటు పర్యావరణాన్ని కాపాడుతూనే.. ఇందులో స్థానిక మహిళల్ని భాగం చేస్తూ వారికి ఉపాధి మార్గాలూ చూపుతోంది పాయల్. జమ్మును ఆలయాల నగరంగా పలుస్తారు. పండగలు ప్రత్యేక సందర్భాల్లో పూజలు ఎక్కువగా నిర్వహిస్తారు. దీంతో పూల వాడకమూ పెరుగుతుంది. అయితే మొదట్లో దేవాలయాల్లో ఉపయోగించిన పూలను సేకరించడం సవాలుగా అనిపించేది. ఎందుకంటే వీటిని మాకిచ్చే వారు కాదు కానీ మా ఆశయం గురించి వివరించాక ఒప్పుకొన్నారు. ఇదనే కాదు.. పెట్టుబడి పరంగానూ పలు సవాళ్లు ఎందుర్కొన్నా ఈ క్రమంలో స్థానికంగా నిర్వహించే వివిధ అవగాహన కార్యక్రమాలలో పాల్గొంటూ.. వ్యాపార నిర్వహణ గురించి ప్రాథమిక మెలకువలు నేర్చుకున్నా. ఇక నా సంస్థ ద్వారా మహిళలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ప్రత్యేక అవగాహన కార్యనరకమాలు, వర్క్‌షాప్స్ వంటివి నిర్వహిసునతన్నా. వీటి ద్వారా అటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూనే.. ఇటు పూల వ్యర్థాలతో ఆయ వస్తువుల తయారీ గురించి నేర్చుకున్నా. ప్రస్తుతం మా వద్ద 30 మంది మహిళలు పనిచేస్తున్నారు. అంటోన్నపాయల్ తన సంస్థ ద్వారా 'స్వచ్ఛభారత్ అభియాన్', మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలకు ప్రత్యక్షం తన మద్దతు తెలుపుతోంది. ఇలా పాయల్ ఎకోఫ్రెండ్లీ వ్యాపారాన్ని స్ఫూర్తిగా తీసుకున్న పలువురు. వివిధ ప్రాంతాలలో ఈ తరహా వ్యాపారాలను ప్రారంభించడం గమనార్హం. □

# అసనాలు వేసేలా.. క్యాజువల్ వేర్‌కు స్టైల్‌గా..







యోగా.. ఇది ఈనాటిదా? అయిదు వేల ఏళ్ల క్రితం నుంచే మనదేశ సంస్కృతిలో అంతర్భాగం. శారీరకంగానే కాదు మానసికంగానూ దృఢంగా ఉంచే సాధనమిది. అందుకే మోడరన్ అమ్మాయిలూ దీనివైపు మొగ్గు చూపుతున్నారు. దినచర్యలో వ్యాయామాన్ని అంతర్భాగం చేసుకోవాలనుకునే వారి ప్రధాన ఎంపికా యోగానే అవుతోంది. సంప్రదాయ వ్యాయామ పద్ధతి కదా అని ఏవో ఒక దుస్తుల్లో చేసేద్దామంటే ఊరుకుంటారా ఏంటీ ఈ తరం అమ్మాయిలు. సౌకర్యానికి ప్రాధాన్యమిస్తూనే స్టైల్‌గానూ ఉండాలనుకుంటున్నారు. పైగా వాటిని వ్యాయామానికే పరిమితం చేయొద్దు.. క్యాజువల్ వేర్‌గానూ ఉపయోగించుకోవాలి అనుకుంటూన్నరు. అందుకు తగ్గట్టే ఆధునిక వస్త్రాలూ సిద్ధమవుతున్నాయి. అంగారకా, ధోతి, హారెమ్, ఫ్లో, బోహో ప్యాంట్లకు షార్ట్, మిడ్ లెంత్ టాప్‌లు జత చేసుకొని అమ్మాయిల మనసు దోచేస్తున్నాయి. కో ఆర్డ్ సెట్‌లను తలపించే జంప్‌సూట్‌లు, సైడ్ స్లిట్ డ్రెస్‌లు, లేయర్‌న ప్యాంట్ సెట్ల సంగతిక చెప్పనక్కర్లేదు. చూపరులను కళ్ల తిప్పుకోనివ్వకుండా చేస్తాయంటే నమ్మండి. ఖాదీ, ఆర్గానిక్ కాటన్ రేయాన్, సిల్క్ వంటి భిన్న వస్త్రరకాల్లోనూ దొరుకుతున్నాయి. మీ స్టైల్‌కు తగ్గదేదో ఎంచుకోవడమే తరువాయి. ఆసనాలు వేయడానికి అనువుగామీ ప్రత్యేకతను తెలియజేసేలా ఉండే వస్త్రశ్రేణి వీటిల్లో ఏది మరి?







# చిలకడ దుంప కట్లెట్



**కావలసినవి :** చిలకడదుంపలు-3, ఉప్పు-పావు చెంచా, కొత్తిమీర తరుగు-చారెడు, మొక్కజొన్న పిండి-3 చెంచాలు, పచ్చిమిర్చి-2, నిమ్మరసం, కారం, అల్లం తరుగు-చెంచా చొప్పున, జీలకర్ర పొడి, గరం మసాలా, ఛాట్ మసాలా- అర చెంచా చొప్పున, నూనె-2 చెంచాలు.

**తయారీ :** చిలకడదుంపలు ఉడికించి, పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో మొక్కజొన్న పిండి, పచ్చిమిర్చి ముక్కలు, నిమ్మరసం, ఉప్పు, అల్లం తరుగు, జీలకర్ర పొడి,గరం మసాలా, ఛాట్ మసాలా, కారం.. అన్నీ వేసి బాగా కలపాల. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని చేత్తో చిన్నగా ఒత్తుకోవాలి. కడాయిలో కాస్తనూనెవేసి.. బంగారు రంగు వచ్చే దాకాన వేయించుకోవాలి. అంతే ఘుమఘుమలాడే చిలకడదుంప కట్లుట్లు సిద్ధం. □

# టి.బిని పూర్తిగా నిరోధించలేమా? -2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

క్షయ మందులవల్ల ఊపిరితిత్తుల పనితీరు తగ్గిన వారిలో 27.9% చికిత్స ఆపివేసిన 3 సంవత్సరాల తర్వాత కూడా వ్యాధి లక్షణాలు కన్పించవచ్చు.

**రిస్క్ ఫ్యాక్టర్స్:** రద్దీగా ఉండే ప్రాంతాల్లో నివసించే వ్యక్తులు, బైళ్ళు ఆసుపత్రుల్లోని లాబ్ టెక్నీషియన్స్, హెల్త్ వర్కర్స్ డ్రగ్ రెసిస్టెంట్ టి.బి. ఉన్నట్లు తెలిసినవారితో గడపడం, తరచూ టి.బి. ఉన్న ఎండమిక్ ప్రాంతాల్లో నివశించడం, ప్రయాణాలు చేయడం, బైళ్ళు, వలసలు, శరణార్థుల్లో, హెచ్ఐవి/ఎయిడ్స్ కీమోథెరపీ, వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్న వారిలో రిస్క్ ఎక్కువ.

**రకాలు :** ఇది మందుల నిరోధకతని బట్టి 3 రకాలుగా కన్పిస్తుంది.

1. ఐసోనియాజిడ్ నిరోదక టి.బి. ఐసోనియాజిడ్‌కు ప్రతి ఘటన చూపే ఐసోలేట్ వల్ల ఏర్పడుతుంది. 2. రిఫాంపిసిన్ రెసిస్టెంట్ టి.బి. రిఫాంపిసిన్‌కు నిరోధకతను చూపే ఐసోలేట్ వల్ల ఏర్పడుతుంది. 3. పాలీ రెసిస్టెంట్ టి.బి. ఒకటి కంటే ఎక్కువ టి.బి. వ్యతిరేక ఔషధలకు నిరోధకతను కల్గి ఉండే ఒక ఐసోలేట్స్ వల్ల కలిగే టి.బి. 2. విస్తృత ఔషధ నిరోధక టి.బి. ఇది అరుదైనది. ప్రమాదకరమైనది. ఇది 9% కేసుల్లో ఉంటుంది.

భారత్‌లో 130,000 డిఆర్ టిబి కేసులు నమోదు అయ్యాయి. అందుల 35.8% చికిత్స పొందితే, 2,8% కొత్తకేసులు ప్రతి సంవత్సరం నమోదు అవుతున్నాయి. ఢిల్లీ కర్నాటక, ఆంధ్ర, రాజస్థాన్, తమిళనాడు, గుజరాత్ మధ్యప్రదేశ్, తెలంగాణాలో ఎక్కువగా ఎండిఆర్ టిబి కేసులు నమోదు కావడం విశేషం.

**వ్యాధి నిర్ధారణ :** ఫినోటైపింగ్ డ్రగ్ ససెప్టంకిలిటీ టెస్టింగ్ డిఎస్‌టి జీన్ ఎక్స్‌పర్ట్, ట్రూనాట్ పరీక్ష, కఫం పరీక్ష, రక్త పరీక్షలు చర్మ పరీక్ష పార్వర్డ్ మాలిక్యులర్ డయాగ్నోస్టిక్స్, ఎక్స్‌రే, స్కానింగ్ పరీక్షలలో పాటు హైరిస్క్ స్కానింగ్ టెస్ట్స్, వైరల్‌లోడ్ (హెచ్ఐవి/ఎడ్స్) మూత్ర పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

**చికిత్స :** క్షయవ్యాధి చికిత్సకుపయోగించే ఆంటి ట్యూబర్క్యులార్ మందులు టిబి క్రిముల్ని చంపలేవు. కాబట్టి ప్రత్యేక మందులతో చికిత్స చేయాలి. ఇది సంక్లిష్టమైన చికిత్స అని చెప్పవచ్చు. క్షయ మందుల్ని ఎంత మోతాదులో నోటిద్వారా/ఇంజెక్షన్ రూపంలో ఎంత తరుచుగా, ఎంత కాలం తీసుకోవాలనేది రోగి ఆరోగ్య పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. హెచ్‌డిఆర్, టిబి ఉంటే టి.బి.క్రిముల్ని చంపేంత బలమైన నాణ్యమైన, ప్రత్యేకమైన మందులతో చికిత్స వైద్య పర్యవేక్షణలో చేయాలి. వ్యాధి లక్షణాల్ని బట్టి, మందుల సైడ్ ఎఫెక్ట్‌ని బట్టి చికిత్సని మధ్యలో ఆపకూడదు. ఎండిఆర్-టిబి సోకిన వ్యక్తి నుండి వ్యాధి సోకిన వ్యక్తికి నేరుగా వ్యాపిస్తుంది. గతంలో చికిత్స చేయనివ్యక్తి కూడా ఎండిఆర్ టిబి క్రొత్తకేసుని అభివృద్ధి చేయడాన్ని ప్రైమరీ ఎండిఆర్ టిబి అని అంటారు. ఇది 75% కేసుల్లో కన్పిస్తుంది. టి.బి. యొక్క నాన్ రెసిస్టెంట్ స్టెయిన్ ఉన్న వ్యక్తికి సరిపడే చికిత్స అందించబడినప్పటికి పొందిన ఎండిఆర్ టిబి అభివృద్ధి చెందుతుంది. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో ఎండిఆర్/ఆర్ఆర్ఆర్ టిబిని త్వరితగతిన నిర్ధారించడం సాధ్యం కాదు. దీని చికిత్స సుదీర్ఘమైనది (6-24 నెలలు), ఖరీదైనది, కష్టమైనది, ఎందుకంటే మైకోబాక్టీరియం జన్యు పరమైన మార్పులకు లోనవు తుంది. కాబట్టి తగిన మందుల కలయికతో చికిత్స అందించేట ప్పుడు డ్రగ్ సెన్సిటివిటీ టెస్ట్‌లు, సైడ్ ఎఫెక్ట్స్ రాకుండా చూడాలి. నయమయ్యేవరకు రోగికి శారీరక, మానసిక మద్దతు ఇవ్వాలి. రోగిని సపరేట్‌గా ఉంచి చికిత్స చేయాలి. సాధారణ చికిత్స కంటే 10-100 రెట్లు ఖర్చు ఎక్కువగా ఉంటుంది. కాబట్టి సకాలంలో పరీక్షలు చేయాల్సి ఉంటుంది. వ్యక్తిగతంగా రోగిని నయం చేయడమే కాకుండా వ్యాధి ప్రసారాన్ని నిరారించడమే దీని లక్ష్యం అవసరమైతే శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుంది. వేగవంత మైన రోగనిర్ధారణ మరియు చికిత్స ద్వారా కంటిన్యూగా జ్వరం రావడాన్ని కంట్రోల్ చేయాలి. పారాసిటమాల్ టాబ్లెట్స్ ఎక్కువగా వాడరాదు. స్పాంజింగ్ ద్వారా టెంపరేచర్‌ని కంట్రోల్ చేయాలి. 4-5 క్రియశీల మందులు అవ సరం. సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఇమ్యూనిటీని పెంపొందించే శారీ రక మానసిక ఆరోగ్యం, విశ్రాంతి అవసరం, దీనికి కుటుంబ, స్నేహితుల సహకారం ముఖ్యం. సెల్‌వాల్ సంశ్లేషణ, ప్రోటీన్ సంశ్లేషణ, న్యూక్లియర్ ఆసిడ్ సంశ్లేషణ నిరోధాన్ని బట్టి మందుల్ని ప్రతిరోజూ ఒకే సమయంలో తీసుకోవాలి. నొప్పి ఉపశమనం కోసం నాన్‌స్టీరాయిడ్ ఆంటీ ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్స్‌ను ఎంచుకోవాలి. □

# పూరీ జగన్నాథుడు



శ్రీకృష్ణుని స్థిర విశ్వాస క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన పూరీకి శ్రీక్షేత్రమనే పేరు కూడా ఉంది. ఎక్కడైనా ఏ దేవుడైనా సతీ సమేతంగానో, ఏకమూర్తిగానో వెలుస్తాడు. కానీ పూరీలో సోదరుడు. బలరాముడు, సోదరి సుభద్రలతో కలిసి కొలువుతీరిన కృష్ణుడు జగన్నాథుని పేరుతో పూజలందుకుంటున్నారు. ఇది జగన్నాథుని పురం కనుక జగన్నాదపురి అని పిలిచేవారు. కాలక్రమేణా అటు దిటు మారి.. పురం జగన్నాథ్.. పూరీ జగన్నాదగా స్థిరపడింది. శ్రీరాముడు నిరంతరం తననే సేవించి, తన జీవించిన లక్ష్మణుడి పట్ల ప్రేమ కోసమే, ఆదరణలతో పై జన్మలో నీకు తమ్ముడినై సేవిస్తాను అని వరమిచ్చాడు. ఆ ప్రకారం లక్ష్మణుడు బలరాముడిగా, రాముడు శ్రీకృష్ణుడిగా జన్మించారు. శ్రీరాముడు సీతాదేవి, లక్ష్మణులతో కూడి దర్శనం ఇస్తున్నట్లే శ్రీకృష్ణుడు అన్న చెల్లెళ్లతో కూడి దాదాపు వెయ్యి అడుగుల ఎత్తులో శ్రీమహావిష్ణువు ఆయుధమైన సుదర్శన చక్రాకారంలో ఉన్న పూరీ. జగన్నాథ ఆలయానికి దిక్కుల ద్వారా ఉండటం విశేషం. ఏటు నుంచి అయినా లోనికి వెళ్లవచ్చు. ఇక్కడి దేవతలు చెక్కతో చేసిన వారు మూర్తులు ఆలయంలో అనేక నియమాలున్నాయి. వంట కోసం మట్టి కుండలను మాత్రమే వాడతారు. నిత్యం 56 రకాలు నైవేద్యాలు నివేదిస్తారు. ఉదయం ఆధ్యాత్మిక చింతన, పారమార్థిక ప్రయోజనాలను చేకూరుస్తూ సామాజిక ఐక్యతను పెంచే ఉత్సవం రథయాత్ర ఏటా 9 రోజులు సాగే ఈ రథయాత్ర ఆషాడ శుక్ల విదిద మొదలై దశమినాడు ముగుస్తుంది. నిజానికి వైశాఖ శుద్ధ విదియ నాడే రథయాత్ర కోసం పనులు ప్రారంభిస్తారు. అక్షయ తృతీయనాడు రథాల తయారీకి శ్రీకారం మడతారు. శ్రీకృష్టమైన కలపను సేకరిస్తారు. జగన్నాథుని. రథం పేరు నందికోశ బలభద్రుని రథం తాళధ్వజం సుభద్రాదేవి రథం పేరు దర్పదలన్. అన్నీ సిద్ధం చేయడానికి రెండు నెలలు పడుతుంది. జగన్నాథుని రథానికి దారకుడు, బలభద్రుని రథానికి మాటలి, సుభద్రాదేవి రథానికి అర్జునుడు సారథులు. □


ఆధ్యాత్మికం

# స్కేళ్లను విరగ్గొట్టేస్తున్నారా ?

స్కేలు చాల అవసరం, లేకపోతే పనే జరగదు



అన్నట్లు పిల్లలు స్కేళ్లను తెగ కొంటారు. అంత మారాం చేసికొని పించుకుంటారా.. ఎన్ని రోజులు ఉంచుతారు? ఒక్కోసారి రెండు రోజుల్లోనే రెండు ముక్కలు చేసి చేతిలో పెడతారు. పైగా 'పౌచ్‌లో పెడితే విరిగింది, పక్కవాడు విరగ్గొట్టాడు అని బోలెడు కబుర్లు చెబుతారు. ఆటలాడుతూనో, చూడకుండా తొక్కో విరిగేవీ ఎక్కువ తరవాతేంటి.. మళ్లీ కథ మొదటికే.. ఇంకోటి కావాలంటూ ఏడుపు. ఇలా ఎన్నని కొంటాం చెప్పండి? అలాగని కొనకుండానూ ఊరుకోలేం. అందుకే.. ఈ ఫ్లెక్సిబుల్ లేదా బెండబుల్ రూలర్స్‌ని తెచ్చేయండి.



భిన్నరంగుల్లో, కార్టూన్ రూపాల్లో చూడటానికి అందంగా ఉండటమే కాదు..ఏం చేసినా త్వరగా విరగవు. కొన్నింటినైతే బ్రేస్‌లెట్‌లానూ పెట్టుకోవచ్చు. హమ్మయ్యా.. ఒక బాధ తప్పిందని మీకూ అనిపిస్తోందా? అయితే వెదికేయండి. ఆన్‌లైన్ వేదికల్లో దొరుకు తున్నాయి. □

# నేరేడులో ఎన్ని సుగుణాలో..



నేరేడులో ఎన్ని సుగుణాలో.. నల్లగా నిగనిగలాడే నేరేడు పండును చూస్తేనే నోరూరిపోతుంది. కండ తక్కువ, గింజ పెద్దది కనుక ఎన్ని తిన్నా తిన్నట్టే ఉండదు. ఇవి రుచిలోనే కాదు, ఆరోగ్యం అందించడంలోనూ ముందుంటాయి. వీటితో ఎన్ని లాభాలున్నాయంటే.

✦. నేరేడుపండ్లు తినటం వల్ల శరీరానికి అవసరమైన క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, భాస్వరం, పొటాషియం, సోడియం, సల్ఫర్, థియామిన్‌ఖ, రిబోఫ్లేవిన్, ఫోలిక్ యాసిడ్, ఎ,బి1, బి2, బి3, బి5, బి6, సి-విటమిన్లు అందుతాయి. రక్తపోటును తగ్గిస్తాయి, కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రిస్తాయి. గుండెకు మేలు చేస్తాయి.

✦.బరువు తగ్గటంలో తోడ్పడతాయి. ✦. కీళ్లనొప్పు లను నివారిస్తాయి. ✦ కంటిచూపును మెరుగుపర స్తాయి. ✦. గొంతులో వచ్చే సమస్యలను నివారిస్తాయి.

✦. జుట్టు రాలదు. కుదుళ్ల దృఢంగా ఉంటాయి.

✦ శరీరంలో చేరిన మలినాలను హరింపచేస్తాయి.

✦. కాలేయాన్ని సంరక్షిస్తాయి.

✦ మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతాయి.

✦ చర్మం కాంతితో మెరిసేలా చేస్తాయి.

✦ మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి.

✦. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. □

# టీమిండియాకు ప్లానింగ్ లోపం



## ఫీల్డింగ్ నుండి లోయర్ ఆర్డర్ వరకూ వైఫల్యం

## రెండో టెస్టుకు టీమిండియా గట్టెక్కేనా?

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత్ ఘోర పరాజయం చవిచూసింది. ఈ మ్యాచ్‌లో ఐదు సెంచరీలు చేసినప్పటికీ విజయం దక్కలేదు. చిన్న చిన్న పొరపాట్లతో భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. భారత్ ఓటమికి ప్రధాన కారణాల్లో ఫీల్డింగ్ లోపాలు ఒకటి. ముఖ్యంగా యశస్వి జైస్వాల్ వదిలిపెట్టిన క్యాచ్‌లు మ్యాచ్ ఫలితాన్ని మార్చేశాయి. బెన్ డకెట్ తొలి, రెండో ఇన్నింగ్స్‌లోను జైస్వాల్ క్యాచ్‌లు మిస్ చేశాడు. దీంతో క్రీజులో ఎక్కువ సేపు ఉండి ఇంగ్లాండ్‌కు సూపర్ నాక్ ఆడాడు. రెండో ఇన్నింగ్స్‌లో 97 పరుగుల వద్ద వదిలిన క్యాచ్ తర్వాత డకెట్ మరో 51 పరుగులు చేశాడు. ఆరంభంలోనే బెన్ డకెట్ ఇచ్చిన క్యాచ్‌లను బుమ్రా, రిషబ్ పంత్‌లు కూడా వదిలేసారు. మొదటి ఇన్నింగ్స్‌లో 5 క్యాచ్‌లు వదిలేశారు. రెండోఇన్నింగ్స్‌లోకూడా అదే సంఖ్యలో క్యాచ్‌లు మిస్‌చేశారు. ఇక లోయర్ ఆర్డర్ బ్యాటింగ్ మరీ దారుణంగా ఉంది. భారత బ్యాటింగ్ మొదటి ఇన్నింగ్స్‌లో 430/3 పరుగులతో బలమైన స్థితిలో ఉండి 471 వద్ద ఆలౌటైంది. చివరి 7 వికెట్లు కేవలం 41 పరుగులకే కోల్పోయింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. చివరి 6 వికెట్లు కేవలం 31 పరుగులకే పడిపోయాయి. రెండు ఇన్నింగ్స్‌లలో టెయిల్ ఎండ్ ఆటగాళ్లు పెద్దగా రాణించలేకపోయారు. ఒత్తిడి తట్టుకోలేక పోయారు. అలాగే భారత స్టార్ బౌలర్లు మ్యాచ్ చివరిరోజు తమ సామర్థ్యాన్ని చూపలేక బౌలింగ్‌లో తేలిపోయారు. జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్, శార్దూల్ ఠాకూర్ వంటివారు డకెట్-క్రాలీ భాగస్వామ్యాన్ని ఛేదించడంలో విఫలమయ్యారు. డకెట్ 149 పరుగులతో ఆడగా, క్రాలీ 65 పరుగులు చేశాడు. మైదానం మారుతున్న సమయంలో బంతికి స్పిన్, బౌన్స్ తగ్గిపోవడం కూడా బౌలర్లకు అనుకూలించలేదు. తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా 5 వికెట్లు తీసుకుని పర్వాలేదనిపించినా అప్పటికే ఇంగ్లాండ్ బిగ్ స్కోర్ మార్కును దాటింది. మిగతా బౌలర్లు రాణించలేకపోయారు. రెండో ఇన్నింగ్స్‌లో అయితే, మొత్తంగా బౌలర్లు ప్రభావం చూపలేకపోయారు. కాగా భారత్ టీం ఒత్తిడిని జయించలేక పోయింది. 371 పరుగుల లక్ష్యాన్ని డిఫెండ్ చేయడం ఓ సవాల్ అయినా, బౌలింగ్ యూనిట్ చివరి రోజు భారత్ పూర్తిగా ఒత్తిడిలో పడిపోయింది. బ్యాటింగ్‌లో సెంచరీలు చేసిన జట్టుకు, విజయం వైపు దూకుడుగా వెళ్లే ఆత్మవిశ్వాసం కనిపించలేదు. ఫీల్డింగ్‌లో జరిగిన చిన్నచిన్న తప్పిదాలు మ్యాచ్‌పై ప్రభావం చూపాయి. ఇంగ్లాండ్ బ్యాటింగ్ సమయంలో భారత ప్లేయర్లలో ఒత్తిడి కనిపించింది. ముఖ్యంగా బౌలర్లు వికెట్లు పడకపోవడంతో ఇది స్పష్టంగా కనిపించింది. ఇది ఫీల్డింగ్‌పై కూడా ప్రభావం చూపించింది.



అనిష్ భన్వాలా



నర్మద నితిన్

## త్రిశూల్ షూటింగ్ రేంజ్‌లో..

# భారత్ షూటర్ల విజయం

## అగ్రస్థానంలో అనిష్, నర్మద

**న్యూఢిల్లీ:** త్రిశూల్ షూటింగ్ రేంజ్‌లో భారత్ షూటర్లు అనిష్ భన్వాలా, మహిళల విభాగంలో నర్మద నితిన్ విజయం సాధించారు. డెహ్రాడూన్‌లోని మహారాణా ప్రతాప్ స్పోర్ట్స్ కాలేజీలోని త్రిశూల్ షూటింగ్ రేంజ్‌లో శుక్రవారం జరిగిన 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ పురుషుల జాతీయ సెలక్షన్ ట్రయల్4లో ఒలింపియన్ అనిష్ భన్వాలా వరుసగా రెండోసారి విజయం సాధించాడు. ఫైనల్స్‌లో అనిష్ 30 పాయింట్లు సాధించాడు, ఇండియన్ నేవీకి చెందిన ప్రదీప్ సింగ్ షెకావత్ రెండవ స్థానంలో నిలిచాడు, అతని రాష్ట్ర సహచరుడు ఆదర్శ్ సింగ్ 23 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచాడు. అంతకుముందు, అనిష్ స్టేజ్ 1లో 291 పాయింట్లు సాధించి మొత్తం 584-20 స్కోరుతో మొదటి స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించిన తర్వాత, క్వాలిఫికేషన్ స్టేజ్ 2లో 293 పాయింట్లు జోడించాడు. ఆదర్శ్ 581-14 స్కోరుతో రెండవ స్థానంలో నిలిచాడు, మన్‌దీప్ సింగ్ 579-16 స్కోరుతో మూడవ స్థానంలో నిలిచాడు. భవేష్ షెకావత్ (577-10), ఉదయవీర్ సిద్ధు (576-15), మరియు ప్రదీప్ (574-22) అర్హత రౌండ్ నుండి మొదటి ఆరు స్థానాల్లో నిలిచారు. దీనితో, అనిష్, నీరజ్ కుమార్ మరియు ఆదర్శ్ 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ జాతీయ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచారు, సెప్టెంబర్‌లో చైనాలోని నింగ్బోలో జరిగే ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లు 2025 మరియు ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్‌కు అర్హత సాధించే అవకాశం ఉంది. ఇక మహిళల విభాగంలో ఎయిర్ రైఫిల్ ట్రయల్3లో నర్మద విజయం సాధించింది. మహిళల 10 మీటర్ల రైఫిల్ ట్రయల్స్‌లో నర్మద నితిన్ 253.7 స్కోరుతో ట్రయల్3లో అగ్రస్థానంలో నిలిచింది, సోనమ్ మస్కర్ 252 స్కోరుతో రెండవ స్థానంలో నిలిచింది. రాజశ్రీ సాంచెటి 230 స్కోరుతో మూడవ స్థానంలో నిలిచింది. అంతకుముందు, అర్హత రౌండ్‌లో మెహులి ఘోష్ 632.2 స్కోరుతో, సోనమ్ 632.1 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచారు. రాజశ్రీ 631.9 స్కోరుతో మూడో స్థానంలో నిలిచారు, శ్రేయ అగర్వాల్ (630.5), విదర్శ కె. వినోద్ (630.3), నర్మద (629.5), అయోనికా పాల్ (629.4), ధ్యానేశ్వరి పాటిల్ (629.3) టాప్ ఎనిమిదో స్థానంలో ఉన్నారు.

## యుఎస్ ఓపెన్ బ్యాడ్మింటన్..

## క్వార్టర్ ఫైనల్స్‌కు ఆయుష్, తన్వి



**న్యూఢిల్లీ:** యుఎస్ ఓపెన్ సూపర్ 300 టోర్నమెంట్-2025లో భారత మహిళ, పురుషుల యువ షట్లర్లు క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. అమెరికాలోని అయోవాకు చెందిన మిడ్-అమెరికా సెంటర్‌లో జరిగిన మ్యాచ్‌లో ఆయుష్ శెట్టి మరియు తన్వీశర్మ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. ఆయుష్ శెట్టి తన దేశస్థుడు తరుణ్ మన్నెపల్లిపై మూడు గేమ్‌ల (21-12, 13-21, 21-15) హోరాహోరీగా జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో విజయం సాధించగా, తన్వి థాయిలాండ్‌కు చెందిన పిచ్చమోన్ ఒపట్నిపుత్‌ను 21-18, 21-16 తేడాతో ఓడించింది. క్వార్టర్ ఫైనల్లో ఆయుష్ మాజీ జూనియర్ ప్రపంచ ఛాంపియన్ చైనీస్ తైపీకి చెందిన కువో కువాన్‌లిన్‌తో తలపడనున్నాడు. అలాగే మహిళల విభాగంలో మొదటి రౌండ్‌లోనే రెండో సీడ్ క్రీడాకారిణిని ఓడించిన 16 ఏళ్ల తన్వి, 2025లో తన తొలి వరల్డ్ టూర్ ఈవెంట్‌లో చివరి ఎనిమిది స్థానాలకు చేరుకోవడానికి ఉన్నత ర్యాంక్ ఉన్న క్రీడాకారిణిపై వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. క్వార్టర్ ఫైనల్స్‌లో తన్వి మలేషియాకు చెందిన కరుపతేవన్ లెత్సనాతో తలపడనుంది, ఆమె భారత్‌కు చెందిన ఆకర్షి కశ్యప్‌పై మూడు గేమ్‌లతో (21-17, 20-22, 21-13) విజయం సాధించి చివరి ఎనిమిది స్థానాల్లో తన స్థానాన్ని బుక్ చేసుకుంది. ఇక పురుషుల డబుల్స్‌లో, భారత యువ ద్వయం హరిహరన్ అంసకరుణన్-రూబన్ కుమార్ రెంథినసబాపతి కెనడా జోడీ లై-యాకురాపై వరుస గేమ్ (21-10, 21-17) విజయం సాధించారు. ఇంతలో, ఇతర యువ భారత మహిళా సింగిల్స్ క్రీడాకారిణులు, అన్మోల్ ఖర్బ్ మరియు ఇరా శర్మ, డానిష్ మరియు ఉక్రేనియన్ ప్రత్యర్థుల చేతిలో తమ తమ మ్యాచ్‌ల్లో ఓడిపోయి రెండవ రౌండ్‌లోనే పోటీ నుండి నిష్క్రమించారు.

# ఓటమి దిశగా బంగ్లాదేశ్

## రెండో ఇన్నింగ్స్‌లో 96 రన్స్‌తో శ్రీలంక ఆధిక్యం



**న్యూఢిల్లీ:** రెండో టెస్టులో బగ్లాదేశ్ ఓటమి దిశగా సాగుతోంది. మూడోరోజు శుక్రవారం ఆట ముగిసే సమయానికి బంగ్లా జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు కోల్పోయి 115 పరుగులు మాత్రమే చేసింది. శ్రీలంక తొలి ఇన్నింగ్స్ స్కోరుకు బంగ్లాదేశ్ ఇంకా 96 పరుగులు వెనకబడి ఉంది. లిట్టన్ దాస్ (13) క్రీజులో ఉన్నాడు. లంక బౌలర్లు ధనంజయ డిసిల్వ (4-1-13-2), ప్రభాత్ జయసూర్య (15-2-47-2), తిరిందు రత్నాయకే (2.4-0-10-1), అశిత ఫెర్నాండో (8-1-22-1) చెలరేగడంతో బంగ్లా జట్టు సెకండ్ ఇన్నింగ్స్‌లో పేకమేడలా కూలుతోంది. ఆ జట్టు ఆటగాళ్లు ఒక్కరు కూడా క్రీజ్‌లో కుదురుగా నిలబడలేకపోయారు. ఇప్పటి వరకూ ఔటైన 6 గురు రెండంకెల స్కోర్లు మాత్రమే చేయగలిగారు కానీ భారీ స్కోర్ చేయలేకపోయారు. షద్మాన్ ఇస్లాం 12, అనాముల్ హక్ 19, మొమినుల్ హక్ 15, నజ్ముల్ షాంటో 19, ముష్ఫికరల్ రహీం 26, మెహిది హసన్ 11 పరుగులకు ఔటయ్యారు. 290/2 స్కోర్ వద్ద శుక్రవారం ఆటను ప్రారంభించిన శ్రీలంక మరో 168 పరుగులు జోడించి మిగిలిన 8 వికెట్లు కోల్పోయింది. ఓవర్‌నైట్ బ్యాటర్ నిస్సంక తన సెంచరీకి మరో 12 పరుగులు జోడించి 158 పరుగుల వద్ద ఔటయ్యాడు. మరో ఓవర్‌నైట్ బ్యాటర్ జయసూర్య తన వ్యక్తిగత స్కోరుకు మరో 5 పరుగులు జోడించి ఔటయ్యాడు, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లలో కుశాల్ మెండిస్ (84) సెంచరీకి చేరువై ఔట్ కాగా, కమిందు మెండిస్ (33) ఓ మోస్తరు స్కోరు చేశాడు. అంతకు ముందు దినేష్ చండిమల్ (93) తృటిలో సెంచరీ మిస్ కాగా, లహీరు ఉడార 40 పరుగులు చేశాడు. మొత్తంగా శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 458 పరుగులకు ఆలౌట్ అయింది. బంగ్లా బౌలర్లలో తైజుల్ ఇస్లాం 5, నయిమ్ హసన్ 3, నహిద్ రాణా ఒక వికెట్ పడగొట్టారు. అంతకు ముందు బాంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులకు ఆలౌట్ అయింది.

## ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో..

# ఛాంపియన్‌గా భారత్ మహిళా జట్టు

**న్యూఢిల్లీ:** ఆసియా ఛాంపియన్‌షిప్‌లో మహిళల ఫ్రీస్టైల్ పోటీలో భారత మహిళా రెజ్లింగ్ జట్టు ఓవరాల్ ట్రోఫీని కైవసం చేసుకుంది. వియత్నాంలోని వుంగ్ టౌలో జరిగిన సీనియర్ ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో అండర్23 మహిళల రెజ్లింగ్ జట్టు విజయం సాధించిన తర్వాత, అండర్17 మహిళా రెజ్లర్లు కూడా అసాధారణమైన ధైర్యం, దృఢ సంకల్పం మరియు నైపుణ్యాన్ని ప్రదర్శించారు. భారత్ మహిళల జట్టు వెయిట్ విభాగాలలో ఆధిపత్యం చెలాయించింది, మొత్తం 10 పతకాలు గెలుచుకుంది 5 స్వర్ణాలు, 3రజతాలు మరియు 2కాంస్యాలు, తద్వారా 215 పాయింట్లతో ఛాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకుంది. చైనా 151 పాయింట్లతో రెండవ స్థానంలో ఉండగా, జపాన్ 149 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచింది. భారత్ అండర్17 ఫ్రీస్టైల్ రెజ్లింగ్ జట్టు 3 స్వర్ణాలు, 2 కాంస్య పతకాలను కైవసం చేసుకుంది. మొత్తం మీద మొదటి మూడు ర్యాంకింగ్‌లలో తృటిలో స్థానం కోల్పోయి జట్టు ట్రోఫీని గెలుచుకోలేకపోయినప్పటికీ, వ్యక్తిగత అథ్లెట్ల ప్రదర్శన, ముఖ్యంగా భారీ బరువు విభాగాలలో అసాధారణమైన ప్రదర్శన కనపరిచారు. 65 కిలోల విభాగంలో గౌరవ్ పునియా, 92 కిలోల విభాగంలో అర్జున్ రుహిల్, 110 కిలోల విభాగంలో లాకీ బంగారు పతకాలు గెలుచుకున్నారు.

# రుణాలకు పెరుగుతున్న డిమాండ్..

**ముంబై, జూన్ 27:** సాధారణంగా బ్యాంకుల వద్ద విద్యారుణం తీసుకుని ఉన్నత విద్యను అభ్యసిస్తారు. మరికొందరు వ్యక్తిగత రుణాలను తీసుకుని, వాటిని చదువుకు ఉపయోగిస్తారు. ఈ నేపథ్యంలో ఈ రెండు రకాల రుణాల మధ్య తేడాలేమిటి, రెండింటిలో ఏది మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం. విద్యారుణాలను చదువుకోవటానికి మాత్రమే మంజూరు చేస్తారు. వీటిని ఉపయోగించుకుని మన దేశంతో పాటు విదేశాల్లో కూడా చదువుకోవచ్చు. తక్కువ వడ్డీ రేటుతో పాటు రుణం తీర్చడానికి ఎక్కువ సమయం ఉంటుంది. విద్యార్థులు తమ చదువు పూర్తయిన తర్వాత, ఉద్యోగం చేరిన అనంతరం విద్యా రుణాన్ని చెల్లించడం మొదలుపెట్టవచ్చు. అయితే బ్యాంకుల నుంచి విద్యారుణం పొందటానికి వివిధ పత్రాలు చాలా అవసరం. అడ్మిషన్ నిర్ధారణ, కోర్సు ఫీజు షెడ్యూల్ తదితర సమగ్రమైన డాక్యుమెంట్ల సమర్పించాలి. అన్ని పత్రాలను పరిశీలించిన తర్వాతనే రుణం మంజూరు చేస్తారు. పర్సనల్ రుణాలను వ్యక్తిగత ఖర్చులు, అవసరాల కోసం తీసుకుంటారు. వివాహం, ఇంటి నిర్మాణం, చదువు, వైద్యం.. ఇలా అన్ని అవసరాలకూ వీటిని వాడుకోవచ్చు. వ్యక్తిగత రుణాలను బ్యాంకులు త్వరగానే మంజూరు చేస్తాయి. కానీ వీటికి వడ్డీరేటు ఎక్కువ. మంచి క్రెడిట్ స్కోర్ ఉంటే ఒక్కరోజులోనే రుణం పొందే అవకాశం ఉంటుంది. ఈ రుణ వాయిదాలు చెల్లింపులకు సమయం ఉండదు. రుణం తీసుకున్న తర్వాత నెల నుంచే ఈఎంఐల రూపంలో కట్టడం ప్రారంభించాలి. విద్యా రుణాలు, వ్యక్తిగత రుణాల మధ్య తేడా ఏమిటంటే వాటి వడ్డీరేటు,చెల్లించే కాలపరిమితి అని చెప్పవచ్చు. విద్యారుణాలను సుమారు 15 ఏళ్ల వరకూ తక్కువ వడ్డీతో చెల్లించే అవకాశం ఉంటుంది. నెలవారీ వాయిదాలు కూడా చాలా తక్కువగా ఉంటాయి. మరో వైపు వ్యక్తిగత రుణాలకు వడ్డీరేటు ఎక్కువ. సుమారు ఐదేళ్ల వరకూ మాత్రమే కాలవ్యవధి ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టంలో సెక్షన్ 80ఇ ప్రకారం.. విద్యా రుణాలపై చెల్లించే వడ్డీకి మినహాయింపు లభిస్తుంది. అప్పు చెల్లించడం ప్రారంభించిన రోజు నుంచి ఎనిమిదేళ్ల వరకూ ఈ అవకాశం ఉంటుంది. చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగంలో చేరిన తర్వాత నుంచి వాయిదాలు కట్టడం ప్రారంభించవచ్చు. కానీ వ్యక్తిగత రుణాల విషయంలో ఈ అవకాశం లేదు. ఈ నేపథ్యంలో ఉన్నత చదువుల కోసం విద్యారుణాలే ఉపయోగంగా ఉంటాయి.




## జపాన్‌లో స్కూల్ బ్యాగుల ధరలు అధికం

**టోక్యో, జూన్ 27:** జపాన్‌లో స్కూల్ బ్యాగుల (ప్రత్యేకంగా రాండోసేలు అనే బ్యాగులు) ధరలు ఎక్కువగా ఉండటానికి కొన్ని ముఖ్యమైన కారణాలు ఉన్నాయి. ఇవి సాధారణంగా రూ.18,000 - రూ.60,000 వరకు కూడా ఉంటాయి. ఇందులో ప్రధానమైన కారణాలుఇవే.నాణ్యత రాండోసేలు చాలా పక్కాగా తయారు చేస్తారు. వాటిలో పటిష్టమైన సింథటిక్ లెదర్ వాడతారు. వాటిని పిల్లలు 6 ఏళ్ల వయసులో కొనుగోలు చేసి 6 సంవత్సరాల పాటు ఉపయోగించ గలిగేలా చేస్తారు. వాటి నిర్మాణం వెన్నెముకకు మద్దతివ్వడానికీ, బ్యాలెన్స్ మెరుగుగా ఉండడానికీ రూపొందించి తయారు చేస్తారు. పెద్ద మొత్తంలో ఈ బ్యాగులు చేతితోనే తయారు చేస్తారు. ధర పెరగడానికి ముఖ్యమైన కారణం.. వాటిలో వివరణాత్మక స్టిచింగ్, శ్రమతో చేసిన డిజైన్ ఉంటాయి. బ్యాగ్ ఒకసారి కొనుగోలు చేస్తే 6 సంవత్సరాల పాటు మళ్లీ కొనాల్సిన అవసరం ఉండదు. దీర్ఘకాలిక పెట్టుబడి అనే భావనతో తల్లిదండ్రులు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉంటారు. రాండోసేరు అని పిలువబడే జపనీస్ స్కూల్ బ్యాగులు ఖరీదైనవి. వాటి అధిక నాణ్యత, మన్నిక, నైపుణ్యం కారణంగా ధరలు ఎక్కువగానే ఉంటాయి. అవి ప్రీమియం పదార్థాలతో తరచుగా తోలుతో తయారు చేస్తారు. ప్రాథమిక పాఠశాల మొత్తం, సాధారణంగా ఆరు సంవత్సరాలు ఉండేలా రూపొందిస్తారు. అలాగే వాటిని తరచుగా నైపుణ్యం కలిగిన చేతివృత్తుల వారు చేతితో తయారు చేస్తారు. ఒక వేళ పిల్లలు నీటిలో మునిగినా అవి పిల్లలు మునిగి పోకుండా కాపాడుతాయి. నీటిలో జాకెట్ ప్రూఫ్‌లా పని చేస్తాయి. బ్యాంకులు నీటిలో పడిపోయినా అవి మునిగిపోకుండా పైకి తేలుతాయి. అంతేకాదు ఆ బ్యాంకులు తడిసిపోకుండా ఉంటాయి.





## పెరుగుతున్న ఆయుధ తయారీ కేంద్రాలు

**న్యూఢిల్లీ, జూన్ 27:** భారతదేశంలో హైదరాబాద్, పుణె, జబల్పూర్, బెంగళూరు, నాగ్‌పూర్ మరియు కొచ్చి వంటి నగరాలు వాటి ఐటీ, పారిశ్రామిక బలానికి మాత్రమే కాకుండా ఆధునిక ఆయుధాల ఉత్పత్తికి కీలక కేంద్రాలుగా కూడా వేగంగా గుర్తింపు పొందుతున్నాయి. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ), హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్‌ఏఎల్), భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వంటి ప్రధాన రక్షణ సంస్థలు, అనేక ప్రైవేట్ సంస్థలు ఈ ప్రాంతాల్లో తయారీ కేంద్రాలను నెలకొల్పాయి. ఇటీవల బెంగళూరులోని హెచ్ఏఎల్ అభివృద్ధి చేసిన 'తేజస్' ఫైటర్ జెట్‌ను భారత వైమానిక దళంలో చేర్చారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతోతయారు చేసిన తేజస్, క్షిపణి లాంచర్లు, స్మార్ట్ రాడార్ వ్యవస్థలు, సూపర్‌సోనిక్ సామర్థ్యాలతో సహా అధునాతన లక్షణాలతో రూపొందించారు. భారతదేశ వైమానిక పోరాట నౌకాదళాన్ని మరింత బలోపేతం చేయడానికి హెచ్ఏఎల్ ఇప్పుడు మరింత అధునాతన వెర్షన్ 'తేజస్ మార్క్ 2'పై పని చేస్తోంది. తమిళనాడులోని అవడిలో ఉత్పత్తి చేసిన అర్జున్ ట్యాంక్, పాకిస్తాన్ ట్యాంకుల కంటే యుద్ధంలో అత్యుత్తమమైనదిని పరిగణిస్తున్నారు. అలాగే జబల్పూర్‌లోని గన్ క్యారేజ్ ఫ్యాక్టరీ 'ధనుష్' ఫిరంగిని అభివృద్ధి చేసింది.



## అన్నింటా విద్యుత్ వాహనాలే టాప్


## వాణిజ్యం

**ముంబై, జూన్ 27:** వాహన మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు కొత్తవిగా ఉన్నాయి. అయితే ఈ వాహనాల సగటు జీవితకాలం గురించి కొనుగోలుదారులు ఆలోచనలు చేస్తున్నారు. అయితే ఐసిఇ ఇంజిన్‌తో నడిచే కారుకు సంబంధించిన సగటు జీవితకాలాన్ని సులభంగా నిర్ధారించగలిగినప్పటికీ చాలా మందికి ఈవీల జీవితకాలాన్ని అంచనా వేయడం కష్టంగా ఉంటుంది. అయితే ఒక అధ్యయనం ప్రకారం ఎలక్ట్రిక్ వాహనాలు వాస్తవానికి శిలాజ ఇంధనంతో నడిచే వాహనానికి సంబంధించిన జీవితకాలాన్ని అధిగమిస్తాయని పేర్కొంది. యూకేకు చెందిన వాహన టెలిమాటిక్స్ అందించే జియోటాబ్ అనే కంపెనీ చాలా ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు కనీస వార్షిక క్షీణతతో 20 సంవత్సరాలు పని చేస్తాయని పేర్కొంది. ఈవీ బ్యాటరీ మొత్తం జీవితకాలం అనేక దేశాలలో సగటు కారు వయస్సు కంటే ఐదు నుంచి ఆరు సంవత్సరాలు ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. భారతదేశంలో వాహన జీవిత కాలం 15 సంవత్సరాలుగా ఉంటుంది. అయితే ఈవీ వాహనాల జీవిత కాలంలో దాని కంటే ఎక్కువ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ అధ్యయనం ప్రకారం ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ క్షీణత దాదాపుగా సమస్య కాదని తేలింది. ఆధునిక ఎలక్ట్రిక్ వాహనం బ్యాటరీ సగటున ప్రతి సంవత్సరం 1.8 శాతం క్షీణిస్తుందని, దీని ఫలితంగా చాలా ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు 20 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేస్తాయని కూడా పేర్కొంది. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు రెండు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఉండవని నమ్మే మెజారిటీ ప్రజల భావనకు వ్యతిరేకంగా ఈ పరిశోధన ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ క్షీణత అనేది ఒక సరళ ప్రక్రియ కాదు. ఇది బహుళ అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఉష్ణోగ్రత, స్థానం, డ్రైవింగ్ విధానం, ఛార్జింగ్ టెక్నాలజీ, ఛార్జింగ్ ఫ్రీక్వెన్సీ బ్యాటరీ జీవితకాలంపై ప్రభావం చూపుతాయి. బ్యాటరీ ప్యాక్‌కు అతి పెద్ద దెబ్బ దాని జీవితకాలానికి సంబంధించిన మొదటి కొన్ని సంవత్సరాల్లో వస్తుంది. ఆ తర్వాత అది తగ్గుతుంది. జీవితకాలానికి సంబంధించిన చివరి దశల్లో మరొక పెద్ద ప్రభావం చూపుతుంది.



# మొబైల్‌లో కొత్త మాల్వేర్..మీ ఖాతా ఖాళీ సుమా!

**ముంబై, జూన్ 27:** ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించే వినియోగదారులు మాల్వేర్ ముప్పును ఎదుర్కొంటున్నారు. అందుకే ఫోన్‌ను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు పదేపదే హెచ్చరిస్తుంటారు. ఎందుకంటే ఒక చిన్న పొరపాటు మీకు చాలా హాని కలిగిస్తుంది. హ్యాకర్లు డేటాను దొంగిలించడానికి, బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేయడానికి మాల్వేర్‌ను ఆశ్రయిస్తున్నారు. ఇప్పుడు కొత్త మాల్వేర్ భయం ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులను భయపెడుతోంది. గాడ్‌ఫాదర్ మాల్వేర్ లక్ష్యం ఎవరు? ఈ కొత్త మాల్వేర్ బ్యాంకింగ్, క్రిప్టోకరెన్సీ, ఇ-కామర్స్ యాప్‌లను లక్ష్యంగా చేసుకుంటోంది. వర్చువల్ ఫైల్ సిస్టమ్, ఇన్‌స్టంట్ స్పూఫింగ్, వర్చువల్ ప్రాసెస్ ఐడి వంటి అనేక విషయాలు ఈ మాల్వేర్ యాప్‌లను లక్ష్యంగా చేసుకోవడానికి సహాయపడుతున్నాయి. 2021లో వచ్చిన ఈ మాల్వేర్ పాత వెర్షన్ అనేక దేశాలలో భీభత్సం సృష్టించింది. అలాగే ఇప్పుడు కొత్త వెర్షన్‌లో తిరిగి వచ్చిన ఈ మాల్వేర్ మునుపటి కంటే ప్రమాదకరంగా మారింది. ఇది మీకు హాని కలిగించవచ్చు. భద్రతా సంస్థ జింపెరియం మాల్వేర్ కొత్త వెర్షన్‌ను కనుగొంది. ఈ మాల్వేర్ నకిలీ లాగిన్ స్క్రీన్‌ను సృష్టించడమే కాకుండా మీకు తెలియకుండానే డివైజ్‌ను కూడా అధీనంలోకి తీసుకుంటుంది. మాల్వేర్ మీ ఫోన్‌లో హోస్ట్ ఫైల్‌ను ఇన్‌స్టాల్ చేస్తుంది. మీ ఫోన్‌లో అసలు బ్యాంకింగ్ యాప్ ఖచ్చితమైన కాపీని సృష్టిస్తుంది. దీనివలన అసలు, నకిలీ యాప్ మధ్య తేడాను గుర్తించడం కష్టమవుతుంది. ఈ మాల్వేర్‌ను గుర్తించడం మీకు మాత్రమే కాకుండా, కొన్నిసార్లు యాంటీవైరస్ యాప్ కూడా దానిని పట్టుకోవడం కష్టమవుతుంది. మీరు యాప్‌ను తెరిచిన వెంటనే మాల్వేర్ మిమ్మల్ని వర్చువల్ వెర్షన్‌కు తీసుకెళుతుంది. దీని ఇంటర్‌ఫేస్ నిజమైన యాప్ లాగా కనిపిస్తుంది. మాల్వేర్ మీ ప్రతి పనితీరును పర్యవేక్షిస్తుంది. ఈ ప్రమాదకరమైన మాల్వేర్ మీ పాస్‌వర్డ్, పిన్, బ్యాంకింగ్ సందేశాలను కూడా దొంగిలించడం ద్వారా మీకు హాని కలిగిస్తుంది. మీరు యాప్‌ను ఉపయోగించ నప్పుడు, ఈ మాల్వేర్ మీకు తెలియకుండానే డబ్బును బదిలీ చేయడం ద్వారా మీ బ్యాంక్ ఖాతాను కూడా ఖాళీ చేస్తుంది. ఇది కూడా ప్రమాదకరమైనది. మీకు యాప్స్ ఉపయోగి స్తున్నప్పుడు మీకు తెలియకుండానే ఈ ప్రమాదకరమైన మాల్వేర్ బ్యాంక్ రౌండ్‌లో రహస్యంగా దాని పని అది చేసుకుంటూనే ఉంటుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.